## పోలీసులపై నమ్మకాన్ని పెంచేలా విధులు నిర్వహించాలి




16లో.. జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 18, ఏప్రిల్ 2025 16 పేజీలు


రుణం మంజూరుకు నిర్ణయం

ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులు

ఇందిరమ్మ గృహాలకు ఉచితంగా ఇసుక

మండలాల్లో మోడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

మండలానికి ఒక గ్రామం ఎంపిక

గృహాల నిర్మాణం వేగవంతం చేయాలంటున్న అధికారులు

# నత్తనడకన ఇందిరమ్మ.. ఇండ్ల నిర్మాణం

ప్రభాత వార్త, హన్మకొండ బ్యూరో :

రాష్ట్ర ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ గృహాల నిర్మాణము నత్తనడకన సాగుతుంది. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహం మంజూరు చేస్తామని ప్రభుత్వము ప్రకటించింది. ప్రజా పాలనలో ఎంతోమంది దరఖాస్తులు చేసుకున్నారు. అధికారులు ఇంటింటికి తిరిగి విచారణ కూడా చేశారు. దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేశారు. ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 గృహాలు మంజూరు చేస్తూ ప్రభుత్వం నిర్ణయించింది. ముందుగా మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి గృహాల నిర్మాణము చేపట్టింది. శంకుస్థాపనలు కూడా చేశారు. మండల కేంద్రాల్లో మోడల్ ఇందిరమ్మ గృహాలను కూడా నిర్మించారు. పలుచోట్ల మోడల్ ఇందిరమ్మ గృహాల నిర్మాణం పూర్తికాగా మరికొన్ని చోట్ల నిర్మాణంలో ఉన్నాయి. అధికారులు మాత్రం ఇందిరమ్మ గృహాలను నిర్మించాలని పరిగెత్తిస్తున్నారు.





2 లో..



2 లో..

# వ్యభిచారం గృహంపై పోలీసుల మెరుపుదాడి

పోలీసుల అదుపులోకి నలుగురు విటులు

హెచ్ఐవి పరీక్ష కిట్లు, కండోమ్ ప్యాకెట్స్, సెల్‌ఫోన్లు, టూవిలర్ నగదు స్వాధీనం

నర్సంపేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :

వ్యభిచార గృహంపై నర్సంపేట పోలీసులు, టాస్క్‌ఫోర్సు అధికారులు సంయుక్తంగా మెరుపుదాడి చేసి వారి గుట్టు రట్టు చేశారు. ఈ నేపథ్యంలో వ్యభిచారం నిర్వాహకులు, ఇద్దరు మహిళా సెక్స్ వర్కర్లు, ఒక విద్యార్థితో పాటు మరో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న సంఘటన గురువారం చోటుచేసుకుంది. నర్సంపేట సిఐ దేవనపల్లి రమణమూర్తి కథనం ప్రకారం నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్డు శివారులోని నూతనంగా నిర్మించిన ఓ భవనంలో కిన్నెరపు ఉమా అనే మహిళ తన ఇంట్లో సెక్స్ వర్కర్లతో వ్యభిచారం నిర్వహిస్తున్నది. ఇతర ప్రాంతాల నుండి మహిళలను వ్యభిచార రొంపులోకి దింపి తన వ్యాపారాన్ని కొనసాగిస్తున్నది.

# కడియం పై పల్లా ఫైర్..!




2 లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రోజు రోజుకు రెండు నియోజకవర్గాలైన జనగామ – స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేల మధ్య మాటలయుద్ధ పెరిగిపోతుంది. ఈనేపథ్యంలోనే స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గకేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఫైర్ అయ్యారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలోని బస్టాండ్ వద్దగల ఓ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశానికి మాజీ ఎమ్మెల్యే రాజయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు.

చుక్కనీరు తెచ్చిన మొఖమేనా నీది..

విద్యాశాఖమంత్రిగా ఉండి ఒక్క డిగ్రీకాలేజీ ఎందుకు రాలేదు..?

వందపడకల ఆస్పత్రి జీవో ఇస్తే ఆపింది నీవుకాదా..?

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

## నత్త నడకన ఇందిరమ్మ గృహాల నిర్మాణం

మొదటిపేజీ తరువాయి

లబ్ధిదారులు మాత్రం ఆర్థిక ఇబ్బందులతో నిర్మాణంలో జాప్యం చేస్తున్నారు. లబ్ధిదారులు ముందుగా సొంత ఖర్చులతో పునాది స్థాయి వరకు పనులు పూర్తి చేసుకోవాల్సి ఉంది. ఆ తర్వాతే లక్ష రూపాయలను లబ్ధిదారుడు ఖాతాల్లో జమ చేస్తారు. ప్రస్తుతం ఎంతోమంది లబ్ధిదారులు ఆర్థిక సమస్యల కారణంగా గృహాల నిర్మాణము చేపట్టేందుకు ముందుకు రావడం లేదు. ప్రస్తుతము ఉంటున్న గృహాలను తొలగించి ఇందిరమ్మ గృహాలను నిర్మించుకోవాలి. ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో అవస్థలు పడుతున్నారు. ఎక్కువమంది లబ్ధిదారులు అంతగా ఆసక్తి చూపటం లేదు. ఈ నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న లబ్ధిదారులకు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రుణాలు ఇప్పించేందుకు నిర్ణయించారు. లబ్ధిదారులు స్వశక్తి సంఘంలో సభ్యులై ఉండి రుణం కోసం దరఖాస్తు చేసుకుంటే లక్ష రూపాయలు వరకు పునాదుల వరకు అయ్యే ఖర్చు ఇవ్వనున్నారు. ప్రభుత్వము ఒక్కొక్క గృహ నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. పైలెట్ ప్రాజెక్టు కింద ఒక్కొక్క మండలంలో ఒక్క గ్రామాన్ని ఎంపిక చేసినప్పటికీ నిర్మాణము అంతంతమాత్రంగానే సాగుతుంది. ఒక్కొక్క నియోజకవర్గానికి 3,500 గృహాలను మంజూరు చేశారు. గృహాల మంజూరు నిరంతర ప్రక్రియగా ప్రభుత్వము ప్రకటించింది. కానీ ఆదిలోనే ముందుకు సాగకపోవడంతో ఈ పథకము విజయవంతం అవుతుందా అనే సందేహము వ్యక్తం అవుతుంది. గత ప్రభుత్వం కూడా డబల్ బెడ్ రూమ్ గృహాల పథకాన్ని ప్రవేశపెట్టినప్పటికీ ఆశించిన ఫలితం లభించలేదు. ఇప్పటికీ డబుల్ బెడ్ రూమ్ గృహాలు నిరుపయోగంగా ఉన్నాయి. అధ్వాన స్థితికి చేరాయి. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇందిరమ్మ గృహాలను అర్హులందరికీ నిర్మించి తీరుతామని కంకణం కట్టుకుంది. ఏ మేరకు సఫలీకృతం అవుతుందో వేచి చూడాలి. పేదోడి సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ గృహాలకు ఉచితంగా ఇసుకను అందజేయనున్నారు.

# కడియం పై పల్లా ఫైర్..!

మొదటిపేజీ తరువాయి

ఈసందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి శిష్యుడు కడియం శ్రీహరి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని, చుక్క నీరు తెచ్చిన మొఖమేనా నీది అని ప్రశ్నించారు. ఇరవై ఏళ్ల ఘన్‌పూర్ ప్రజలు కడియంను తిరస్కరించారని, తిరిగి మళ్లీ గులాబీ జెండాతోనే గెలిచాడన్నారు. మా కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తెలంగాణ అంటే మా ఘన్‌పూర్ గడ్డ అని 2023 ఎన్నికల్లో 12నియోజకవర్గాల్లో ఘన్‌పూర్ గడ్డ కేసీఆర్‌కు అండగా నిలిచిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో రెండు పంటలు నీళ్లు వచ్చాయని, రోడ్లు వచ్చాయన్న విషయం ప్రజలందరికి తెలుసునని, ప్రస్తుతం పొలాలకు నీళ్లు వచ్చాయా అని ప్రశ్నించారు. నియోజకవర్గానికి వందపడకల ఆస్పత్రిని మంజూరు చేయించి జీవో ఇస్తే ఆపింది కడియం శ్రీహరి కాదా అని, రెండుసార్లు విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి ఒక్క డిగ్రీ కాలేజీ ఎందుకు రాలేదని పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. గులాబీ మాట నీ నోట ఎత్తినంత వరకు ప్రజలు నిన్ను చిత్తుగా ఓడించారని విమర్శించారు. ఒక్క ఎకరంకు ఒక్కకాలువకు ఒక్క చెరువుకు నీళ్ల తెచ్చిన మొఖమేనా నీదని అడుతున్నానని, టీడీపీ హయాంలో నీళ్ల చుక్కలేదు.. కాంగ్రెస్ హయాంలో నలభైవేల ఆయకట్టుకు ఇచ్చింది, కేసీఆర్ హయాంలో 5.25వేల ఎకరాల ఆయకట్టు నీరు ఇచ్చిందన్నారు. ఇద్దరు మంత్రులతో కలిసి కడియం శ్రీహరి మోటారు ప్రారంభం చేద్దామని వెళ్లితే అది మొత్తం ఆగిపోయిందన్నారు. రిజర్వాయర్‌లు కట్టించింది అధినేత కేసీఆర్ అని, ఆ తరువాతనే రెండుపంటలకు నీళ్లు వచ్చాయని తెలిపారు. కానీ తిరిగ కాంగ్రెస్ పాలన రాగానే చీకటి కాలం వచ్చిందన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ సిద్దిపేట, సిరిసిల్లా, గజ్వేల్‌కు ధీటుగా ఉద్యమ సమయంలో ఇక్కడినుంచి పోరాటం అగ్నిలా లేవనెత్తిందని, ఉద్యమం ప్రారంభమైన తరువాత 2004లో మొట్టమొదటిసారిగా సిద్దిపేట గెలిస్తే తరువాత స్టేషన్‌ఘన్‌పూర్ గెలిచిందన్నారు. 119నియోజకవర్గాలకంటే మేమే ఎక్కువగా తరలివస్తామన్న కార్యకర్తలకు ఈసందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. వరంగల్ సభకు కార్యకర్తలు అధికసంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాటర్ ప్యూరిఫైడ్ అందజేత..




కాటారం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో గురువారం గుమ్మళ్లపల్లి మాజీ సర్పంచ్ కంకణాల లత-బక్కిరెడ్డి దంపతుల కుమారుడు కంకణాల రఘునందన్-స్వాతి దంపతులు వాటర్ ఫ్యూరిఫైడ్‌ను అందజేసినట్లు తెలిపారు. రఘునందన్ కుమార్తె కంకణాల విన్య పుట్టినరోజు కానుకగా తహశీల్దార్ కార్యాలయంకు వాటర్ ఫ్యూరిఫైడ్‌ను అందజేసినట్లు తెలిపారు. కాటారం మండలంలోని ప్రజలు తహశీల్దార్ కార్యాలయానికి దాహార్తికోసం వస్తున్న నేపథ్యంలో తమ కుమార్తె జన్మదినం సందర్భంగా వాటర్ ఫ్యూరిఫైడ్‌ను అందజేసినట్లు రఘునందన్ దంపతులు తెలియజేశారు. ఈసందర్భంగా వాటర్ ఫ్యూరిఫైడ్‌ను అందజేసిన రఘునందన్ దంపతులకు రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు, నాయబ్ తహశీల్దార్ మార్క రామ్ మోహన్ గౌడ్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వ్యభిచారం గృహంపై పోలీసుల మెరుపుదాడి







మొదటిపేజీ తరువాయి

నర్సంపేట పట్టణానికి చెందిన కిన్నెరపు ఉమా నర్సంపేట మండలంలోని బానోజీపేట గ్రామానికి చెందిన కొయ్యల రమేష్, బానోజీపేట గ్రామానికి చెందిన విద్యార్థి కొయ్యల నితిన్ అలాగే నర్సంపేట పట్టణానికి చెందిన కేసనపల్లి విక్రమ్ అనే యువకుడు ఇద్దరు మహిళా సెక్స్ వర్కర్లతో కలిసి వ్యభిచార నిర్వహిస్తున్నది. పక్కా సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు, నర్సంపేట ఎస్ఐ అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో వ్యవభిచారం నిర్వహిస్తున్న గృహంపై దాడి చేసినట్లు తెలిపారు. ఇందులో వ్యభిచార నిర్వాహిస్తున్న మహిళతో పాటు ఒక విద్యార్థి, మరో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ఆ నలుగురితో పాటు మరో ఇద్దరు మహిళా సెక్స్ వర్కర్లతో కాపాడినట్లు సీఐ తెలిపారు. వ్యవభిచార గృహంలో తనిఖీలు చేపట్టగా 29 హెచ్ఐవి పరీక్ష కిట్లు, కొడోమ్ ప్యాకెట్స్, 5 సెల్‌ఫోన్లు, 1 ద్విచక్ర వాహనం, రూ. 2750 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. ఇద్దరు మహిళా సెక్స్ వర్కర్లకు కౌన్సిలింగ్ ఇచ్చి వారి కుటుంబ సభ్యులకు వద్దకు పంపి నలుగురు నింధితులపై కేసు నమోదు చేసినట్లు సీఐ రమణమూర్తి తెలిపారు. వ్యభిచారం నిర్వహిస్తున్న గృహంపై దాడిలో టాస్క్‌ఫోర్సు సిఐ కే.శ్రీధర్, డబ్ల్యూఎస్ఐ రాజేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ కృష్ణ, కానిస్టేబుల్ బి.రాజు, బి. నరేష్, ఎం.గణేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గులాబీ జెండాను గుండెలకు హత్తుకుందాం..

### చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ

హసన్ పర్తి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

బీఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలో అడుగిడుతున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్ లోని ఎల్కతుర్తిలో లక్షలాది మందితో నిర్వహించే రజతోత్సవ సభ "చలో వరంగల్" పోస్టర్ ను హసన్ పర్తి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బండి రజనీ కుమార్, 66వ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ మాట్లాడారు. రజతోత్సవ సభకు ప్రజలందరూ భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు.మన ఇంటి పార్టీ మన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో దేశంలోనే మన రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలబెట్టిన బీఆర్ఎస్ పార్టీని మనం కాపాడుకోవాలని, కేసీఆర్ గారి నాయకత్వమే మనకు శ్రీరామ రక్ష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒకటవ డివిజన్ అధ్యక్షులు నరెడ్ల శ్రీధర్,జిల్లా నాయకులు పోలపల్లి రామ్ మూర్తి,హసన్ పర్తి మండల మాజీ లీశిక కొండపాక రఘు, సీతంపేట మాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు గిన్నారపు రవీందర్, 66వ డివిజన్ ఉపాధ్యక్షులు ఇమ్మడి రాజేందర్,చాతల్ల వేణుగోపాల్, బి. ఆర్. ఎస్. వి నాయకులు జట్టి రాజేందర్,గొర్రె రమేష్, నేనునూరి నాగరాజు, ఆరే పల్లి శ్రావణ్,పుల్ల నరేష్,వేల్పుల సాయి కుమార్ యాదవ్ తదితరులున్నారు.



## కాకతీయ ప్రభుత్వ కళాశాలలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం




ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం ఏప్రిల్ 17 :

స్థానిక కాకతీయ ప్రభుత్వ కళాశాల(అటానమస్) హనుమకొండ వారి యాంటీ డ్రగ్ కమిటీ, ఎన్ ఎస్ ఎస్ మరియు ఎన్సిసి వారి సంయుక్త ఆధ్వర్యంలో ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ వారి సౌజన్యంతో నేడు కళాశాలలో యాంటీ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజా రెడ్డి అధ్యక్షత వహించగా ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ చెల్లోజు శ్రీనివాస్ రిసోర్స్ పర్సన్ గా హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ డాక్టర్ రాజు రెడ్డి మాట్లాడుతూ నేటి యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాల్సిన అవసరం ఉందని, మంచి ప్రవర్తన కలిగి ఉండాలని తెలియజేసినారు. వైస్ ప్రిన్సిపల్ రజిని లత గారు మాట్లాడుతూ కళాశాల విద్యను అభ్యసించే విద్యార్థిని విద్యార్థులు అన్ని కార్యక్రమాలలో పాల్గొని విద్యతోపాటు సమాజ సేవలో ముందు ఉండాలన్నారు. రిసోర్స్ పర్సన్ డాక్టర్ చెల్లోజు శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రగ్స్ వాడుతున్న వ్యక్తుల లక్షణాలు తెలుపుతూ ముఖం, కళ్ళు ఎర్రబడతాయని, పెదవులు తడారిపోతాయని తెలియజేసినారు . మీ చుట్టుపక్కల ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నట్లు మీకు అనుమానం వచ్చినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి కాల్ చేయాల్సిందిగా తెలియజేసినారు .యాంటీ డ్రగ్స్ కమిటీ కన్వీనర్ డాక్టర్ శశికాంత్ మాట్లాడుతూ కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీ విద్యార్థిని విద్యార్థులను డ్రగ్స్ కు దూరం ఉంచడంలో, డ్రగ్స్ వాడడం వల్ల వచ్చే సమస్యల పట్ల అవగాహన కల్పించడంలో పనిచేస్తుందని తెలియజేసినారు. ఇంకా ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. గంగిశెట్టి శ్రీనివాస్, డా.బి. సీతారాం, డా.బి. సంధ్యా రాణి, డా. యం. ఘన్ సింగ్ ఎన్సిసి ఆఫీసర్ డాక్టర్ రమేష్, డాక్టర్ ప్రసూన అధ్యాపక బృందం, యాంటీ డ్రగ్స్ కమిటీ సభ్యులు డాక్టర్ వీరన్న,రమేష్ లు పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులు మాట్లాడుతూ వారు పొందిన అవగాహనను తెలియజేసినారు.



# భూ వివాద రహిత రాష్ట్రంగా మార్చాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

*సంగెం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త*

భూవివాద రహిత రాష్ట్రంగా మార్చాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పూర్వ భూ రెవిన్యూ శాఖ చట్టాన్ని రద్దు పరిచి దాని నీడలో ధరణి పోర్టల్ అనే నూతన చట్టాన్ని తీసుకురావడంతో పాటు రాష్ట్రంలో వీఆర్‌వో వ్యవస్థను కూడా మూసివేయడంతో తెలంగాణ రాష్ట్రంలో భూ వివాద సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలోనే ఇటీవల రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూ వివాదానికి చెక్కు పెట్టాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మళ్లీ పాత చట్టమే అయినా కొద్ది మార్పులతో భూ భారతి అనే చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేసే దిశగా ఈ నేపథ్యంతోనే జూన్ 2వ తేది నుంచి జులై వరకు భూ సమస్యలు లేకుండా గ్రామాల్లో సదస్సులు నిర్వహించి భూ వివాదాలు లేకుండా పరిష్కరించాలనే నేపథ్యంతోనే ఈ నెల 14వ తేదిన అంబేద్కర్ జయంతి రోజున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భూ భారతి చట్టాన్ని లాంచనంగా అమలు చేసే దిశగా ప్రారంభించారు. ఈ నెల 17వ తేది నుండి రాష్ట్రంలో అన్ని మండల కేంద్రాల్లో భూ భారతి చట్టం అవగాహన సదస్సు ఏర్పాటుకు గావించింది. ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గంలోని గీసుగొండ, సంగెం మండలాల్లోని రైతు వేదికల్లో ఆయా మండలాల్లోని గీసుగొండ మండల తహసీల్దార్ రియోజోద్దిన్, సంగెం మండల తహసీల్దార్ రాజ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా మండల కేంద్రాల్లో ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకొని ఎమ్మెల్యే, కలెక్టర్, రెవిన్యూ సిబ్బందితో సహా ర్యాలీ నిర్వహించారు. అనంతరం రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్యశారద భూభారతి చట్టం యొక్క విధి విధానాలు రైతులకు సంక్షిప్తంగా వివరించారు. రైతులు, అడిగిన పలు సందేహాలపై కలెక్టర్ సత్యశారద అత్యంత సున్నితంగా సమాదానం చెప్పడంతో రైతుల కళ్లల్లో ఆనందం వెల్లివిరిసి చప్పట్లతో రైతు వేదికలు ప్రతిధ్వనించాయి. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ఆనాటి టిఆర్ఎస్ పాలనలో పేదోడి పొట్ట కట్టి ధనికుడి ఇంటిలో దాచినట్లు అన్న చందంగా 2020లో ధరణి పోర్టల్ అనే చట్టాన్ని తీసుకొచ్చి, దీనితో పాటు వీఆర్‌వో వ్యవస్థను మూసివేయడంతో చిన్న సన్నకారు రైతులు భూస్వాముల మధ్య అగ్గి రాజుకునే విధంగా వివాదాలు తలెత్తాయని ఆయన అన్నారు. దుర్మార్గమైన ఆలోచనలతో ధరణి పోర్టల్ అమలు చేసి రైతులను ఇబ్బందులకు అమలు చేసింది. ధరణి పోర్టల్‌లో నిర్దిష్టమైన సమస్యలను లోపాలను పరిష్కరించలేదని మధ్య దళారీలు, వారి పార్టీ లీడర్లు ఎక్కడ పోరంబోకులు కనిపిస్తే అక్కడ ఆక్రమణలు చేశారని సన్న చిన్నకారు రైతులను నిలువు దోపిడి చేశారని భూయంత్రాంగం అంతా వారి గుప్పిట్లో పెట్టుకుందని ఆయన గత బిఆర్ఎస్ పాలనపై దుయ్యబట్టారు. ఈ వివాదస్పదమైన దరణిని రద్దు పరిచి రైతు శ్రేయస్సు కోసమే, రైతులు తమ భూ వివరాలు సంక్షిప్తంగా నేరుగా చూసుకునే విధంగా భూభారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురావడం జరిగిందని రైతులకు అండగా ఉండేందుకే అత్యంత పకడ్బందీగా చట్టాన్ని అమలు చేయడం జరుగుతుందని భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కారానికి మంచి అవకాశమని ఈ భూభారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా తీసుకెళ్లి ఈ చట్టంపై రైతుల్లో అవగాహన కల్పించడానికి ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. భూ భారతి చట్టంలో కేవలం తహసీల్దార్ నుండి కలెక్టర్ పై స్థాయి వరకు రెవిన్యూ యంత్రాంగం మాత్రమే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని, కాని ఏ రాజకీయ నాయకులతో కాని, పెద్దమనుషులతో కాని, ఇతర ఏ అధికారులతో కాని పనిలేదని ఆయన అన్నారు. రాష్ట్రంలోని అనుభవజ్ఞులైన విశ్రాంత ఐఏఎస్, రెవిన్యూ అధికారుల ఎంతో మంది మేదావుల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకొని ప్రజలు నుంచి రైతుల నుంచి వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి భూములకు సంబంధించిన శాశ్వత పరిష్కారం చూపించాలన్న సంకల్పంతో భూభారతి చట్టం అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో తొలి విడుతగా నాలుగు మండలాల్లో అమలు చేస్తున్నామని ధరణి కంటే ముందు ఉన్న స్టేటస్ భూ భారతి పోర్టల్‌లో ఉండబోతుందని ఆయన తెలిపారు. భూభారతి చట్టం దేశానికే ఆదర్శం కాబోతుందని ప్రతి రెవిన్యూ గ్రామానికి ఒక రెవిన్యూ అధికారిని తర్వలోనే నియమిస్తామని రైతుల భూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించబడుతాయని ఆయన అన్నారు. భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి పరకాల నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలుపుతూ నియోజకవర్గంలో భూవివాదాల పరిష్కారానికి సంపూర్ణంగా అమలు చేసి భూవివాద రహిత నియోజకవర్గంగా మారుస్తామని సదస్సు సాక్షిగా తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ ఎంపిపిలు కందకట్ల కళావతి, బొమ్మగాని సౌజన్య, పరకాల నియోజకవర్గ అధికార పార్టీ ప్రతినిధులు, జనగాం రమేష్, చాడ కొమురారెడ్డి, జిల్లా నాయకులు కొండేటి కొమురారెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు రుద్రప్రసాద్, అచ్చ నాగరాజు, నాయకులు కందకట్ల నరహరి, విలాసాగరం వెంకటేశ్వర్లు, మెట్టుపల్లి రమేష్, సంగెం మండల కాంగ్రెస్ మాజీ కిసాన్ సెల్ అధ్యక్షులు నాంపెల్లి రాంబాబు, మహిళా నాయకురాల్లు అప్పాల కవిత, సంధ్యారెడ్డి, బి.నర్సింహనాయక్, పులి సాంబయ్య, ఆగపాటి రాజ్‌కుమార్, మునుకుంట్ల కోటేశ్వర్, ఉగ్గె సాంబయ్య, ఉగ్గె రవీందర్, మైనంశెట్టి బుచ్చయ్య ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# నేరాలు-దారుణాలు

## పిచ్చికుక్కలు కరిచి గాయాలు

*కేసముద్రం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త*

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో పిచ్చి కుక్కలు కరిచిన సంఘటనలో గ్రామానికి చెందిన ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని వెంటనే మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేసారు. గ్రామానికి చెందిన ఎండి మెహబూబి అనే వృద్దురాలు తన ఇంటి వద్ద పని చేసుకుంటుండగా పిచ్చికుక్క ఎగబడి కరిచిందని, అదేవిధంగా దారి వెంట నడుచుకుంటూ వెళుతున్న అల్లాబిపైన కూడా పిచ్చికుక్కలు దాడి చేసి కరిచాయని గ్రామస్తులు తెలిపారు. కుక్కల బెడద గ్రామంలో ఎక్కువగా ఉన్నందున అధికారులు ధృష్టి సారించి వాటి బెడద నుండి గ్రామస్తులను కాపాడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



## అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం..

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి గత వారం రోజుల నుంచి వివిధ యూనివర్సిటీలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్న క్రమంలో గురువారం వివిధ విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల్ని పార్ట్ టైం అధ్యాపకుల్ని అక్రమంగా అరెస్టు చేయడాన్ని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీగా తీవ్రంగా ఖండిస్తున్నాము కేయూ లోని మొదటి గేటు వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ నాయకులు డాక్టర్ శ్రీధర్ కుమార్‌లోధ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1270 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, డిఎస్‌యు రాష్ట్ర నాయకులు గణేష్‌లు కాంట్రాక్ట్ అధ్యాపకులకు మద్దతును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ అధ్యాపకులు డాక్టర్ సాధు రాజేష్, డాక్టర్ బి.సతీష్, డాక్టర్ కనకయ్య, ఆర్‌డి ప్రసాద్, గడ్డంకృష్ణ, సత్యనారాయణ బ్రహ్మం, వీణఖి సంగీత్ కుమార్, సూర్యనారాయణఖి డాక్టర్ ఆశీర్వాదం, డాక్టర్ చంద్రశేఖర్, స్వప్న, సరిత, మంజుల, శ్రీలక్ష్మి, శ్రీలత, సుచరిత పాల్, వెంకటేశ్వర్లు, కిషన్, విద్యాసాగర్ , రమేష్‌ఖి శ్రీదేవి నాగేశ్వరరావు ,కవిత ,వినుత కల్పన పాల్గొన్నారు.



## భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం

### ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కలెక్టర్ సాక్షిగా ప్రోటోకాల్ ఉల్లంఘున

*ఐనవోలు,ఏప్రిల్ 17,ప్రభాతవార్త*

గత ప్రభుత్వ ధరణి పోర్టల్ లో ఉన్న లోటుపాట్లను గుర్తించి కాం గ్రెస్ ప్రభుత్వం భూ సమస్యల ప రిష్కారానికి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని వర్ధన్నపేట ఎమ్మె ల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు.గు రువారం మండల కేంద్రానికి సమీ పంలో గల శ్రీ మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో తాసిల్దార్ విక్రమ్ కుమార్ అధ్యక్షతన భూ భారతి చట్టంపై ఎల్ఈడి స్క్రీన్ ద్వారా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించా రు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య సమక్షంలో జరిగిన స మావేశంలో ఎమ్మెల్యే నాగరాజు అత్యుత్సా హంతో కాంగ్రెస్ పార్టీ నాయ కులు సభా వేదికపై ఆసీను లై ప్రోటోకాల్ ఉల్లంఘించారు.భూ భారతి చట్టంలో తీసుకొచ్చిన భూ సమస్యల పరిష్కార అం శాలను హనుమకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్ చదువుతూ రైతులకు అ వగాహన కల్పించారు.అనంతరం రైతులు తమ సందేహాలను తెలు పాలని కోరడంతో కొండపర్తి గ్రామా నికి చెందిన కొమురయ్య తనకున్న భూమిలో ఎనిమిది గంటల భూమి ని అదే గ్రామానికి చెందిన బొక్కల వెంకటస్వామి అక్రమంగా భూమి ఎక్కించుకొని రూ.ఏడు లక్షల 50 వేల రూపాయలు తీసుకున్నారని సభాముఖంగా చెప్పారు.ఐనవోలు కి చెందిన బరిగల మల్లేష్ తన తం డ్రి చనిపోగా మరణ ధ్రువీకరణ ప త్రం లేక అతడికి ఉన్న భూమిని మా ముగ్గురు అన్నదమ్ములం పం చుకున్నప్పటికీ పట్టా చేసుకోలేక పోయామని చెప్పారు.ఒంటిమా మిడిపల్లికి చెందిన బుచ్చిరెడ్డి తనకున్న భూమి పత్రాలు కొడుకు ఎత్తుకెళ్లి పట్టా చేసుకొని ఇబ్బం దులు పెడుతున్నాడని అట్టి ప ట్టాను రద్దు చేసి తమకు పట్టా చేయాలని అధికారులను వేడు .రైతుల సందేహాలను విన్న తాసిల్దార్ భూ భారతి చట్టంలో క ల్పించిన వెసులుబాటుతో తమ సమస్యలను పరిష్కరిస్తానని తె లిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.ధరణితో కెసిఆర్ కు టుంబం ధనికులయ్యారని విమ ర్శించారు.ధరణిలో గత ప్రభు త్వాలు చేసిన తప్పిదాల వల్ల రై తులు ఇబ్బంది పడుతున్నారని గ్రహించిన సీఎం రేవంత్ రెడ్డి రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా భూభారతి చట్టం తీసుకొచ్చారని కొనియాడారు.ధరణి పోర్టల్ తీసు కొచ్చి రైతుల ఉసురు పోసుకున్నం దుకే కెసిఆర్ ఓడిపోయాడని విమ ర్శించారు.అనంతరం హనుమకొం డ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లా డుతూ ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చే సుకోవాలని కోరారు.రైతులు తమ సమస్యలను తాసిల్దార్ కార్యాల యాల్లో ఏర్పాటుచేసిన సహాయ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాల న్నారు.భూ సమస్యల పరిష్కా రానికి ఆయ స్థాయి అధికారులకు అప్పిల్స్ చేసుకోవచ్చని చెప్పారు. టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు మాట్లాడుతూ ధరణిలో కొన్ని లోటుపాట్లతో రైతులు ఇబ్బంది ప డ్డారని,అందుకు పరిష్కార మార్గం మొదలైంది అన్నారు.భూ సమ స్యల పరిష్కారానికి తాసిల్దార్,ఆర్డీ వో, కలెక్టర్ కు పూర్తిస్థాయి అధికా రాలు ఇచ్చారని తద్వారా భూవి వాదాలు పరిష్కారం అవుతాయ న్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంక రెడ్డి,ఆర్డీవో రమేష్ రా థోడ్, ఎంపీవో రఘుపతి రెడ్డి,ఏవో సునీల్ కుమార్ రెడ్డి, నయాబ్ తాసిల్దార్ అనిల్,సొసైటీ డైరె క్టర్లు తదితరులున్నారు.









# సమాజ చైతన్యానికి సాహిత్యం వాహిక

## డాక్టర్ నందిని సిద్ధారెడ్డిఆధునిక కవిత్వోద్యమాలు" అనే అంశంపై జాతీయ సదస్సు

*మహదేవపూర్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త*

మహదేవపూర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగాల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు అంతర్జాల (జూమ్) మీటింగ్ ద్వారాఖి "ఆధునిక కవిత్వోద్యమాలు" అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న ప్రముఖ కవి రచయిత నందిని సిద్ధారెడ్డి మాట్లాడుతూ సమాజంలో మార్పులు వస్తున్నప్పుడల్లా కవిత్వం ద్వారా స్పందనలు వస్తాయని, ఆయా కాలాలలో వచ్చిన కవిత్వాల గురించి భావ కవిత్వం నుండి దళిత కవిత్వం వరకు వచ్చిన మార్పులను సూక్ష్మంగా చెప్తూ కవిత్వం సమాజ చైతన్యానికి పురోగమనానికి దారితీస్తుందని తెలియజేశారు. ఈ సమావేశంలో భావ కవిత్వం, అభ్యుదయ కవిత్వం, దిగంబర కవిత్వం విప్లవ కవిత్వం, స్త్రీవాద కవిత్వం, దళిత కవిత్వం, ద్వారా వచ్చిన మార్పులను చైతన్యాలను రెండు రాష్ట్రాల్లోని ప్రధాన కవులు డాక్టర్ సుంకర గోపాల్, డాక్టర్ ఇమ్మడి మహేందర్, డాక్టర్ కరణం శ్రీనివాస్ రెడ్డి, ఏకే ప్రభాకర్, గుత్తికొండ చంద్రకళ, పలమనేని బాలాజీ ఇరువురు ఆయా కవిత్వాల్లో వచ్చిన మార్పులను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వర్ధన్నపేట డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ జి. పోషయ్య మహదేవపూర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఈ సాహిత్య సదస్సు చాలా ఉపయోగపడుతుందని, వాళ్ళు అకాడమిక్ స్థాయిని పెంపొందింప చేస్తుందని తెలియజేశారు. అంతర్జాల (జూమ్) సదస్సు నిర్వహించి మహాదేవపూర్ డిగ్రీ కళాశాల పేరు ప్రతిష్టలు జాతీయస్థాయిలో పరిచయం చేసి విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తెలుగు శాఖ ఆచార్యులు శాఖమూరి రవీందర్ ను కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందం అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. రెండు రోజుల జాతీయ సదస్సును డిగ్రీ కళాశాల అధ్యాపకులతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ సదస్సును విజయవంతం చేయుట జరిగింది.

## అకాల వర్షానికి నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి

*టేకుమట్ల ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*



అకాల వర్షాలకు నష్టపోయిన వరి, మొక్కజొన్న ,మిర్చి రైతులను ఆదుకోవాలని బహుజన సమాజ్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండలంలోని దుబ్యాల గ్రామంలో బహుజన సమాజ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్, బహుజన సమాజ పార్టీ రాష్ట్ర ఈసీ మెంబర్ సెంగి రవి క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను కష్టకాలంలో ఆదుకోవాల్సిన అవసరం ఉందని వారన్నారు తక్షణమే స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా వ్యవసాయ అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో సర్వే చేయించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కల్పించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల మండల అధ్యక్షులు సంగి రవివర్మ మండల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురు ఐఎన్‌టియుసిలో చేరిక

*భూపాలపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త*

ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ మైనింగ్ స్టాప్ సమస్యలపై పోరాటం చేస్తున్న క్రమంలో భూపాలపల్లి చెందిన పలువురు నాయకులు యూనియన్ లో చేరారు. స్థానిక యూనియన్ ఆఫీస్ నందు కేటీకే 5ఇంక్లైన్ నుండి ఏఐటీయూసీ నాయకులు అంకం శ్రీనివాస్ హెడ్ ఓవర్ మెన్, కె. రాజేష్ కేటీకే 1 ఇంక్లైన్ ( సర్వే మజ్దూర్ ) తదితరులు మైనింగ్ స్టాఫ్ సమస్యల పై కూడా స్పందిస్తున్న తీరును చూసి ఆకర్షితులై భూపాలపల్లి ఏరియా ఐఎన్టీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి అధ్వర్యంలో యూనియన్ లో చేరగా ఐఎన్టీయూసీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య, జనరల్ సెక్రటరీ పశునుటి రాజేందర్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ రత్నం సమ్మి రెడ్డి , వేణుగోపాల్ , సెంట్రల్ సెక్రటరీ నరెడ్ల సంపత్ , ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ నాయకులు బొడ్డు అశోక్ , కె. శంకర్, షేక్ హుస్సేన్, , ప్రభాకర్ గౌడ్ , భూపాలపల్లి ఏరియా మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ గడిపే చక్రపాణి, సింగరేణి బీసీ ఓబీసీ అసోసియేషన్ బ్రాంచ్ కార్యదర్శి నవీన్, సీనియర్ నాయకులు కొలిపాక నర్సింగ రావు, కేటీకే ఓసిపి2 పిట్ సెక్రటరీ పొనగంటి కృష్ణ , కేటీకే 5 ఫిట్ సెక్రటరీ చుంచు గట్టు రాజు, కేటీకే6 ఇంక్లైన్ పిట్ సెక్రటరీ చిరుత లక్ష్మీ ్మనారాయణ , కేటీకే1 ఇంక్లైన్ పిట్ సెక్రటరీ సోతుకు సమ్మయ్య ,ఐ ఎన్ టి యు సి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ కుడుదుల రాయమల్లు, మండల శ్రీనివాస్, చంద్రశేఖర్, ఆనంద్, రఘునాథ్ రెడ్డి, మాతంగి రమేష్, సజ్జనపు అశోక్, కొమురయ్య, ఠాగూర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## సోనియా, రాహుల్ గాంధీలపై ఈడీ ఛార్జ్ షీట్ ను ఖండిస్తున్నాం

### యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎండీ నయిూమొద్దీన్

*మహదేవపూర్, ఏప్రిల్, 17, ప్రభాతవార్త*



నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ ఛార్జ్ షీట్ దాఖలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎండీ నయిూమొద్దీన్ మహదేవపూర్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.....ఇది రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగమని, బీజేపీ ప్రభుత్వం ఇలాంటి ధోరణి అవలంబించడం మంచి పద్ధతి కాదని ఆయన విమర్శించారు. ఈడిని అడ్డు పెట్టుకుని బెదిరింపులకు పాల్పడుతున్న బిజెపి మోదీ బంగాళాఖాతం లో కలవడం ఖాయం. చివరికి సత్యమే గెలుస్తుందని, సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ కమిటీ ఎన్నిక

*మహదేవపూర్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త*

మహదేవపూర్ మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ కమిటీనీ గ్రామ ప్రజలు ఎన్నుకున్నారు. ఆ వివరాలిలా... అధ్యక్షులుగా కన్నెబోయిన ఐలయ్య, ప్రధాన కార్యదర్శిగా నాగుల సాయికుమార్, కోశాధికారిగా గడ్డం వెంకటేశ్వర స్వామి, ఉపాధ్యక్షులుగా తైనేని రమేష్, సహాయ కార్యదర్శిగా విజయగిరి దేవేందర్, నస్పూరి సాయి కృష్ణ, సోషల్ మీడియా ఇన్చార్జిగా ఆన్కారి అనిల్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా కొరిశెట్టి పవన్, దాగం గణేష్ కుమార్, మాడెం రాము, చిలం అనిల్ ఎన్నికైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై ఉన్న నమ్మకంతో కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఛత్రపతి శివాజీ ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.

## భూపాలపల్లి డిపో కమిటీ ఎన్నిక

*భూపాలపల్లి, ఎప్రిల్17, ప్రభాతవార్త*





టీజీఎస్ ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం భూపాలపల్లి డిపో కమిటీ ఎన్నిక గురువారం ఏకగ్రీవంగా జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదారపు సాంబయ్య అద్యక్షతన జరిగిన సమావేశంలో భూపాలపల్లి డిపో కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బండి శ్రీనివాస్, సెక్రటరీగా పోతర్ల రవీందర్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా గడ్డమీది సునిత, ప్రచార కార్యదర్శిగా కొలిపాక ప్రసాద్, కోశాధికారిగా బొల్లంపల్లి సతీష్, గ్యారేజీ కార్యదర్శిగా వరికోల్ రాజు, కార్యవర్గ సభ్యులుగా కే సుధాకర్, యస్ బాబు, తాళ్ల భవనారుషి, వి శంకర్, బి మురళి ఎన్నికయ్యారు. అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదారపు సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కండక్టర్, డ్రైవర్‌లకు సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలని, 2021 పేస్కేల్ వెంటనే అమలు చేయాలని, పాత బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా కోరారు.

## గని కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

*భూపాలపల్లి, ఎప్రిల్17, ప్రభాతవార్త*



కేటికే 5వ గని కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టియుసి) భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బేతెల్లి మధుకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గని ఆవరణలో గని మేనేజర్ ఎండి జాకీర్‌హుస్సేన్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రంను ఫిట్ సెక్రటరీ చుంచు గట్టురాజు, సెంట్రల్ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య, జనరల్ సెక్రటరీ పసునూటి రాజేందర్, నాయకులు అంకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గనిలోని 1 సీంలో 21 లెవల్ నుండి 29 లెవల్ వరకు మ్యాన్‌రైడింగ్ లేనందున విధులకు హాజరయ్యే కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున మాన్‌రైడింగ్‌ను పొడగించాలని కోరారు. పట్టణంలోని తెలంగాణతల్లి విగ్రహం నుండి కేటికే 5వ గని వరకు, ఎండి క్వార్టర్స్, అదే విధంగా క్వార్టర్స్ నుండి కేటికే 5వ గని వరకు లైటింగ్ సిస్టంను సరిగా పనిచేయటం లేదని తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ నాయకులు రాజేష్‌ఠాకూర్, బ్రాంచీ నాయకులు బొడ్డు అశోక్, రవికిరణ్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ బండి వెంకటేష్, నవీన్, ఆనంద్‌బాబు, గంధం సంతోష్, రాంచందర్, సమ్మయ్య, శ్రీకాంత్, రాయగట్టు, సజ్జనపు అశోక్, అజీమ్, ఠాకూర్ శ్రీనివాస్, జహీద్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డుల కోసం ధరఖాస్తుల ఆహ్వానం

*భూపాలపల్లి, ఎప్రిల్17, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలో వివిధ డిపార్ట్‌మెంట్‌లలో పనిచేస్తున్న జనరల్ మజ్దూర్‌లు సెక్యూరిటి గార్డుల కోసం ధరఖాస్తు చేసుకోవాలని జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఏరియాలోని వివిధ డిపార్ట్‌మెంట్‌లలో సెక్యూరిటి గార్డులుగా పనిచేసేందుకు గాను ఆసక్తి కలిగిన మహిళా బదిలీ వర్కర్‌లు, జనరల్ మజ్దూర్‌లు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివిధ సర్ఫేస్ డిపార్ట్‌మెంట్‌లలో మహిళా సెక్యూరిటి గార్డులుగా పనిచేసేందుకు కంపనీ నిర్ణయం తీసుకున్నందున ఈ అవకాశం కల్పించామన్నారు. ఈనెల 25లోపు ఆయా హెచ్‌ఓడిల ద్వారా పర్సనల్ మేనేజర్‌కు ధరఖాస్తు చేసుకోవాలని జీఎం కోరారు.

# భూభారతి చట్టంపై అవగాహన సదస్సుపాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

*హసన్ పర్తి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త.*

హాసన్పర్తి మండల పరిధి లోని ఎర్రగట్టుగుట్ట బాలాజీ గార్డెన్స్ లో హసన్ పర్తి మండల రైతులకు భూభారతి చట్టం పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని రైతులకు భూభారతి చట్టంపై అవగాహనకు కల్పించారు.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ధరణి విషయమై ఒక మాటిచ్చారని, ధరణి స్థానంలో రైతులు, ప్రజలకు ఉపయోగపడే నూతన చట్టం భూభారతి ని తీసుకువచ్చారని అన్నారు. రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకునే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద హనుమకొండ జిల్లాలోని హసన్ పర్తి మండలంలో చేయడం సంతోషకరంగా ఉందన్నారు. భూమిని రైతులు, ప్రజలు ప్రాణప్రదంగా చూసుకుంటారని పేర్కొన్నారు. ధరణి పోర్టల్ తీసుకురావడంతో గ్రామాల్లో మనశ్శాంతి లేకుండా పోయిందన్నారు. రైతుల కంట కన్నీరు పెడితే రాజ్యానికి అరిష్టమంటారని అన్నారు. రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం తీసుకువచ్చిందన్నారు. మీకు ఇచ్చిన మాటనునిలబెట్టుకుంటానని చెప్పారు. భూ పంచాయతీలు చేయవద్దని హెచ్చరించినట్లు పేర్కొన్నారు. భూములకు సంబంధించిన అంశాలపై తనకు అవగాహన ఉందని, పలు సెక్షన్లు తెలుసునని అన్నారు. న్యాయంగా ఉన్న మీ సమస్యల పరిష్కారం కోసం నిలబడతానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం భూ సమస్యలు పరిష్కారమవుతాయని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూహక్కులు లభిస్తాయన్నారు. కార్పొరేషన్ పరిధిలో విలీన గ్రామాలలో చాలా విలువైన భూములు ఉండడంతో భూసమస్యలు వస్తున్నాయని, వాటిని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. గవర్నమెంట్ భూములను కాపాడుతామని, చెరువులను ఆక్రమించినట్లయితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ చట్టం ద్వారా ఏవైనా న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేస్తారని, తద్వారా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారుఈ కార్యక్రమంలో హనుమకొండ అడిషనల్ కలెక్టర్ శ్రీ వెంకట్ రెడ్డి ఆర్డీవో రమేష్ రాథోడ్, ఎమ్మార్వో ప్రసాద్, ఎంపీడీవో కర్ణాకర్ రెడ్డి ఏవో అనురాధ, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, హసన్ పర్తి, పెగడపల్లి , వంగపహాడ్ సొసైటీల చైర్మన్లు బిళ్ళ ఉదయ రెడ్డి, చల్లా గోపాల్ రెడ్డి, మెరుగు రాజేష్ గౌడ్, ఆత్మకూర్ మార్కెట్ డైరెక్టర్లు రాజీవ్ గాంధీ, రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్రెడ్డి, వి సం సురేందర్ రెడ్డి, వెంకటస్వామి, బల్సుకోరి శ్రీనివాస్,మహిళా అధ్యక్షురాలు జోరిక పూలక్కా, మండల గ్రామస్థాయి నాయకులు రైతులు పాల్గొన్నారు.



# అకాల వర్షం వల్ల పంటలు దెబ్బతిన్న రైతన్నలు అధైర్య పడొద్దు.

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.

*శాయంపేట, ఏప్రిల్ 17, (ప్రభాతవార్త)*

అకాల వర్షం వల్ల పంటలు దెబ్బతిన్న రైతన్నలు అధైర్య పడవద్దని,రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలకు అండగా ఉంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు మండలంలో మంగళవారం రాత్రి వడగండ్ల వానకు దెబ్బతిన్న మొక్కజొన్న,అరటి పంటలను గురువారంమండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే రైతులతో మాట్లాడుతూ బుధవారం రోజు ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వినతి పత్రాలను ఇచ్చినట్లు వెల్లడించారు.కావున రైతులు అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని కోరారు. సోనియా, రాహుల్ గాంధీలపై అక్రమ కేసులను ఎత్తివేయాలని బైక్ ర్యాలీ. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై కేసు నమోదుకు నిరసనగా మండల కేంద్రంలోని ఎస్వీఎస్వీకే ఫంక్షన్ హాల్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తప్పుడు కేసు నమోదు చేసినట్టు ఎమ్మెల్యే జీఎస్సార్ ఆరోపించారు. కేంద్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కుత్రపూరితమైన కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని ,ఇందిరాగాంధీ కుటుంబానికి దేశ ప్రజలు అండగా ఉన్నారని రాబోయే రోజుల్లో కేంద్ర బిజెపి ప్రభుత్వంకు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి,

## షాదీ ముబారక్పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులుఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

*ఏప్రిల్ 17, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి సంబందించిన 86 మంది లబ్దిదారులకు రూ.28 43,500 /ల సిఎం రిలీఫ్ ఫండ్ , మరియు 96 మంది లబ్దిదారులకు 96, 11, 136 కళ్యాణ లక్ష్మీ ్ర, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్ )లో లబ్ధిదారులకు అందించారు.కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణలక్షి ్ర పథకంలో భాగంగా నూతన వధూ వరులకు ఆర్థిక సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ పథకం ప్రారంభించబడిందని అన్నారు. పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్షి ్ర, షాదీ ముబారక్ ఉన్నదని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గత ప్రభుత్వ హయాంలో మిగిలిపోయిన సీఎం సహాయ నిది చెక్కులను సైతం తీసుకు వచ్చి పంపిణి చేయడం జరుగుతుందన్నారు. క్యాంప్ కార్యాలయం కు వచ్చిన ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించడమే లక్ష ్యంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు.కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, వేముల శ్రీనివాస్, పోతుల శ్రీమాన్, మామిండ్ల రాజు, ఇనుగుల మానస రాంప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ఏ నాగరాజు, మహమ్మద్ అబుబాకర్ చీకటి ఆనంద్, బంక సరళ, అంబేద్కర్ రాజు, బంక సంపత్ యాదవ్, కాజీపేట తహసిల్దార్ భావ్ సింగ్, పల్లె రాహుల్ రెడ్డి, గాండ్ల స్రవంతి, అనుకోటి పున్నం, పూర్ణ, కుమార్ యాదవ్, మనోహర్, ఎర్ర మహేందర్, శ్రీధర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.






# నేషనల్ హెరాల్డ్ కేసు రాజకీయ ప్రతీకారమే

## కేంద్రంలోని బీజేపీ దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని రాజకీయ ప్రతీకారానికి దిగుతోంది

## నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీల పేర్లు చార్జిషీట్లో పేర్కొనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

## పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డినిరసనగా ధర్నా, మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

*ఏప్రిల్ 17, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎం.ఎల్.ఏ నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట అశోక జంక్షన్లో నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంలో కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీని, లోక్సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్గాంధీ పై బీజేపీ ప్రభుత్వం కక్ష పూరితంగా చార్జిషీట్ లో పేర్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ధర్నా నిర్వహించి మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూకేంద్రంలోని బీజేపీ సర్కారు దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రతీకారాలకు వాడుకుంటోందని మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని రాజకీయ ప్రతీకారానికి దిగుతోందని కాంగ్రెస్ ఆరోపించింది.సోనియా, రాహుల్, ఇతర అగ్రనేతలపై చార్జిషీట్ దాఖలు చేయడం అనేది ప్రభుత్వం తన అధికారాలను దుర్వినియోగం చేయడమే" అని అన్నారు.ఈ చర్య.. ప్రజాస్వామ్యబద్ధమైన విపక్ష పార్టీపై దాడి అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఈ చర్యలను చూస్తూ ఊరుకోబోదని స్పష్టం చేశారు.రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్ పత్రికకి సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరగలేదన్నారు.మోడీ హవా తగ్గుతున్న క్రమంలో రాహుల్ గాంధీ ఇమేజ్ ను బద్నాం చేసేందుకు అక్రమ కేసులు బనాయిస్తున్నారని గాంధీ కుటుంబం ఏనాడు కేసులకు భయపడింది లేదన్నారు.రాహుల్ గాంధీ ఒక ఫైటర్ అని ఆయన దేశ ప్రజల గొంతుక అన్నారు. కుల గణనతో రాహుల్ గాంధీ మోడీకి రాజకీయ మరణ శాసనం రాశారని బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ, సోనియా గాంధీపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారుఎన్నికలు రాగానే ప్రతి పక్షాలపై ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను వాడడం మోడీ, అమిత్ షాకు అలవాటుగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ఏం.పి. కడియం కావ్యా, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, ఈ.వి. శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, మామిండ్ల రాజు, ఇనుగుల మానస రాంప్రసాద్, మాజీ కార్పొరేటర్ ఏ. నాగరాజు, పులి రాజు, బంక సరళ, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, బొమ్మతి విక్రం, అంబేద్కర్ రాజు, గుంటి స్వప్న, రహీమున్నిస్సా బేగం, నాయిని లక్ష్మా రెడ్డి, బంక సంపత్ యాదవ్, పల్లె రాహుల్ రెడ్డి, అలువాల కార్తిక్, తోట పవన్, పల్లకొండ సతీష్, మహమ్మద్ ఖుర్షీద్, కొంటె సుకన్య, మాదిశెట్టి సతీష్, లహరి, గాండ్ల స్రవంతి, లహరి, బైరబోయిన రమేష్, నేహాల్, ఇప్ప శ్రీకాంత్, ఎస్. కుమార్ యాదవ్, ఒరుగంటి పూర్ణ శ్రీదర్ యాదవ్, హరిసింగ్, తడక సుమన్, మధు, సంగీత్. దొంగల కుమారస్వామి, సిరిల్ లారెన్స్, ఝాన్సి, పాల్గొన్నారు.



# బ్రిలియంట్ స్కూల్లో అగ్ని ప్రమాదాల అవగాహన సదస్సు

**ములుగు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** అగ్నిమాపక శాఖ వారోత్సవాల సందర్భంగా, బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్లో విద్యార్థులకు అగ్నిప్రమాదాలపై అవగాహన పెంచేందుకు ప్రత్యేకంగా ఫైర్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పిల్లలకు అగ్ని ప్రమాదాలపై పూర్తి అవగాహన కల్పిస్తూ, అవసరమైన జాగ్రత్తలు మరియు అపాయ సమయం లో ఎలా స్పందించాలో వివరించబడింది. ముఖ్యాంశాలు ఈ విధంగా ఉన్నాయి:1. అగ్ని ప్రమాదం ఎలా ఏర్పడుతుంది !! ఫైర్ ట్రయాంగిల్ గురించి అవగాహనఅగ్ని ఏర్పడటానికి మూడు ముఖ్యమైన అంశాలు అవసరం !! వీటిని కలిపి ఫైర్ ట్రయాంగిల్ అంటారు. అవి:ఇంధనం !! బూడిద పట్టే పదార్థం (పొగాకు, మట్టిపెళ్లలు, చెక్కమొదలైనవి) ఆక్సిజన్ !! గాలి లో ఉన్న ఆక్సిజన్ అగ్ని చెలరేగడానికి సహాయ పడుతుంది. వేడి !! సరిపడ వాతావరణ ఉష్ణోగ్రత లేకపోతే అగ్ని మొదలవదు. ఈ మూడు అంశాల్లో ఏదైనా ఒక్కటి లేకపోతే అగ్నిప్రమాదం సంభవించదు. పిల్లలకు ఈ పాయింట్ ను సులభంగా అర్థమయ్యేలా బోధించాము. 2. అగ్ని నివారణ మరియు తప్పించుకునే మార్గాలు అగ్నిప్రమాదం



సంభవించకుండా ముందే తీసుకోవాల్సిన జాగ్రత్తలు:ఎలక్ట్రిక్ వైర్లను కరెక్ట్ గా కనెక్ట్ చేయడం, పాతవాటి వైర్లను మార్చడం. గ్యాస్ సిలిండర్ లీకేజీ అయితే వెంటనే గ్యాస్ ఆపి, గాలి ప్రవాహం సరి చూసుకోవడం. పొగ తలపట్టే వస్తువు లను పిల్లలు చేతిలోకి తీసుకోకుండా పెద్దవారు పర్యవేక్షించటం. ఆటవిడుపు సమయం లో అలాంటివాటిని అజాగ్రత్తగా ఉపయోగించకుండా ఉండడం. అపాయ సమయంలో తీసుకోవాల్సిన చర్యలు:అగ్ని కనిపించిన వెంటనే భయపడకుండా పెద్దవారికి తెలియజేయడం. అగ్నిప్రమాదం చోటుచేసుకున్న ప్రదేశం నుండి వెంటనే బయటకు పరుగెత్తి సురక్షిత ప్రాంతానికి చేరుకోవడం. స్మోక్ (ధూమం) ఉన్న ప్రదేశంలో మోకాళ్లపై నడుస్తూ బయటకు రావడం !! ఎందుకంటే నేల దగ్గర ఆక్సిజన్ ఎక్కువగా ఉంటుంది. ఫోన్ ద్వారా 101 కు కాల్ చేసి అగ్నిమాపక శాఖకు సమాచారం అందించడం. 3. ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ వాడకం (అగ్నిని ఆర్పే పరికరం)ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ ను ఎలా వాడాలో ప్రాక్టికల్ డెమో ద్వారా చూపించబడింది. పిల్లలకు పద్ధతి వివరించాము:ఎక్స్‌టింగ్విషర్ పిన్‌ను తీసివేయడం. ను అగ్నికి రూట్ అయిన భాగాన్ని లక్ష్యంగా ఉంచడం. లీవర్ ను గట్టిగా ఒత్తడం, అగ్ని ఆర్పే ద్రవం/వాయువు విడుదల చేయడం. అగ్ని ఉన్న ప్రాంతాన్ని బేస్ నుండి సైడ్ టు సైడ్ గా నెమ్మదిగా ఊపుతూ ఆర్పడం. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో:అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తలు, ప్రమాదం సంభవించినప్పుడు ధైర్యంగా స్పందించ గల సామర్థ్యం, ఆపత్కాలంలో తగిన చర్యలు తీసుకునే అవగాహన పెరిగింది. బాలబాలికలు ఈ కార్యక్రమాన్ని ఆసక్తిగా వినిపించారు, ప్రాక్టికల్ డెమోల్లో పాల్గొన్నారు మరియు తమ సందేహాలను క్లియర్ చేసుకున్నారు.

# ములుగు వార్త

## ఓపెన్ స్కూల్ పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షలు

### ఏప్రిల్ 20 నుండి ప్రారంభం.

**ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం ఏప్రిల్ 17 :** ఓపెన్ పదవ తరగతి (1797 అభ్యర్థులు) మరియు ఇంటర్మీడియట్ (4866 అభ్యర్థులు) పరీక్షలు హనుమకొండ జిల్లాలో ఆరు కేంద్రాలలో నిర్వహించబడతాయి. అలాగే ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షల కొరకు హనుమకొండలో రెండు పరీక్షా కేంద్రాలు మరియు పరకాల నందు రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడమైనది. శ్రీయుత డైరెక్టర్, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ మరియు జిల్లా కలెక్టర్, హనుమకొండ గారి ఆదేశానుసారం 120106 జిల్లా పరిషత్ హై స్కూల్ (బాలురు) పరకాల పరీక్ష కేంద్రానికి అనుబంధంగా పరీక్ష కేంద్రానికి దగ్గరలో ఉన్న శ్రీశ్రీ స్కూల్, పరకాల (మున్సిఫ్ కోర్టు, పరకాల సమీపంలో) నందు అదనపు పరీక్ష కేంద్రము ఏర్పాటు చేయనైనది. 120106 జిల్లా పరిషత్ హై స్కూల్ బాలుర నందు హాల్ టికెట్ నెంబర్లు 2412130037 నుండి 2412130187 వరకు విద్యార్థులు పరీక్షకు హాజరు కావలసి ఉంటుంది అలాగే 120106 శ్రీశ్రీ స్కూలు పరకాల నందు హాల్ టికెట్ నెంబర్లు 2412130188 నుండి 2412130380 వరకు విద్యార్థులు పరీక్షకు హాజరు కావలసిందిగా తెలియజేయడమైనది. కావున విద్యార్థులు అందరు ఒకరోజు ముందుగానే సంబంధిత పరీక్షా కేంద్రానికి వెళ్లి నిర్ధారించుకోగలరు.

# ముదిరాజులు రాజకీయ చైతన్యం కలిగి ఉండాలి

### ములుగు జిల్లా అధ్యక్షులు వీరబోయిన రాజేందర్

**ములుగు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** ముదిరాజులు రాజకీయ చైతన్యం కలిగి ఉండాలని మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్ అన్నారు. ములుగు మండలంలోని బరిగలని పల్లెలో తన స్వగృహంలో గురువారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ముదిరాజు కులస్తులు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో పూర్తిగా వెనుకబడి ఉన్నారని ఆయన ఆవేదన చెందారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం ముదిరాజులకు అన్ని రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ముదిరాజ్ కులస్తులు తెలంగాణ రాష్ట్రంలో మెజారిటీగా



ఉన్నప్పటికీ తరతరాలుగా అనగదొక్క బడుతున్నారని ఆయన తెలిపారు. కులవృత్తిని ఆధారంగా చేసుకొని జీవిస్తున్న ముదిరాజులు ప్రస్తుతం ఆర్థికంగా వెనుకబడి దుర్భర జీవితాలను గడుపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ముదిరాజుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పాటుపడాలని ఆయన కోరారు. ముదిరాజు కులస్తులను బిసిడి నుండి బీసీఏలోకి మార్చాలని, ప్రతి జిల్లా కేంద్రంలో ముదిరాజు పిల్లల కోసం ప్రత్యేక హాస్టల్ ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ కులాల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులను కేటాయించి వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని రాజేందర్ తెలిపారు.

## నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటాం

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**పరకాల ఏప్రిల్ 17 (ప్రభాత వార్త)**



అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పరకాల మండలం లక్ష్మీపురం గ్రామంలో దెబ్బతిన్న మొక్కజొన్న పంట, అలాగే పరకాల వ్యవసాయ మార్కెట్ యార్డులో తడిసిన వరి ధాన్యాన్ని అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.....అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని, గ్రామాల్లో అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను ఎప్పటికప్పుడు నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలన్నారు. !!నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దని, నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. అలాగే నడికూడ మండలం నరసక్కపల్లి గ్రామంలో ఉడుత లక్ష్మీ రాజయ్య ఇళ్ళు గాలి దుమారానికి ఇంటి పై కప్పు లేచిపోగా ఎమ్మెల్యే పరామర్శించి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు. ఎమ్మెల్యే వెంట మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో అక్రమ నిర్మాణాలు..

### ఎల్టిఆర్ చట్టానికి తూట్లు పొడుస్తున్న వలస గిరిజనేతరులు..
### కోర్టు ధిక్కరణ కేసులు పెట్టాలని డిమాండ్ చేసిన మండల అధ్యక్షులు తాటి నాగరాజు.

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాతవార్త:** పంచాయతీ, రెవిన్యూ అధికారుల అలసత్వం కారణంగా వెంకటాపురం మండలం వలస గిరిజనేతరుల చేతిలో బందీ అయిందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు తాటి నాగరాజు ఆరోపించారు. వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం శ్యామల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు తాటి నాగరాజు పాల్గొని మాట్లాడారు. షెడ్యూల్ చట్టాలను కాలరాసే వలస గిరిజనేతరుల గుప్పిట్లో పంచాయతీ అధికారి ఉన్నారని మండిపడ్డారు. గతంలో ఎల్ టి ఆర్ కేసులు నమోదు అయి కోర్టులో ఉన్న నిర్మాణాల పైన అంతస్తులు వేయడం పైన ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధమైన షెడ్యూల్ చట్టాలను, న్యాయ వ్యవస్థలను ధిక్కరించి వలస గిరిజనేతరులు అనుమతులు లేని నిర్మాణాలు చేస్తూ, యదేచ్ఛగా క్రయవిక్రయాలు చేస్తున్నా అధికారులు ఎందుకు నోరుమూసుకున్నారని నాగరాజు ప్రశ్నించారు. వదుల సంఖ్యలో భూములను సుడిబాక, నూగూరు ప్రాంతంలో కొనుగోలు చేస్తూ ఉంటే రెవిన్యూ అధికారులు కరెన్సీ కట్టలకు అమ్ముడుపోయి పట్టాలు చేస్తున్నారని విమర్శించారు. వలస గిరిజనేతరుల ఇళ్లలో అద్దెకు ఉండి వారికి అండగా ఆ అధికారి నిలుస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు . ఎల్ టి ఆర్ కేసులు అయిన భవనాలకు యూజర్ చార్జెస్ పేరుతో ఇంటి పన్నులు ఎలా వసూలు చేస్తారని నిలదీశారు. రెవిన్యూ, పంచాయతీ అధికారులు గిరిజన చట్టాలను వలస గిరిజనేతరులకు తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. 5 వ షెడ్యూల్లో భూభాగంలో ఆదివాసులకు భారత రాజ్యాంగం ప్రత్యేక రక్షణలు కల్పించిందని పేర్కొన్నారు. 342 ఆర్టికల్



ప్రకారం ఆదిమ తెగలకు ప్రత్యేక అధికారాలు, హక్కులు కల్పించ బడ్డాయని తెలిపారు. రాజకీయ పార్టీ అండతో షెడ్యూల్ చట్టాలను కాలరాస్తూ ఉన్నారని అన్నారు. గిరిజన చట్టాల పైన,వలస గిరిజనేతరుల పైన రాజకీయ పార్టీల వైఖరి ఏమిటో ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. 20 ఏప్రిల్ 2025 న ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండల కేంద్రంలో కాఫెడ్ స్కూల్ లో ఆదివాసి సంక్షేమ పరిషత్తు జాతీయ, రాష్ట్ర, జిల్లా ముఖ్య నాయకులు పాల్గొననున్నట్లు తెలిపారు. భవిష్యత్తు ప్రణాళిక కోసం ములుగు జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడానికి జరగబోయే సమావేశానికి ఏఎస్పి నాయకులు అందరూ హాజరవుతారన్నారు. దీనికి పెద్ద ఎత్తున ఏఎస్పి కార్యకర్తలు సమావేశానికి హాజరు కావాలని తాటి నాగరాజు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఇర్ప రాజు, ఉయిక గోపి, శ్యామల కృష్ణ, ఇర్ప ఈశ్వర్, కుర్సాం సతీష్, శ్యామల వంశీ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్

**పరకాల ఏప్రిల్ 17 (ప్రభాత వార్త)**

పరకాల పట్టణంలోని దామెర చెరువు సమీపంలో పేకాట ఆడుతున్న 5 మందిని పరకాల పోలీసులు అరెస్ట్ చేశారు. పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం రావడంతో స్థానిక ఎస్సై శివ కృష్ణ సిబ్బందితో కలిసి బుధ వారం సాయంత్రం దాడులు నిర్వహించారు. దాడిలో పేకాట ఆడుతున్న 5 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ. 24,500 నగదు, 2 బైకులు, 4సెల్ ఫోనులు స్వాధీనం చేసుకున్నారు. మిగతా 3గురు తప్పించుకొని పోయారని , వారిని కూడా పట్టుకుంటామని అన్నారు .ఈ మేరకు నిందితులైన కొమ్ముల పున్నం, కుదాని బజిన్ సింగ్, మోరే కుమారస్వామి, ఒరుగంటి రజినీకాంత్, వెల్పుల రాంచందర్ లపై కేసు నమోదు చేసినట్లు సీఐ క్రాంతి కుమార్ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్ నాగరాజు, దేవేందర్, రామకృష్ణ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ పేదల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుంది

గోవిందరావుపేట ప్రభాతవార్త.

గురువారం కాంగ్రెస్ పార్టీ పేదల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుందని, మండల ఇన్చార్జి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి అన్నారు. మండలంలోని సోమలగడ్డ, కోటగడ్డ, పాపయ్యపల్లి, రాంనగర్ గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని, ఈ సందర్భంగా, బైరెడ్డి భగవాన్ రెడ్డి, రేగ కళ్యాణి మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే 58000 ఉద్యోగాలు ఇచ్చి,యువతకు భవిష్యత్తు కల్పించిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు 2 లక్షల పంట రుణమాఫీ, భూమి ఉన్న వారికి రైతు భరోసా ద్వారా 12000 రూపాయలు పెట్టుబడి సాయం, అలాగే భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి 12000 రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా, పేదలకు రేషన్ కార్డులు పంపిణీ, రాజీవ్ యువ వికాసం ద్వారా 5 లక్షల యువతకు బ్యాంకు లతో కలిసి సబ్సిడీ రుణాలు, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలందరికీ అత్యున్నత పథకాలతో పేదల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తుంది అన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలకు కడుపునిండా భోజనం పెట్టడమే లక్ష్యంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టినం అని



అన్నారు. అలాగే ఇటీవల వచ్చిన అకాల వడగండ్ల వర్షం వలన నష్టపోయిన రైతులకు కూడా నష్ట పరిహారం అందిస్తాం అని, రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులందరికీ అండగా సీతక్క ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖా జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, జిల్లా కార్యనిర్వాహణ కార్యదర్శి సూదిరెడ్డి జనార్దన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరి ప్రసాద్, జంపాల ప్రభాకర్, పెండెం శ్రీకాంత్, మద్దాల నాగమణి, భూక్య రాజు, జంపాల్ చంద్రశేఖర్, చిక్కుల్ల వెంకటేష్, వడిదల సాంబయ్య, సూదిరెడ్డి జయమ్మ, ఎండి.మాజిత, కొమ్మరాజు నాగమణి, చొప్పదండి వసంత, గోపిదాసు వజ్రమ్మ, ల్యాగల అనిత, గుర్రం రవళి, మిరియాల సోమలక్ష్మి, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులుపాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## స్కై విజన్ డిజిటల్ లో చోరీ.

ముగ్గురుపై కేసు నమోదు.

ఎస్సై తాజొద్దీన్.



**ఏటూరునాగారం రూరల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని స్కై విజన్ డిజిటల్ ఆఫీస్‌లో ఈనెల 9వ తేదీన కొంత మంది చోరికి పాల్పడి సెటాప్ బాక్సులను ఎత్తుకెళ్లినట్లు ఎస్సై తాజొద్దీన్ తెలిపారు. స్కై విజన్ యజమాన్యం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా దొంగతనానికి పాల్పడిన వ్యక్తుల చిత్రాలు, విడియో రికార్డు అయ్యిందన్నారు. ఇందులో రామన్నగూడెం గ్రామానికి చెందిన అక్కిపెల్లి రాఘవ, గార నిశాంత్(పండు) వీరు ఆఫీస్ వద్దకు చేరుకొని పై అంతస్తులో ఉన్న బాక్సులు ఎత్తుకెళ్లారు. పక్కా సమాచారం మేరకు రాఘవ ఇంటి వద్ద ఇద్దరు పంచ్‌ల సమక్షంలో బాక్సులను రికవరి చేశామన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎలాంటి దొంగతనాలు, సంఘటనలు వెంటనే బయట పడుతాయన్నారు. 17ఎయుయాఎల్ 052- 53 దొంగతనానికి పాల్పడిన వ్యక్తి ఇంటి వద్ద లభించిన బాక్సులను తనిఖీలు చేసి కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తాజొద్దీన్ మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

ఇమ్మడిగుడెంలో పట్టుబడిన బెల్లంపానకం,

గ్రామాల్లో ఇంటింటా గాలించిన వైనం

గుడుంబా కాసినా, అమ్మిన చర్యలు.



**తాడ్వాయి ప్రభాతవార్త (ఏప్రిల్ 17)** మండలంలోని గ్రామాలలో పోలీసులు పర్యటించారు. నాంపెల్లినుంచి మొదలుకుని వరుసగా గ్రామాలలో ఇంటింటా సోదాలు నిర్వహించారు .గుడంబా కాస్తున్నస్థావరాలపై దాడులు నిర్వ హించారు .బెల్లంపానకం లిబించగా ప్లాస్టిక్ డ్రమ్ములలోని పానకాన్ని బయటపారబోశారు. అమ్మకానికి సిద్ధంగా ఉన్నగుడంబాను పట్టుకున్నారు. గంగారం నుంచి, కాటాపురం దాకాసోదాలు నిర్వహించారు. ఉన్నట్టుండి గ్రామాలలో పోలీసులు సోదాలచేయడంతో ప్రజలు అవాక్కయారు. డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం పోలీసులు పిలుపు,,!! డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం అనిపోలీసులు పిలుపునిచ్చారు. మండలంలోని కాటాపురం ఏరియాలో గ్రామాలవారిగా పర్యటించారు. యువతి,యువతులకు, నిరుద్యోగులు, పాఠశాలవిద్యార్థులకు పులుపునిచ్చారు. యువత సన్మార్గంలో నడవాలని, డ్రగ్స్ కు అలవాటైతె జీవితాలను, నాశనం చేసుకోవద్దని సూచించారు, కాటాపురంలో ప్రధానరోడ్డు వెంబడిగల దుకాణా లలో తనిఖీని నిర్వ హించారు, తాడ్వాయి ఎస్సైతో పాటు సిబ్బంది పాల్గొన్నారు. పోలీసులు వ్యాపార దుకానాలలో తనిఖీచేస్తూ,డ్రగ్స్ వాడకంపై అవగాహన కలిగించారు. యడంతో ప్రమాదాలు కలుగుతాయన్నారు. ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ రూల్స్ పాటించండి,,!!ప్రమాదాల నివారణకు ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటించాలని పోలీసులు సూచించారు. గ్రామాలవారిగా పర్యటించి అందరికి అవగాహన కల్పించారు. ప్రధానంగా యువకులు బైకులు నడపడం ద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు అవగాహన కల్పించారు. వాహనాలు నడపడంలో వేగంతగ్గించి, ట్రాఫిక్ నిబంధ నలు పాటించాలని సూచించారు, గంగారం, అన్నారం, కాటాపురం, ఐలాపురం బెస్తగుంపు, గ్రామాలలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో కనిస్టేబుల్స్ సాంబయ్య, పూజారి రమేష్, శీను, వెంకన్న, సి ఆర్ పి ఎఫ్ పోలీసులు మహి పోలీసులు పాల్గొన్నారు.

## పులి భయం వీడిన భయక్క పేట ,,,!!

ఊపిరిపీల్చుకున్న అటవీ గ్రామ ల ప్రజలు,

పులి పోయెవిధంగా అడవిలో సూచికలు

,అధికారులకు తప్పిన గాలింపు పనులు

నాలుగురోజుల ఉత్కంటానికి తెర

**తాడ్వాయి ప్రభాతవార్త ఏపిల్ 17**)పెద్దపులి సంచారానికి తెరపడింది. పెద్దపులి నాలుగురోజులుగా అడవుల్లో సంచరిస్తూ ఆవుల గుంపుపై దాడిచేసింది రెండు ఆవులు బలైనాయి. ఒక ఆవుమృతిచెందగ, మరొకటి గాయపడింది ,ముసలమ్మపెంట, గొత్తికోయలు భయంతో బిక్కు బిక్కున ఉన్నారు. మేడారం, కాల్వపెల్లి,బొల్లగూడెం, గ్రామాలు భయంతో రోజులు గడిపారు. పెద్దపులిని దారిమల్లించుటకు అటవీశాఖ అధికారులు మూడుటీమ్ లుగా 60 మంది ఉన్నతాధికారులు, సిబ్బంది నానాతంటాలు పడ్డారు. మేడారం, పస్రా, భూపాలపెల్లి, తాడ్వాయి రేంజర్లు, ఎఫ్ ఎస్ ఓ లు సిబ్బంది గాలించారు. ఎట్టకేలకు పెద్దపులి బయ్యక్కపేట అడవుల నుంచి ఐలాపురం అడవులకు వెళ్లిందని ఫారెస్టు అధికారులు తెలిపారు, నిద్రహరాలు లేకుండా, ఉదయం వెళ్లితె రాత్రికి వచ్చేదని, కంటిమీద కునుకు లేకుండా చేసిందని, ఊపిరి పీల్చుకున్నామని తెలిపారు. మొత్తానికి పెద్దపులి భయంనుంచి బయ్యక్కపేట తేరుకన్నట్లయింది. నాలుగు రోజులుగా భయం నీడనెలకుంది. ఆ భయం నుంచి ప్రజలు ,తేరుకున్నారు. ఆవులను మేతకోసం అడవులకు విడిచిపెట్టారు. నాలుగు రేంజిల అటవీశాఖ అధికారులు తేరుకున్నారు ములుగుజిల్లాలోని ప్రజలందరు పెద్దపులి భయం నుంచి తేరుకున్న ట్లు అయింది .పెద్దపులి సంచారం , ఉత్కంఠానికి తెరపడింది. మేడారం రేంజర్ ఎల్లయ్యను ,,ప్రభాతవార్త ,వివరణ కరింది. గురువారం బయ్యక్కపేట అడవుల నుంచి ఐలాపురం అడవులకు వెళ్లినట్లు తెలిపారు పెద్దవాగు, దొబ్బెతోగులలో పులివెళ్లిన అడుగులను గుర్తించినట్లు తెలిపారు. ఆప్రాంతాన్ని వదిలిపోవడం సంతోషకరమైన విషయమన్నారు.

# రైతుల మేలు కోసమే ఈ భూ భారతి

అన్ని విధాలుగా లోసుగులు తొలగించి రైతుల ముందుకు.

తొందరలోనే పట్టాలు పొందుట కు రైతులకు సువర్ణావకాసం

.అర్జీలు పెట్టుకుని రైతులు లబ్దిపొందాలె.

అవగాహన సమావేశంలో కలెక్టర్ దివాకర్.



**తాడ్వాయి ప్రభాతవార్త (ఏప్రిల్ 17)** రైతుల మేలుకోసమే ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తెచ్చిందని కలెక్టర్ దివాకర్ అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదిక కమిటిహల్ లొ తహశీల్దార్ సురేష్ బాబు అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా కలెక్టర్ మాట్లాడుతు గతంలో రైతులు పట్టాలు తమభూములకు పొందాలంటె ఇబ్బందులు కలిగేదన్నారు. భూములకు పట్టాబుక్ లురావాలంటె జిల్లానుంచొ రాష్ట్రంనుంచొ రావాలన్నారు. ఇప్పడు అలాంటిపసిస్థితులు లేవనితెలిపారు. రైతులు తాతలు తండ్రులు, వారసత్వ పట్టాలు, కొనుగోలు భూములకు సైతం వెసులుబాటు కలిగిందన్నారు. బుక్ లు ఇక్కడె ముద్రించ బడి ఉంటాయి రితులు అర్జీల ప్రకారం పట్టాబుక్ ఫైనమోదు చేస్తారని, తప్పు,ఒప్పులు, ఉండవు. ఒకరిభూములు, మరొకరి, ఈవిదంగా నమోదు లాంటివి జరుగకుండా పకడ్బందీగ నమోదు ఉంటుందన్నారు. ఇటు అదికారులకు, అటు రైతులకు తలనొప్పిలేకుండా సులభంగా ప్రభుత్వం తీర్చిదిద్దిందని, సూచించారు. రెవిన్యూ అధికారులు రైతులకు అవగాహన కల్పించి పట్టాలు ఇవ్వాలని ఆదేశించారు. మండలం పరిదిలోని అన్నివర్గాల ప్రజలు రెండు,మూడురోజులలో భూభారతి పొందుటకు అన్ లైన్ క్లీయర్ అవుతుందిని సూచించారు .భూభాతినమోదు వలన రైతులు లబ్దిపొందుటకు ప్రభుత్వం ఎన్నోసవరనలు తెచ్చిందన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ సురేష్ బాబు, ఎంపీడి ఓ సుమనావాణి స్పెషల్ అధికారి, ఆర్ ఐ సాంబయ్య, ఏ ఆర్ ఐ సునీల్ శెట్టిపెల్లిరాము, వి ఆర్ ఏ నవీన్, శీను, సిబ్బంది తదితరులు వివిధ గ్రామాల రైతులు ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల్లేని తెలంగాణే లక్ష్యం

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**పరకాల ఏప్రిల్ 17 (ప్రభాత వార్త)** తెలంగాణను భూ సమస్యలు లేని రాష్ట్రంగా మార్చాలన్న లక్ష్యంతోనే భూ భారతి చట్టాన్ని ప్రభుత్వం తెచ్చినట్లు పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. భూభారతి 2025 చట్టం పై గీసుకొండ మండలం కొనాయిమాకుల రైతు వేదికలో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి పాల్గొన్నారు. . ఈ సందర్భంగా సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెవెన్యూ చట్టాలను మార్చి ధరణిని అమల్లోకి తెచ్చారని, ధరణి చట్టం తెలంగాణ ప్రజలకు పీడ కలగా మారిందని తాము అధికారంలోకి వస్తే ధరణిని తీసేస్తామని చెప్పిన తాము కొత్తగా భూభారతి చట్టాన్ని అమల్లోకి తీసుకు వచ్చామని అన్నారు. ధరణి స్థానంలో భూభారతి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ల కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో భూభారతి చట్టాన్ని అమలు చేస్తూ ఆయా మండలాల్లో వచ్చిన సూచనలు, సమస్యలను పరిశీలించి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అమల్లోకి ప్రభుత్వం తీసుకొస్తుందని పేర్కొన్నారు. సాదా బైనామాల ద్వారా పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్‌లను ఈ చట్టం ద్వారా పూర్తి చేసి పట్టాదారు పాసుబుక్‌లు ఇస్తారని, భూ వివాదాల కారణంగా ధరణిలో కనిపించకుండా పోయిన సర్వే నెంబర్ల సమస్య పరిష్కారమై ఆయా రైతులకు పట్టాదారు పాస్ పుస్తకం చేతికి రావడంతో పాటు భూమిపై హక్కులు పొందడానికి ప్రభు త్వం అందించే లబ్ధి పొందడానికి వీలు కలుగుతుందని చెప్పారు. భూములపై హక్కున్నా రికార్డుల్లో నమోదు కాకపోయినా సరి చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ అంశాలతో పాటు పలు అంశాలు భూ భారతి ఈ అవగాహన సదస్సుల ద్వారా రైతులకు సంపూర్ణ అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు. ఈ సదస్సులో ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# సింగరేణి చరిత్రలో మరో మైలురాయి !!!

## నైనీ బ్లాక్ తో సింగరేణి ముందడుగు !!!

## డిప్యూటీ సీఎం కలిసిన కార్మిక నేత జనక్ ప్రసాద్

భూపాలపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



ఒడిశా రాష్ట్రంలో నైనీ బొగ్గు బ్లాక్ ను ప్రారంభం చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లును ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ సంస్థ 136 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో అడుగుపెట్టిందనీ, ఒడిశా రాష్ట్రం అంగూల్ జిల్లాలో ఉన్న నైనీ బొగ్గు బ్లాక్‌ను బుధవారం వర్చువల్ గా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించడం సింగరేణి చరిత్రలో గొప్ప మైలురాయని అన్నారు.ఈ ఘట్టం సంస్థ చరిత్రలో చారిత్రకమైన నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత, సింగరేణిలో కార్మిక సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం, అలాగే రాష్ట్రానికి బయట బొగ్గు తవ్వకాలు ప్రారంభించడం సంస్థ విస్తరణకు దోహదంగా నిలుస్తోందని అన్నారు. ఇది తెలంగాణ ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు.!!!తొమ్మిదేళ్ల నిరీక్షణకు ముగింపు...2016లో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ సింగరేణికి కేటాయించిన ఈ గనిని అనుమతులు, భూసంబంధిత సమస్యలు, పర్యావరణ క్లియరెన్సులు తదితర కారణాలతో తవ్వకాలు ప్రారంభించడం ఆలస్యం అయిందనీ, ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కేంద్ర, ఒడిశా ప్రభుత్వాలతో సమన్వయం చేయడం వల్ల ఈ ప్రాజెక్ట్ సాకారమైందనీ అన్నారు.అదే విధంగా, అక్కడ వీలైనంత త్వరగా 8002 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఐ ఎన్ టి యు సి కోరగా, వారు సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు.

**నైనీ గని ప్రత్యేకతలు:** 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు, 38 ఏళ్ల పాటు ఏడాదికి కోటి టన్నుల ఉత్పత్తి సామర్థం, అత్యల్ప ఓవర్‌బర్డెన్‌తో లాభదాయకమైన గని, జీ-10 గ్రేడ్ నాణ్యమైన బొగ్గు, 2255 ఎకరాల భూమిలో గని ఏర్పాటు, రవాణా కోసం 60 కిలోమీటర్ల రైల్వే మార్గ నిర్మాణం.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ద్యేయం

## -ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్

కురవి,ఏప్రిల్17,ప్రభాతవార్త:

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ద్యేయమని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నరు. గురువారం మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నాడన్నారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారం చేపట్టిన అనతికాలంలోనే అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటిలతో పాటు రైతులు పండించిన ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. కాంగ్రెస్ పాలనను చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు విషప్రచారం చేస్తున్నారని వారి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సుధాకర్, మండల పార్టీ అధ్యక్షుడు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



# భూభారతితోనే రైతులకు మేలు

## -ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్

మరిపెడ,ఏప్రిల్17,ప్రభాతవార్త:



భూభారతితోనే చిన్నసన్నకారు రైతులకు మేలు జరుగుతుందని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. గురువారం మండలంలోని గిరిపురం రైతువేదికలో భూభారతిపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌తో కలసి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ చట్టంపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జూలై 2 నుండి పూర్తిస్థాయిలో తహశీల్దార్ల వద్ద రైతుల సమస్యను పరిష్కరించుకోవచ్చన్నారు. గతంలో ధరని పోర్టల్‌కు, ఇప్పటి భూభారతి పోర్టల్‌కు చాలా వ్యత్యాసం ఉందన్నారు. ధరణి రైతులను ముంచే పోర్టల్ అన్నారు. భూమి విషయంలో ధరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఆ రోజు నుండి సంవత్సరకాలంలోపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. భూమి విలువ ఐదు లక్షల లోపు ఉంటే ఆర్డివోస్థాయి, ఐదు లక్షలకు పైగా ఉంటే కలెక్టర్‌స్థాయి అధికారులు భూ సమస్యలను పరిష్కరిస్తారన్నారు. జిల్లా అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి, తొర్రూరు ఆర్డివో గణేష్, తహశీల్దారు దొడ్డారపు సైదులు, వ్యవసాయ అధికారి బోడ వీరాసింగ్, కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

## -మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ,ఏప్రిల్17,ప్రభాతవార్త:



బిఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తి మండలం చింతలపల్లిలో ఈ నెల 27న నిర్వహించే రజతోత్సవ సభలో ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పిలుపునిచ్చారు. గురువారం మరిపెడ మున్సిపాలిటిలోని భార్గవ్ ఫంక్షన్ హాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతంకై ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గం నుండి 10లక్షలక తగ్గకుండా ప్రజలు సభకు రావాలన్నారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల ముందు ఇచ్చిన హామిలను అమలుచేయడంలో విఫలమైందన్నారు. ప్రజలకు ఎన్నికల సమయంలో సాధ్యంకాని హామిలు ఇచ్చి గద్దెనెక్కారని నా 45ఏళ్ల రాజకీయ చరిత్రలో 15నెలల్లోనే ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ఎద్దేవా చేశారు. దొంగహామిలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రేవంత్‌రెడ్డిని ప్రజలు ఎక్కువకాలం పదవిలో కొనసాగించరన్నారు. గుగులోతు రాంబాబు, రవీందర్, ఏవన్ కాంట్రాక్టర్ అచ్యుతరావు, మహేందర్‌రెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్, రాంసింగ్, రఘు, మంగపతిరావు, నాగేశ్వరరావు, మాణిక్యం, లతీఫ్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

మరిపెడ,ఏప్రిల్17,ప్రభాతవార్త:

మండలంలోని నీలికుర్తి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి బాలకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ఆర్.ఐ శరత్‌కుమార్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు, వ్యాపారులకు విక్రయించకుండా మద్ధతు ధరతో పాటు బోనస్ లభించే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషకరం అన్నారు. మరిపెడ మండలంలో ప్యాక్స్ సెంటర్లు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేస్తున్నారని, అదేవిధంగా నీలికుర్తి గ్రామంలో ప్యాక్స్ సెంటర్ ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటకు మద్ధతు ధర కల్పించే విధంగా చూడాలన్నారు. లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం.డి అబ్దుల్ రషీద్, యాకన్న, అంజి, వస్రాం తదితరులు పాల్గొన్నారు.



# లోప పోషణ నివారణే ధ్యేయం

## -ప్రతి ఒక్కరూ పోషకాల ఆహారాన్ని తీసుకోవాలి..

## -మహదేవపూర్ సిడిపిఓ రాధిక రెడ్డి

## -మహముత్తారంలో ఘనంగా పోషణ పక్వాడ వేడుకలు

మహముత్తారం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త







ప్రతి ఒక్కరూ పోషకాల ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యవంతంగా జీవించాలని మహదేవపూర్ ఐసిడిఎస్ సిడిపిఒ ఆర్.రాధిక రెడ్డి అన్నారు. గురువారం మహముత్తారం మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన మండల స్థాయి పోషణ పక్వాడ కార్యక్రమాన్ని సిడిపిఒ రాధిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకముందు పోషకాలతో కూడిన వివిధ ఆహర పదార్థాలను ప్రదర్శించిన వస్తువులను స్థానిక అధికారులతో కలిసి పరిశీలించి వివరించారు. 1000రోజుల ప్రాముఖ్యత గురించి, అక్షరభ్యాసాలు, లోప పోషణ, ఏఎస్ఏఎం, ఎంఏఎం గూర్చి న్యూట్రీషన్ ఐరన్, పోలిక్ యాసిడటన తీసుకోవలసిర ప్రాధాన్యతల గురించి వివరించారు. పిల్లలకు ఉభయస్థితి కూడా అంతే వేగంగా పెరుగుతుందని యకాబట్టి నివారించే చర్యల గూర్చి 2సంవత్సరాల లోపు పిల్లలకు ప్రేరణ కల్గించి మళ్లీ రెండున్నర సంవత్సరాల పిల్లలకు ఫ్రీస్కూల్ బోధించేలా వారిని అంగన్‌వాడీ కేంద్రాలకు పంపేలా తోడ్పడాలని సూచించారు. మహముత్తారం ఎంపిడిఓ శ్రీనివాస్, పిహెచ్‌సి వైద్యాధికారిణీ దీప్తి, హెల్త్ సూపర్ వైజర్ ప్రేమలత, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు ఎం. నాగరాణి, జే.వీణ, కె.శివరాణి, పోషణ్ అభియాన్ స్వప్న, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్, తల్లులు, బాలింతలు, గర్భిణీలు, చిన్నారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల మధ్యకు కెసిఆర్

**కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటానికి. టి ఆర్ ఎస్ సిద్ధం**

**రజతోత్సవ సభను విజయవంతం చేయండి**

**మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ ఎమ్మెల్సీ రవీందర్ రావు వరంగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం**

*ప్రభాత వార్త ఏల్కతుర్తి*

మండల కేంద్రంలోని చింతలపల్లి వద్ద భారీ బహిరంగ సభ పనులను పరిశీలించిన కొప్పుల ఈశ్వర్ సతీష్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్షలాదిమంది రాబోవు ఈ సభ కోసం అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తున్నాము పార్కింగ్ మరియు తాత్కాలిక అంబులెన్స్ సౌకర్యం 20 పడకల హాస్పిటల్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు 33 జిల్లాల ప్రజలు స్వచ్ఛందంగా సభకు వస్తాం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వంచిస్తుంది మళ్ళీ మాకు కేసీఆర్ పాలన కావాలి కేసిఆర్ ప్రభుత్వమే రావాలి బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే మాకు న్యాయం జరుగుతది అని ప్రజలు స్వచ్ఛందంగా బహిరంగ సభ కు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు సభకు సంబంధించి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు అనంతరం సతీష్ కుమార్ మాట్లాడుతూ సభా పనులు వేగంగా జరుగుతున్నాయి సభ కోసం వచ్చే కార్యకర్తలకు అన్ని రకాల సదుపాయాలు చేస్తున్నట్లు తెలిపారు 10 లక్షల వాటర్ బాటిల్ 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు అందించేందుకు సిద్ధం చేస్తున్నామన్నారు భూములు ఇచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ మండల సీనియర్ నాయకులు తంగేడ మహేందర్ తంగేడ నగేష్ కడారి రాజు గోల్లే మహేందర్ సూరంపల్లి పరశురాం గుండేటి సతీష్ నేత కొమ్మిడి మహిపాల్ రెడ్డి జూపాక జడ్సన్ సాతూరి శంకర్ మదార్ ఈర కమలాకర్ కుర్ర సాంబమూర్తి గౌడ్ మదన్ మోహన్‌రావు వేముల శ్రీనివాస్ దుకిరే రాజేశ్వర్ రావు శివాజీ సతీష్ రాజేశ్వరరావు శ్రీకాంత్ యాదవ్ చిట్టి గౌడ్ కోరే రాజ్ కుమార్ ఉట్కూరి కార్తీక్ సుర సాంబరాజు డెంగు రమేష్ తక్కలపల్లి వినయ్ రావు ఎర్రబెల్లి దిలీప్ రావు బొంకురి కార్తీక్ భగవాన్ అనిల్ మురళి పాల్గొన్నారు..



## ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసూతి

## జిల్లా వైద్యాధికారి డా.గోపాలరావు

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

ఈ నెల 21 నుండి 28వ తేదీ వరకు జరగబోయే ప్రత్యేక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.గోపాలరావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.గోపాలరావు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉప కేంద్రాల వారిగా లెఫ్ట్ అవుట్, డ్రాప్ అవుట్ అలాగే టీకాలు ఇవ్వని పిల్లల జాబితాను తయారు చేసి జాబితా ఆధారంగా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించి అందరికీ టీకాలను వేయించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మందుల నిల్వలు, ఓపి రిజిస్టర్, వడదెబ్బ నివారణకు ఏర్పాటు చేసిన జింక్ మరియు ఓఆర్ఎస్ కార్నర్ లను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవలకు వచ్చే రోగులకు జింక్, ఓఆర్ఎస్ వాడకంపై, వడదెబ్బకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీ స్త్రీల అంచనాల ప్రసూతి క్యాలెండర్ ను పరిశీలించి, గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రి లోనే ప్రసూతి అయ్యేటట్లు చూడాలని, ముందస్తుగానే వారికి సాధారణ ప్రసూతి పట్ల లాభాలు, సిజేరియన్ ఆపరేషన్ వల్ల కలిగే నష్టాలను తెలపాలని అన్నారు. పుట్టిన పిల్లలకు తల్లిపాలు పట్టించడం వల్ల కలిగే లాభాలను గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహిస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను 100 శాతం సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మరియు జిల్లా మాత సంరక్షణ మరియు పోషణ అధికారి డా.శ్రీకాంత్, జిల్లా శిశు ఆరోగ్యం మరియు వ్యాధి నిరోధక టీకాల నియంత్రణాధికారి డా.రణధీర్, డా.గౌతం, డెమో సంపత్, మిడ్లెవెల్ హెల్త్ ప్రొవైడర్ డా.సంఘ మిత్ర, ఫార్మాసిస్ట్ రాజమణి, స్టాఫ్ నర్స్ మనెమ్మ, ఆయుష్ ఫార్మసిస్ట్ సంధ్య పాల్గొన్నారు.



## అంబేద్కర్ ను తరలిస్తే అడ్డుకుంటాం: బిజెపి

*భీమదేవరపల్లి ఏప్రిల్ 18 ప్రభాతవార్త;*

ముల్కనూర్ లో ప్రధాన రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహాలను తరలిస్తే అడ్డుకుంటామని బిజెపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రోజున మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లోనిఅంబేద్కర్ చౌరస్తా వద్ద మండల బిజెపి పార్టీ అధ్యక్షులు శ్రీ రామోజీ శ్రీనివాస్ ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో బిజెపి సిద్దిపేట జిల్లా కౌన్సిల్ నెంబర్ పృధ్వీరాజ్ గౌడ్ మాట్లాడుతూ స్థానికేతర నాయకులుగా ప్రజాప్రతినిధులుగా ఎన్నుకుంటే అభివృద్ధి అడుగంటుతుందని ఎద్దేవా చేశారు. బుధవారం రోజున రోడ్డు విస్తరణ పనుల పరిశీలనలో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ విబీ అధికారుల తో చర్చించి అంబేద్కర్ విగ్రహాన్ని పక్కన పెట్టించుమండని చెప్పి వెళ్ళిపోవడంతో, అనంతరం స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ ఎలుక తుర్తి వలె ముల్కనూర్ అంబేద్కర్ ప్రదేశాన్ని జంక్షన్ గా అభివృద్ధి చేసి సుందరి కరణ చేస్తానని హామీ ఇచ్చి హైదరాబాదుకు బయలుదేరారు. ముల్కనూర్ జంక్షన్ కు అభివృద్ధికి కోటి రూపాయలు అమలు చేయకపోవడం కాకుండా జంక్షన్ గా తీర్చిదిద్దుతామని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. అంబేద్కర్ విగ్రహ తొలగించుట ను దళిత సంఘ నాయకులు దళితులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహాన్ని తొలగిస్తే అడ్డుకుంటామని, స్థానికమంత్రి నీ కూడా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య బైరి సదానందం బొజ్జపూరి పృథ్వీరాజ్ అలుగు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్ కూడలి అభివృద్ధికి వినతిపత్రం

*భీమదేవరపల్లి ఏప్రిల్ 18 ప్రభాతవార్త;*

ముల్కనూర్ అంబేద్కర్ కూడలిని జంక్షన్ గా అభివృద్ధి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు దళిత నాయకులు వినోద్ పత్రం అందజేశారు. గురువారం రోజున ముల్కనూర్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించకుండా జంక్షన్ గా అభివృద్ధి చేయాలని అదేవిధంగా అంబేద్కర్ స్థూపాన్ని అదే స్థానంలో ఉంచాలని జిల్లా కలెక్టర్ ప్రావిణ్యకు హనుమకొండ ఆర్డీవోకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని దళిత నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చె ప్యాల ప్రకాష్ రాష్ట్ర కార్యదర్శి కండ సుధాకర్ రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం మండల జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య హుస్నాబాద్ నియోజకవర్గ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి మాట్లావెంకటస్వామి మాడుగుల ఈశ్వరయ్య వేముల జగదీష్ తదితరులు పాల్గొన్నారు





# వరంగల్ వార్త

## నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**

*నడికూడ, ఏప్రిల్ 17,ప్రభాతవార్త:*

నడికూడ మండలం కంటాత్మకూర్ గ్రామంలో ఇటీవలే అకాల వర్షాలతో దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. పంట నష్టానికి గల కారణాలను రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని, సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టితో ప్రతి రైతు యొక్క నష్టపోయిన పంట నష్టంను అంచనా వేయాలని ఆదేశించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఆరుగాలం కష్టించి రైతు సాగు చేసి, పండించిన పంట చేతికి వచ్చే దశలో అకాల వర్షం వడగండ్ల వాన వలన రైతులు నష్టపోయి బాధపడుతున్నారని, నష్టపోయిన ప్రతి గింజకు నష్టపరిహారం అందించేలా కృషి చేస్తానని అన్నారు.



## సీఆర్పీలు ఆడిట్ పట్ల అవగాహన పెంపొందించుకోవాలి.

**మహిళా సంఘాల రికార్డులను నిశితంగా పరిశీలించాలి**

**లోపాలను గుర్తించి సభ్యులకు తెలియజేయాలి.**

**డిఆర్డిఏ ఏ ఓ, ఫైనాన్స్ జిల్లా అధికారి పరమాత్మ.**

*వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త :*

స్వయం సహాయక బృందాల సభ్యులు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందడమే కాకుండా పుస్తక నిర్వహణ, లావాదేవీల నిర్వహణపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండి మహిళలే సంస్థలను బలోపేతం చేసుకునే స్థాయికి ఎదగాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం సెర్ప్ ద్వారా కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్ ఆధారంగా మహిళా సభ్యులనే ఆడిట్ సిఆర్పీలు (కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్) లుగా తగిన శిక్షణ నైపుణ్యాలను పెంపొందించడం జరుగుతుందని డిఆర్డిఏ ఏవో ఫైనాన్స్ డిపిఎం పరమాత్మ అన్నారు. గురువారం వర్ధన్నపేట మండలం కేంద్రంలో సెర్ప్ కార్యాలయంలో వర్ధన్నపేట క్లస్టర్ పరిధిలోని గీసుకొండ సంగెం పర్వతగిరి రాయపర్తి వర్ధన్నపేట మండలాల ఆడిట్ సిఆర్పి లకు ఐదు రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమం మూడవరోజు జిల్లా ఫైనాన్స్ ప్రాజెక్ట్ మేనేజర్ పరమాత్మ సందర్శించి శిక్షణ విధివిధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... స్వయం సహాయక బృందాలలో పుస్తక నిర్వహణను నిశితంగా పరిశీలించి అందులో జరిగే లావాదేవీలపై అవగాహన పెంపొందించుకొని నిర్దిష్టమైన ఆడిట్ నివేదికల రూపొందించాలని సిఆర్పి లకు సూచించారు. పుస్తక నిర్వహణలో లోపాలను గుర్తించి సభ్యులకు తెలియపరచడమే కాకుండా రికార్డులు నమోదు చేయాలని తెలిపారు. ప్రతి సంవత్సరం లో జరిగే స్వయం సహాయక బృందాలలో ఆడిట్ జరిగే విధంగా సెర్ప్ సిబ్బంది ప్రణాళికలు రూపొందించి ఎలాంటి అవకతవకలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. సంఘాలలో ఎలాంటి తప్పులు జరిగినా పై అధికారుల ఆదేశానుసారం సంబంధిత లీడర్లు, విఓఏ ల పైన శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏపిఎం వేణు సెర్ప్ ఆడిటర్లు సంపత్ వెంకట్ సీసీలు గోలి కొమరయ్య స్వామి ఆడిట్ సిఆర్పిలు మమతా శోభ భవాని మండల సమైక్య అసిస్టెంట్ రేవతి సిఓ మురళి సిబ్బంది పాల్గొన్నారు.



## జనగామ వార్త

# ధాన్యం కొనుగోలుకేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం



*రఘునాథపల్లి, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త) :* దేశంలో సన్నాలకు 500బోనస్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం మండలంలోని లక్ష్మీతండా, ఇబ్రహీంపూర్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. అనంతరం ఇబ్రహీంపూర్‌లో ఎంపీ నిధులతో నిర్మించిన మహిళా భవనాన్ని, లక్ష్మీతండాలో 2.80కోట్లతో నిర్మించిన బీటీరోడ్డు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర అందించాలి, మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500బోనస్ అందిస్తున్నట్లు గుర్తుకు చేశారు. రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, 500బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహిస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కొని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. తేమ 17శాతం ఉండాలని, బస్తా 41కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. 15రోజులలో ఇబ్రహీంపూర్ గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తానని, వాటర్ ప్లాంట్ నిర్వాహణ మహిళా సంఘాలు చూసుకోవాలని సూచించారు. నిడిగొండ నుండి ఖిలాషాపూర్ వరకు 6కోట్లతో రోడ్డు మంజూరు అయిందని టెండర్ కూడా అయిపోయింది త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయాని తెలిపారు. 5లక్షలతో సిసి రోడ్డు మంజూరు చేస్తానని, అలాగే మరో 15రోజులలో ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీ భవనం, పీఆర్ రోడ్డుకు వచ్చే ఏడాది మంజూరు ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్, జనగామ ఆర్డీవో కే గోపీరామ్ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, మండల పార్టీ పిఎసిఎస్ చైర్మన్ గంగిడి నర్సి రెడ్డి, అధ్యక్షులు కోళ్ల రవి, బోనాసి క్రాంతికుమార్ తహసీల్దార్ లీ మోసిన్, ఎంపీడీఓ గార్లపాటి శ్రీనివాస్, ఏపీఎం సారయ్య, వ్యవసాయ శాఖ అధికారులు, కాకి శ్రీనివాస్ రెడ్డి, ఎండి బామమియా, బంధకుమార్, మహిళా సంఘాలు, సీసీలు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జనగామ టౌన్, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త) :*



బతుకమ్మ కుంట అభివృద్ది పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు.గురువారం జనగామ పట్టణంలో గల బతుకమ్మ కుంటను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా సందర్శించి ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రూ. 1.50కోట్లతో బతుకమ్మ కుంట అభివృద్ది పనులకు నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ మేరకు బతుకమ్మకుంట సుందరీకరణ నేపథ్యంలో గ్రిల్స్, కాలిబాట, గజిబోలు, లైటింగ్, వ్యాయామ పరికరాలు, చిన్నారుల ఆటస్థలం, ఆడుకునేందుకు పరికరాలు, చిన్న పార్కు ఏర్పాటుకు ప్రారంభించిన పనులను వేగవంతం చేసి, నెలరోజుల్లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే కుంట పూడికతీత పనులను కూడా త్వరగా పూర్తిచేయాలని సూచించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, నీటి పారుదల శాఖ ఈఈ మంగీలాల్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు సమ్మె నోటీసు అందజేత

*తరిగొప్పుల, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త) :*



గ్రామపంచాయతీ కార్మికుల వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ, లేనిచో నిరసనలకు దిగుతామని కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారోజు రామచంద్రం, మండల అధ్యక్షుడు ములుగు రామ్ నారాయణ ఆధ్వర్యంలో గురువారం సమ్మె నోటీసును ఎంపీడివో దేవేందర్ రెడ్డి, ఎంపీఓ మాలతికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రెజరీలో నిలచిన 2024 జులై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల బకాయి వేతనాలు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించినట్టుగా గ్రీన్ ఛానల్ ద్వారా 2025 నుండి వేతనాలు చెల్లించాలని జీవో నెంబర్ 51ని సవరించి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి పాత విధానాన్ని కొనసాగిస్తూ సిబ్బంది అందర్నీ పర్మినెంట్ చేయాలని, రెండవ పిఆర్‌సి ని వర్తింపజేసి వేతనాలను 18వేలకు పెంచి, పదిలక్షల ఇన్సూరెన్స్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో ఏప్రిల్ 19 తరువాత సమస్యల పరిష్కారానికై ఏ రోజు నుండైనా రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెకు దిగుతామని అన్నారు. కార్యక్రమంలో కార్మిక సిబ్బంది జల్లి సిద్దిరాములు,రాజకొమురయ్య, శ్రీనివాస్, దినేష్ పాల్గొన్నారు.

## రఘునాథపల్లి మండల ప్రెస్‌కమిటీ ఎన్నిక

*రఘునాథపల్లి, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త):* రఘునాథపల్లి మండల ప్రెస్‌కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రఘునాథపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా నాసగోని శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చిట్యాల స్వామి, కోశాధికారిగా ఇమ్మడిశెట్టి శివరాం ఎన్నికయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం కృషి చేస్తామన్నారు. ఈసందర్భంగా వారిని తోటి పాత్రికేయులు శాలువా కప్పి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం



*చిల్పూర్, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త):* తెలంగాణను భూ సమస్యలు లేని రాష్ట్రంగా మార్చాలన్న లక్ష్యంతోనే భూ భారతి 2025 చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చినట్లు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. చిల్పూర్ మండల కేంద్రంలోని ఓ గార్డెన్స్‌లో గురువారం నిర్వహించిన భూభారతి ఆర్ఓఆర్ 2025 చట్టంపై అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ సమస్యల్లో పెండింగ్ సమస్యల పరిష్కారానికి భూ భారతి ద్వారా అవకాశం ప్రజలకు దొరికిందన్నారు. ధరణి చట్టంలో ఆర్ఓఆర్ మ్యుటేషన్‌లో వివాదాలు ఉంటే కోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ఈ వివాదాలపై అప్పీల్ చేసుకునే అవకాశం లేదని తెలిపారు. భూ భారతిలో అప్పీల్ చేసుకునే అవకాశం కల్పించడంతో పాటు, వారం రోజుల గడువుతో నోటీసులు ఇచ్చి సమస్యను పరిష్కరించడానికి వీలుందని వెల్లడించారు. ధరణి కారణంగా దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భూవివాదాలను ఈ కొత్త చట్టం ద్వారా పరిష్కరించేందుకు వీలు కలుగుతుందని పేర్కొన్నారు. భూ భారతి ద్వారా మన భూమికి నాలుగు దిక్కుల ఎవరెవరు ఉన్నారు, వాటి సర్వే నంబర్లతో కూడిన మ్యాప్ ఉంటుందని తెలిపారు. దీనివల్ల మన భూమి హద్దులను ఎవరూ చెరపలేరని అన్నారు. భూభారతి చట్టం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు, రైతులకు అర్థమయ్యే సరళమైన భాషలో ముఖ్యమైన అంశాలను తెలిపే విధంగా కరపత్రాన్ని రూపొందించి గ్రామాలలో ప్రజలకు అందించాలని కలెక్టర్‌కి సూచించారు. ధరణిని అడ్డం పెట్టుకొని గత పాలకులు వేల ఎకరాలను ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ధరణి ద్వారా అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారిని గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, స్థానిక తహసీల్దార్, సరస్వతి, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య రెడ్డి, చిల్పూర్ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపెల్లి శ్రీధర్ రావు, ఇతర రెవెన్యూ శాఖ అధికారులు, నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యసిబ్బంది నిర్లక్ష్యంతో పసికందు మృతి

### - కలెక్టర్ ఆదేశాలతో

### జిల్లా వైద్యాధికారి విచారణ



*పాలకుర్తి, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త) :* స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పసికందు మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టిన సంఘటన కలకలం రేపుతుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. జనగామ జిల్లా పాలకుర్తి మండలం లక్ష్మీనారాయణపురంకు చెందిన అర్చన మొదటి కాన్పుకు ప్రసవం కోసం రెండు రోజుల క్రితం పాలకుర్తి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి వచ్చింది. సాధారణ ప్రసవం చేస్తామని సిబ్బంది చెప్పి అడ్మిట్ చేసుకున్నారని, కాలయాపన కావడంతో కుటుంబ సభ్యులు అర్చన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని గమనించారు. గట్టిగా నిలదీయడంతో ప్రవేటు వైద్యశాలకు తీసుకెళ్లాలని సిబ్బంది వారికి సూచించారు. కుటుంబ సభ్యులు అర్చనను ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా.. అక్కడ స్కానింగ్ చేసి శిశువు మృతి చెందిందని నిర్ధారించారు. అనంతరం ప్రసవం చేశారు. పసికందు మిగతాజీవిగా ఉంది గర్భంలోనే మృతి చెందింది. ఆగ్రహం చెందిన కుటుంబ సభ్యులు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి బుధవారం అర్ధరాత్రి వరకు ఆందోళన చేపట్టారు. భాజపా, బారాస నాయకులు వారికి మద్దతు తెలపడంతో ఆందోళన ఉద్రిక్తమైంది. పోలీసులు రాత్రంతా బందోబస్తు చేపట్టారు. గురువారం విషయం తెలుసుకున్న జిల్లా అధికారులు పాలకుర్తికి వచ్చి విచారణ చేపట్టారు. కలెక్టర్ ఆదేశాలతో జిల్లా వైద్యాధికారి మల్లికార్జున రావు సమగ్ర విచారణ చేపట్టారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్‌కు నివేదిక అందించారు. ఈ విషయంపై ఆరా తీసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ మంత్రి దయాకర్ రావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేశారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా మగ శిశువు మృతి చెందిందని వాపోయారు. వామపక్ష నేతలు కూడా ఆసుపత్రికి వెళ్లి వైద్య సేవలపై ఆరా తీశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను కోరారు.



# బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

నర్సంపేట, ఏప్రిల్ 17, (ప్రభాతవార్త)



బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ 2వ వార్డు అధ్యక్షులు పోతరాజు బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రజతోత్సవ సభ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిలుగా హాజరైన పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకటొరెడ్డిలు మాట్లాడుతూ మాదన్నపేట చెరువులోకి గోదావరి జలాలు తీసుకొచ్చిన నర్సంపేటను సస్యశ్యామలం చేసిన చరిత్ర పెద్ది సుదర్శన్‌రెడ్డిదని, మాదన్నపేట చెరువును మినీ ట్యాంక్‌బండ్‌కు నిధులు తీసుకువచ్చి చెరువు అభివృద్ధికి కృషి చేశారు. పట్టణ ప్రజల త్రాగునీటి కోసం అర్బన్ మిషన్ భగీరథతో ఇంటింటికి నల్లాల ద్వారా త్రాగునీరు సౌకర్యం కల్పించారు. వైద్య రంగంలో డయాలసిస్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ కళాశాల, టి డయాగ్నోస్టిక్ సెంటర్, నర్సంపేటకి తీసుకువచ్చిన ఘనత పెద్ది సుదర్శన్‌రెడ్డికి దక్కుతుందని, బిఆర్ఎస్ పార్టీ అందించిన సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని అన్నారు. ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ పార్టీ 25 ఏండ్ల రజతోత్సవ సభకు 2వ వార్డు పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజ్, మాజీ కౌన్సిలర్లు బండి ప్రవీణ్, శివరాత్రి స్వామి, బండి రమేష్, వానం సాంబయ్య, పట్టణ యువజన విభాగం ఉపాధ్యక్షులు పైసా ప్రవీణ్, 2వ బిఆర్ఎస్ వార్డు పార్టీ ముఖ్యనాయకులు ముత్తినేని వీరస్వామి, ముత్తినేని వీరన్న, ముత్తినేని శ్రీను, ముత్తినేని సోమేష్, పోతరాజు అచ్చయ్య, పోతరాజు రాజు, వడిజర్ల శ్రీను, పొన్నాల ప్రభాకర్, ముస్కు శ్రీను, జడల శ్రీను, మల్లేష్, గూడెపు యాకు, బాష, గూడెపు రాకేష్, ఆకుల చందు, ఆకుల వీరన్న, మిటబెల్లి శ్రీను, చందు, రాజు, మల్లార్డు దేవన్న, హంస రవి, వంశీ, ఆకుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




## టిపిఎఫ్ మహాసభలను విజయవంతం చేయాలి

నర్సంపేట, ఏప్రిల్ 17, (ప్రభాతవార్త)



టిపిఎఫ్ మహాసభలను విజయవంతం చేయాలని ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షులు జనగాం కుమారస్వామి కోరారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో 20న హన్మకొండ ప్రెస్‌క్లబ్‌లో జరిగే హన్మకొండ వరంగల్ జిల్లా 4వ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి ప్రణయ్‌దీప్, చింతకింది శ్రీనివాస్, కందికొండ కుమార్, ఉపాధ్యాయ సంఘం నుండి ఆంగోతు భద్రయ్య, జేతురాంనాయక్, గిరగాని శ్రీనివాస్, ఈదుల వెంకటేశ్వర్లు, రైతు రామయ్య, హన్మకొండ ఆనంద్, విద్యావంతుల వేదిక నుండి సాంబరాజు, మల్లేశం, ఆవుల చలం తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు గుండాల నర్సయ్య

**-మాజీ ఎంపిలు పసునూరి దయాకర్, సీతారామ్‌నాయక్**

నల్లబెల్లి, ఏప్రిల్ 17, (ప్రభాతవార్త)



కమ్యూనిస్టు ఉద్దండుడు, మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ సన్నిహిత అనుచరుడు మాజీ సర్పంచ్ గుండాల నర్సయ్య చిరస్మరణీయుడని వరంగల్, మహబూబాబాద్ మాజీ ఎంపిలు పసునూరి దయాకర్ ప్రొఫెసర్ సీతారామ్‌నాయక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గుండాల నర్సయ్య సంస్మరణ సభ ఎంసిపిఐ(యు) పార్టీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఎం, బిజెపి, సిపిఐ, నాయకులు హాజరై నాటి నర్సయ్యతో సన్నిహితంగా ఉన్న విషయాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిలు మాట్లాడుతూ ప్రతి ఇంట్లో చావు పుట్టుకలనేవి సహజమని, ఏ వ్యక్తి అయినా పుట్టినప్పుడు ఏమి తీసుకురాడని, వెళ్లేటప్పుడు ఏమి తీసుకెళ్లడని వారు గుర్తు చేశారు. సమాజంలోని గుర్తింపు తెచ్చుకునే సంఘటనలు విషయాలే మహనీయులని గుర్తు చేసేలా చేశాయని దానికి ఉదాహరణే కమ్యూనిస్టు ఉద్దండుడు గుండాల నర్సయ్య చరిత్ర అని వారు పేర్కొన్నారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదెగోని రవి, కేంద్ర కమిటీ సభ్యులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, మంద రవి, నాగెల్లి కొమురయ్య, కుసుంబ బాబురావు, కన్నెం వెంకన్న, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గోనెల రవీందర్, తదితర నాయకులతో పాటు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, సన్నిహితులు పాల్గొన్నారు.

## తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ

నల్లబెల్లి, ఏప్రిల్ 17, (ప్రభాతవార్త)



శ్రీవిశ్వావసు నామ సంవత్సర తెలుగు క్యాలెండర్‌ను ఎంపిడివో కార్యాలయంతో పాటు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో త్రైత సిద్ధాంత ప్రభోద సమితి జ్ఞాన వేదిక వరంగల్ జిల్లా కమిటి అధ్యక్షుడు ఓంప్రకాష్ ఆచారి అధ్యక్షతన కార్యాలయ సిబ్బంది ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓంప్రకాష్‌ఆచారి మాట్లాడుతూ మానవుడు నిత్య జీవితంలో తాను చేసిన పనులతో పాటు ఆధ్యాత్మిక వైపు సైతం సమయాన్ని కేటాయించి ప్రశాంత జీవనాన్ని కొనసాగించాలని ఆయన గుర్తు చేశారు. తెలుగు సంవత్సరాలలో 47వ సంవత్సరమైన శ్రీవిశ్వవసు నామ సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగిందన్నారు. త్రిమత ఏకైక గురువు ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి ఆచార్య ప్రభోదానంద యోగీశ్వర దివ్య ఆశీస్సులతో ఈ కార్యక్రమ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కార్యాలయ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖాదర్‌పేటలో పదిమేకల మృతి

చెన్నారావుపేట, ఏప్రిల్ 17, (ప్రభాతవార్త)



యూరియా నీరు త్రాగి పది మేకలు మృతిచెందిన సంఘటన మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో గురువారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చెవ్వ రవి, సింగిరెడ్డి సాయిరెడ్డిలు తమ మేకల మందలను గ్రామ సమీపంలోకి తీసుకెళ్లారన్నారు. మధ్యాహ్నం మేత మేసి సమీపంలోని ఓ రైతు వ్యవసాయ బావి వద్ద నీళ్ల తాగాయన్నారు. అట్టి నీళ్లలో యూరియా కలిసి ఉందన్నారు. నీళ్ల తాగిన రవికి చెందిన ఏడు మేకలు, సాయిరెడ్డికి చెందిన మూడు మేకలు అక్కడికక్కడే మృతిచెందాయన్నారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా పది మేకలు ఒకేసారి మృత్యువాత పడటంతో వారు కన్నీరు మున్నీరుగా విలపించారు. వాటినే నమ్ముకున్న రైతు కుటుంబం తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పోషకాహారం లోపిస్తే అనారోగ్య సమస్యలు

**-డిడబ్ల్యూవో రాజమణి**

చెన్నారావుపేట, ఏప్రిల్ 17, (ప్రభాతవార్త)

పోషకాహారం లోపిస్తే పలు అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ రాజమణి అన్నారు. పోషణపక్షం కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు బాల్యం నుండే సమపాలల్లో ఆహారం అందించాలన్నారు. పౌష్టికాహారం లోపిస్తే ఎదుగుదల ఉండదన్నారు. ప్రధానంగా అందుబాటులో దొరికే ఆకు కూరలు, కూరగాయలు కాకుండా సీజనల్‌గా దొరికే పండ్లు ఇవ్వడం ఎంతో మంచిదన్నారు. చిన్నారులు పెరిగే కొద్ది రక్తహీనత లేకుండా చూసుకోవాలన్నారు. అలాగే గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిషోర బాలికలు సైతం వ్యాధి నిరోధక శక్తి పెంచుకోవాలన్నారు. ఇందుకోసం అంగన్వాడి ఆరోగ్య కేంద్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపివో మధురిమ, ఎంపిడివో శ్రీవాణి, తహసీల్దార్ ఫణికుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు రాధ, పారిజాతంతో పాటు వివిధ శాఖల అధికారులు వైద్య సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు కిషోరబాలికలు గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.




## విలీన గ్రామాలకు ఉపాధి హామి పనులు కల్పించాలి

నర్సంపేట, ఏప్రిల్ 17, (ప్రభాతవార్త)



మున్సిపాలిటీ గ్రేటర్ పరిధిలో విలీన గ్రామాలకు ఉపాధిహామి పనులను కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య డిమాండ్ చేశారు. గురువారం వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా స్థాయి సమావేశం నర్సంపేట పట్టణంలోని స్థానిక సంఘం కార్యాలయంలో సంఘ నాయకురాలు రుద్రారపు లక్ష్మి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సంపేట మండల పరిధిలోని గతంలో మూడు గ్రామాలు విలీనం చేసి ఆ గ్రామాల్లో ఉపాధి పని లేకుండా చేశారని ప్రస్తుతం ఈ సంవత్సరం 8 గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలో విలీనం చేయడం వల్ల 4200 కుటుంబాలు జాబ్ కార్డులు, 7500 మంది కూలీలకు వారికి పూర్తిగా పని లేకుండా పోయిందని ఆ గ్రామాలు నేటికి వ్యవసాయ ఆధారిత గ్రామాలేనని ఇతర ఆదాయ వనరులు నివసిస్తున్నటువంటి ప్రజలకు వేరే దారి లేదని అలాంటి ప్రజలను ఉపాధి పనికి దూరం చేయడం అనేది ఒక దుర్మార్గమైన చర్య అని అందుకే ఈ ప్రభుత్వం పున పరిశీలించి విలీన గ్రామాలకు ఉపాధిహామి పనులను కొనసాగించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. విలీన గ్రామాల్లో నివసిస్తున్నటువంటి పేద ప్రజలకు ఆనాడు ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారికి జాబ్ కార్డులను మంజూరు చేశాయని ఆ జాబ్ కార్డులను రద్దు చేసి పనులు లేకుండా చేయడం ఈ ప్రభుత్వాలకు అధికారం ఎవరు ఇచ్చారు అని ప్రశ్నించారు. అనేక దఫాలుగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రంలో జిల్లాలో ఉపాధి హామి పనులను విలీనం గ్రామాల్లో చేపట్టాలని కోరుతూ అధికారులకు విన్నవించిన ఇప్పటి వరకు ఎందుకు ఈ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు అని ప్రశ్నించారు. మండల స్థాయి యంత్రాంగం గ్రామాల్లో పర్యటించి పనులను విస్తృతంగా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని లేకపోతే అన్ని గ్రామాల్లో పలు ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నమిండ్ల స్వామి, జిల్లా నాయకురాలు మొలుగూరి శారద, చంద్రకళ, భారతి, జనార్దన్‌రెడ్డి, బుడిగె యాదమ్మ, శ్రీలత, విజయ, తారమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే ప్రక్రియ వేగవంతానికి డిజిపిఎస్ పరికరం సహకరిస్తుంది

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

డిజిపిఎస్ పరికరం సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయుటకు సహకరిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రూ.16.78 లక్షల విలువ గల డిజిటల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (డిజిపిఎస్) పరికరాన్ని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి కుసుమకుమారికి కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతికత వినియోగంతో సర్వే ప్రక్రియను వేగవంతంగా మరియు పారదర్శకంగా పూర్తి చేయవచ్చని అన్నారు. జిల్లాలో పరిశ్రమలు, రహదారుల నిర్మాణం, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయడానికి డిజిపిఎస్ పరికరం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ పరికరం సాయంతో సర్వే ప్రక్రియ మరింత సులభతరం, ఖచ్చితంగా, పారదర్శకంగా జరుగుతుందన్నారు. సిబ్బందికి ఇది మరింత సౌలభ్యాన్ని కలిగిస్తుందని ప్రాధాన్యతను గమనించి సర్వేలో వేగం పెంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎడి కుసుమ కుమారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య

*టేకుమట్ల ఏప్రిల్ 17 ప్రభాతవార్త :*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రామకృష్ణాపూర్( వి) గ్రామానికి చెందిన పెండెం సదానందం(51) అనే వ్యక్తి ఆరోగ్య సమస్యలతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు, టేకుమట్ల ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు. ఎస్సై దాసరి సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం రామకృష్ణాపూర్ ( వి) గ్రామానికి చెందిన పెండెం సదానందం బుధవారం రాత్రి కుటుంబ సభ్యులందరూ ఇంట్లో పడుకుని ఉండగా, సదానందం ఒక్కడే ఆరు బయట పడుకున్నాడని, గురువారం ఉదయం తెల్లవారుజామున సుమారు ఐదు గంటలకు కుటుంబ సభ్యులు నిద్ర లేచి చూసేసరికి సదానందం కనబడకపోవడంతో పరిసర ప్రాంతంలో చూడగా వాళ్ళ ఇంటి దగ్గర ఉన్న బావి దూలానికి చీరను కట్టి మెడకు చీరను కట్టుకుని బావిలో దూకి ఆత్మహత్య చేసుకుని చనిపోయి ఉన్నాడు. సదానందం గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడని, ఆ కారణంగానే ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి భార్య పెండెం అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

## కోటగుళ్లలో చెల్పూర్ సొసైటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి పూజలు

*గణపురం ఏప్రిల్ 17 ప్రభాత వార్త*

మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో చెల్పూర్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ గండ్ర సత్యనారాయణరెడ్డి గురువారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి అర్చకులు నాగరాజు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.



## సోనియా, రాహుల్ గాంధీ లపై పెట్టిన అక్రమ కేసులను తొలగించాలి

*భూపాలపల్లి, ఏప్రిల్ 17, ప్రభాత వార్త*



భూపాలపల్లి పట్టణంలో గురువారం సాయంత్రం నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై కేసు నమోదుకు నిరసనగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరైనారు. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తప్పుడు కేసు నమోదు చేసినట్టు ఎమ్మెల్యే జీఎస్సార్ ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల అమలు, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదంతో కాంగ్రెస్, రాహుల్‌గాంధీకి వచ్చిన ప్రజాదరణ చూసి తట్టుకోలేకే ఈడీ చార్జిషీట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ పేర్లను మోదీ ప్రభుత్వం నమోదు చేయించి డైవర్షన్ పాలిట్రిక్స్‌కు పాల్పడుతోందని విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌గాంధీల పేర్లను ఈడీ చార్జిషీట్‌లో నమోదు చేయడాన్ని నిరసిస్తూ మోదీకి వ్యతిరేకంగా నేతలు నినాదాలు చేశారు. బీజేపీ ఎన్ని కేసులు పెట్టినా తమ పోరాటం ఆగదని, కేంద్రంలో బీజేపీని గద్దెదించే వరకు రాహుల్ పోరాడుతూనే ఉంటారన్నారు. బీజేపీ కేసులకు కాంగ్రెస్ భయపడదని చెప్పారు. సోనియా, రాహుల్ గాంధీల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో మండల పార్టీ అధ్యక్షులు సుంకరి రామచంద్రయ్య, అప్పం కిషన్, దబ్బేట రమేష్, మాజీ కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్, కుర్మిల శ్రీనివాస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ నాయకులు బుర్ర కొమురయ్య, బండి తిరుపతి, రామినేని రవీందర్, ఆకుల మహేందర్ హాజరు కాగా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్

*టేకుమట్ల ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*



టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డి పేట 1,2 సెంటర్లో అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ సరోజ ముఖ్య అతిథులుగా హాజరై అన్న ప్రసన్న, అక్షరాభ్యాసం నిర్వహించారు. సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ మాట్లాడుతూ వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి వివరించారు. 1000 రోజుల శిశువు గర్భంలో రూపం దాల్చిన నుండి డెలివరీ అయిన తర్వాత బిడ్డకు రెండు సంవత్సరాల వయసు వచ్చేవరకు పోషకాహారం అవసరమని గర్భిణీలకు, బాలింతలకు తెలిపారు. ఆకుకూరలు, కూరగాయలు, పప్పులు, చిరుధాన్యాలు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాహారాలు ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలని అన్నారు. గర్భిణి, బాలింతలు రోజుకు ఒక పూట చిరుధాన్యాలతో తయారుచేసిన ఆహార పదార్థాలు తినడం అలవాటు చేసుకోవాలని అన్నారు. జంకు ఫుడ్, ఫాస్ట్ ఫుడ్, కూల్ డ్రింక్స్ లాంటివి తీసుకోవద్దని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీఎస్ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పద్మ, యుపిఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు హరికృష్ణ, అంగన్వాడి టీచర్స్ టీ వనమాల, డి నిర్మల, ఆయా ఆర్ వినోద, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయానికి భూమిపూజ

*భూపాలపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలో కాకతీయ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కార్యాలయ భవనానికి గురువారం భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ, లారీ ఓనర్ల హక్కులను కాపాడుతూ, వారి సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో ఈ కార్యాలయం లారీ ఓనర్లకు కేంద్ర బిందువుగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు, సభ్యులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొని భూమిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, చెరుకుతోట శ్రీరాములు, మేకల చంద్రయ్య, గండి చిరంజీవి, నర్సిహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలపై నివేదిక అందజేయాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

అకాల వర్షాలకు దెబ్బ తిన్న వ్యవసాయ, వాణిజ్య పంటల నివేదిక అందచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ, ఉద్యాన అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటల నివేదిక రూపకల్పనపై వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంట నష్టం అంచనాలు ప్రభుత్వ మార్గ దర్శకాల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు. పంట నష్టం జరిగిన రైతులకు పరిహారం అందచేయుటకు ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి వీరు నాయక్, జిల్లా ఉద్యాన అధికారి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి పోర్టల్ రైతులకు వరం

**-ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్**

కురవి,ఏప్రిల్17,(ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి పోర్టల్ రైతులకు వరం లాంటిదని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని రైతువేదికలో భూభారతి చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచంద్రునాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల సూచనలు తీసుకోకుండా ఆదరాబాదరగా ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చి రైతులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. బీఆర్ఎస్ నాయకుల స్వలాభం కోసమే ధరణి పోర్టల్‌ను ఏర్పాటు చేశారన్నారు. భూమిపై




ఎవరికి ఎలాంటి హక్కులు ఉన్నాయో తెలిపే రికార్డు ఈ భూభారతి పోర్టల్ అన్నారు. ఈ చట్టంలో భూహక్కుల రికార్డును రూపొందించి నిర్వహించడం, హక్కుల రికార్డులో తప్పుల సవరణకు అవకాశం, వివాదాస్పద భూముల పరిష్కారం, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్‌కు అవకాశం, భూముల సర్వే మ్యాపింగ్ రైతుల చేతికి అందించడం, వారసత్వంగా వచ్చిన భూముల రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించిందన్నారు. సాదాబైనామాల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించి రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేస్తామన్నారు. ప్రతి మనిషికి ఆధార్‌కార్డ లాగిన్, భూమికి కూడా భూఆధార్‌కార్డు ప్రతి సర్వే నెంబరుకు ఉంటుందన్నారు. రెవెన్యూ వ్యవస్థ పునరుద్దరణ జరుగుతుందని, రెవెన్యూ రికార్డులను డిజిటలైజేషన్ చేస్తారన్నారు. భూభారతి చట్టం ద్వారా అనుభవదారుకాలం పునరుద్ధరణ, అర్హత కలిగిన వారికి అసైన్డ్ భూములకు పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీ చేస్తామన్నారు. భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్‌లో అభ్యంతరాలు ఉంటే తహశీల్దారు, ఆర్డీవో, చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్, రెవెన్యూ మంత్రి వరకు అభ్యంతరాలను తెలియజేయవచ్చన్నారు. ఈ భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త



## గుడుంబా స్థావరాలపై దాడులు

మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్17,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని బయ్యారం, కోయగూడెం, చించుబంధం తండాల్లో వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్, డిటిఎఫ్ టీంలు సంయుక్తగా జిల్లా ఎక్సైజ్‌శాఖ అధికారి కిరణ్ ఆధ్వర్యంలో గురువారం గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఐదుగురిపై కేసు నమోదు చేసి 9లీటర్ల సారాయి స్వాదీనం చేసుకొని 900లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. ముద్దాయిలను తహశీల్దారు ఎదుట బైండోవర్ చేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిఐలు చిరంజీవి, సి.హెచ్ నాగేశ్వర్‌రావు, నీరజ, ఎస్సైలు చంద్రశేఖర్, అశోక్, కిరిటి, కానిస్టేబుళ్లు రాజు, వెంకటరమణ, వెంకటనర్సయ్య, ఇబ్రహీం భవాని తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో పామాయిల్,పండ్లసాగుపై జాగ్రత్తలు పాటించాలి

**-జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ అధికారి మరియన్న**

బయ్యారం,ఏప్రిల్17,(ప్రభాతవార్త):



వేసవికాలం సమీపించినందున పామాయిల్, పండ్ల, కూరగాయల సాగులో రైతులు సరైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి జినుగు మరియన్న అన్నారు. గురువారం బయ్యారం మండలంతో పాటు మండలంలోని బాలాజీపేట, ఇర్సులాపురం, కమలాపురం తదితర గ్రామాల్లో ఆయిల్‌ఫామ్ తోటలను, మామిడి తోటలను, కూరగాయాల పంటలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మామిడి, జామ, నిమ్మ, సపోట, సీతాఫల్, పనస, నేరేడు, అవకాడో మల్చింగ్, బిందు సేద్యం ద్వారా ఇచ్చుట, లేత తోటల చుట్టూ జీలుగ, జనుము, అవిసె విత్తడం, కాయలకు ఫ్రూట్ బ్యాగింగ్ చేయడం, క్లే నీటిని పిచికారి చేయట, అంతర పంటల సాగు, వర్మికాంపోస్ట్ వాడకం, లేత చెట్లను విడివిడిగా షేడ్‌నెట్‌తో కప్పాలన్నారు. అరటి మల్చింగ్ బిందు సేద్యంద్వారా నీరు ఇవ్వాలన్నారు. బొప్పాయి మల్చింగ్ బిందు సేద్యం ద్వారా ఇవ్వాలని, కాయలకు ఫ్రూట్ బ్యాగింగ్ చేయాలన్నారు. కూరగాయలు, పుచ్చ మల్చింగ్ బిందు సేద్యం ద్వారా నీరు ఇవ్వాలని, షెడ్ నెట్‌లో సాగుచేయాలని, మల్బారి మల్చింగ్ బిందు సేద్యం ద్వారా నీరు ఇవ్వాలన్నారు. రైతులు మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు, కూరగాయల సాగు, పూలసాగు తదితర వాటిని సాగుచేసి నికర ఆదాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు వనవాసం అప్పారెడ్డి, లక్ష్మారెడ్డి, ఆంగోతు శ్రీకాంత్, ఆయిల్ ఫెడ్ మానిటరింగ్ అధికారి బి.కరుణాకర్, ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ అధికారులు, జి.చంద్రప్రకాశ్, బి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబానికి ఆర్థికసాయం

కురవి,ఏప్రిల్17,(ప్రభాతవార్త):

మండలంలోని కాకులబోడు తండాకు చెందిన మాజీ సర్పంచ్ గుగులోతు కిషన్‌నాయక్ ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో మరణించగా గురువారం అతని పెద్దకర్మకు హాజరైన మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ అతని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి రూ.1లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఆమె వెంట మాజీ ఎంపిపి పద్మరవినాయక్, ఐలి నరహరిగౌడ్, మన్యు పాట్లి, బోడ శ్రీనునాయక్, నెహ్రునాయక్, కిషోర్‌వర్మ, మల్లెపాక మధు, నవీన్, మాజీ సర్పంచ్ నెహ్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిరావాలి

**-మాజీ మంత్రి సత్యవతిరాథోడ్**

బయ్యారం,ఏప్రిల్17,(ప్రభాతవార్త):



బిఆర్ఎస్ పార్టీ 25వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్‌లోని ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభకు ప్రజలు భారీసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ పిలుపునిచ్చారు. గురువారం బయ్యారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అడ్రస్ గల్లంతు కాబోతుందని జోష్యం చెప్పారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుచేయకుండా పాలనను కొనసాగించలేని స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందని ఇప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ఈ రజతోత్సవ సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వస్తున్నారని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తారని పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పివైస్‌చైర్మన్ ఆంగోతు బిందు, శ్రీకాంత్, శోభన్, శ్రీను, రాజేష్, బావ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి గిరిజన శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

**-టిపిసిసి ఎస్టీసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకట్‌నాయక్**

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్17,(ప్రభాతవార్త):



ఉమ్మడి వరంగల్ జిల్లా ఆదివాసి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు ఈ నెల 19, 20, 21తేదీల్లో హన్మకొండలోని హరిత హోటల్లో జరిగే శిక్షణ తరగతులకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని మండల, గ్రామాల నుండి ఎంపిక చేసిన గిరిజన ఆదివాసి ప్రతినిధులకు ఫోన్‌కాల్స్ ద్వారా ఆహ్వానించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు హాజరవుతారని పెర్కొన్నారు.

## సీఐ రవికుమార్‌కు ప్రశంసా పత్రం అందజేసిన ఎస్పీ

బయ్యారం,ఏప్రిల్17,(ప్రభాతవార్త):



మహబూబాబాద్‌జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన క్రైమ్ రివ్యూ మీటింగ్‌లో ఎస్.పి సుధీర్‌రాంనాథ్ కేకన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గత మార్చి 31న జరిగిన సుఫారి మర్డర్ కేసును చేదించిన పోలీస్ అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ క్రమంలో గార్ల, బయ్యారం సిఐ రవికుమార్‌కు జిల్లా ఎస్పి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. సుఫారి మర్డర్ కేసులో అత్యంత చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకొని రిమాండ్‌కు తరలించడంలో ముఖ్యపాత్ర పోషించిన సిఐ రవికుమార్‌ను మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్ ప్రత్యేకంగా అభినందించారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఏప్రిల్17,(ప్రభాతవార్త):

దేశవ్యాప్తంగా మే 20న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఆయా ప్రజాసంఘాల నాయకులు కోరారు. గురువారం స్థానిక భట్టు అంజయ్య భవన్‌లో ఆకుల రాజు, పర్వత కోటేష్, కొత్తపల్లి రవిల అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు నవీన్, ఉపేందర్, శ్రీధర్, సూర్యంలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్‌కోడ్‌లను తీసుకొచ్చి కార్మికులను బానిసలుగా మార్చే కుట్ర పన్నుతుందన్నారు. ఇలాంటి దుర్మార్గమైన లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రికసమ్మెలో భాగంగా ఈ నెల 24న జిల్లాకేంద్రంలోని పెరుమాళ్ల జగన్నాథం భవన్‌లో సన్నాహక సదస్సు జరుగుందని రాష్ట్రనాయకులు పాల్గొంటున్నందున కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు పాపయ్య, బాలమల్లు, రాజమౌళి, శ్రీనివాస్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరిస్తాం

*తొర్రూరు,ఏప్రిల్ 17,ప్రభాతవార్త,*

తొర్రూరు ప్రజా సమస్యలను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో పరిష్కారం చేస్తామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యానాయక్ అన్నారు.తొర్రూరు డివిజన్ కేంద్రలోని పలు సమస్యల పరిష్కారం కోసం తొర్రూరు ప్రాంత ప్రజా సమస్యల పరిష్కార పోరాట వేదిక ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా చేస్తున్న నిరాహార దీక్షలను వీరమింప చేయడానికి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ కమిటీ నాయకులు నిరాహార దీక్ష,శిబిరాన్ని సందర్శించి దీక్షలో కూర్చున్న నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు.ఈ ఒసదర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ తో కలిసి హమ్యానాయక్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలు అదికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ



తొర్రూరును అభివృద్ధి చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించిందన్నారు.రెండు సార్లు ఎమ్మెల్యేగా,ఒకసారి మంత్రిగా పనిచేసిన మాజీ మంత్రి దయాకర్ రావు తొర్రూరు సమస్యలను విస్మరించారని అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తొర్రూరులో ట్యాంక్ బండ్ నిర్మాణం కోసం రూ.5 కోట్లు మంజూరు చేయించిందని,పట్టణంలో 100 పడకల ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్మాణం చేస్తుందని,ఏటీవో కార్యాలయాన్ని తొర్రూరులో ఏర్పాటు చేస్తుందని,జిల్లాకు మంజూరైన సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని సీఎం సహకారంతో తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తుందని,ప్రధాన రహదారి ఇరువైపులా కొత్తగా నిర్మించిన డ్రైనేజీ వరకు సిసి రోడ్లు ఏర్పాటు చేసి వర్షపు నీరు పోయే విధంగా కృషి చేస్తుందని,భవిష్యత్తులో ఫైర్ స్టేషన్,ప్రత్యేక బాలికల పాఠశాల ఏర్పాటుతో పాటు ఇతర పనులను పూర్తి చేసేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు.అనంతరం వామపక్ష నాయకులు మాట్లాడుతూ తొర్రూరు ప్రాంత సమస్యలను త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు గంజి ప్రసాద్ రెడ్డి,చెవిటి సదాకర్,వెంకన్న యాదవ్, బొలగాని శ్రీనివాస్,చిదిరాల రవి, బసనబోయిన మహేష్ యాదవ్, గిరిధర్, పరుశురాములు, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవు

*తొర్రూరు,ఏప్రిల్ 17,ప్రభాతవార్త,*



గుడుంబా తయారు చేసినా,రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని ఏఈఎస్,తొర్రూరు ఎక్సైజ్ ఇన్చార్జి రాజేశుని ప్రవీణ్ అన్నారు.ఎక్సైజ్ శాఖ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలహాసన్ రెడ్డి,డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు ఆదేశాల మేరకు గురువారం తొర్రూరు డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో 5 కేసులు నమోదు చేసి 5 మందిని అరెస్టు చేశారు.31 లీటర్ల నాటు సారా,700 లీటర్ల బెల్లం ధ్వంసం చేశారు.స్విఫ్ట్ డిజైర్ కార్‌లో 400 కిలోల నల్లబెల్లం రవాణా చేస్తున్న రాయపర్తి మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చెంగాల రాజేష్ ను అరెస్ట్ చేసి మమబూబాబాద్ జైలుకు తరలించారు.ఈ సందర్భంగా ఏఈఎస్ ప్రవీణ్ మాట్లాడుతూ సారా తయారీకి వినియోగించే బెల్లం,ఇతర ముడి పదార్థాల క్రయవిక్రయాలు,రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గుడుంబా కేసుల్లో పట్టుబడితే పీడీ యాక్టు నమోదు చేస్తామని,సంక్షేమ పథకాలు రాకుండా చేస్తామని,జరిమానాతో పాటు జైలు శిక్ష విధిస్తామని తెలిపారు.గుడంబా ఆనవాళ్లు లేకుండా చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని,గుడుంబా నిర్మూలనకు ప్రజలంతా సహకరించాలని కోరారు.ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు ఎం.రవళిరెడ్డి,శంకర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక సహాయకుల నూతన కమిటీ ఎన్నిక

*తొర్రూరు,ఏప్రిల్ 17,ప్రభాతవార్త,*



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సాంకేతిక సహాయకుల జిల్లా నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులుగా కె.కృష్ణ,జిల్లా కార్యదర్శిగా రాజేంద్రప్రసాద్,జిల్లా కోశాధికారిగా నవీన్‌లు ఎన్నికయ్యారు.ఈ ందర్భ:గా కృష్ణ మాట్లాడుతూ సాంకేతిక సమాయకుల సమస్యల పరిష్కారం కోసం పనిచేసి ప్రతి సభ్యులకు అందుబాటులో ఉండి ఉపాధి హామీ పథకం అమలులో వచ్చే సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు.నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క సభ్యునికి ధన్యవాదాలు తెలిపారు. గౌరవ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శిలు,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారం ఉంటే ఏదైనా మాట్లాడొచ్చా

**-తహాశీల్దారుపై అసభ్యపదజాలం ఉపయోగించిన**

**-ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్**

*చిన్నగూడూరు,ఏప్రిల్17,ప్రభాతవార్త:*



అధికారం ఉంటే ఏదైనా మాట్లాడొచ్చనేది కొందరు రాజకీయ నాయకులకు పరిపాటిగా మారింది. గురువారం చిన్నగూడూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో చిన్నగూడూరు తహాశీల్దారుపై డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ అసభ్య పదజాలం ఉపయోగించడమే దీనికి నిదర్శనం. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రభుత్వ పాలసి ప్రకారం ఇసుక కూపన్లు జారీ చేయకుండా జాప్యం జరుగుతుందని తహాశీల్దారుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాల అమలులో జాప్యం చేస్తూ అర్హులకు ప్రయోజనాలు సకాలంలో అందకుండా చేస్తున్న నీకు పాపం తగులుతుందని ఏం పనులు చేయడం లేదని, చేతకాకపోతే సెలవు పెట్టి ఇంటిదగ్గర కూర్చోఅన్నారు. ఇడియట్ మాటలు మాట్లాడొద్దని క్యాబినెట్ స్థాయి మంత్రి నీకు సంవత్సరం నుండి చెబుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఇంకా ఎంత సర్వీస్ ఉంది నిర్లక్ష్యంగా ఉంటున్నావు ఇదే విధంగా వ్యవహరిస్తే ఏం చేయాలో మాకు తెలుసని తహాశీల్దారుపై తీవ్ర స్వరంతో మండిపడ్డారు. ప్రభుత్వ విప్ అలా మాట్లాడడంతో ప్రజలంతా అవాక్కయ్యారు.

**-తహాశీల్దారు వివరణ:** ఇసుక కూపన్లు జారీ చేయాలని మాకు పై అధికారుల నుండి ఎటువంటి ఆదేశాలు రాలేదన్నారు. మేము మా పై అధికారులు చెప్పిన విధానాలను పాటిస్తామన్నారు. ప్రభుత్వ విదివిధానాలకు లోబడి పనిచేస్తున్నామని ఎలాంటి అక్రమాలకు తావులేకుండా విధులు నిర్వహిస్తున్నామన్నారు.

## పోషణ పక్వాడ పక్షోత్సవాలు

*ఇనుగుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 17*



మండల కేంద్రంలోని 5వ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి టీచర్ సునిత సమక్షంలో ఇనుగుర్తి సెక్టార్ సూపర్వైజర్ కే.దుర్గా ఆధ్వర్యంలో పోషణ పక్వాడ పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ దుర్గా మాట్లాడుతూ గర్భిణీలు పోషకాహారం తీసుకుంటే పండంటి బిడ్డకు జన్మిస్తారని ప్రతి రోజు బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు పిల్లల తల్లులకు ఇచ్చిన గ్రోత్ కార్డులలో బరువు సూచించిన విధంగా ఉండాలని ప్రతి నెల పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి తీసుకువచ్చి పిల్లల బరువులు ఎత్తులు తనిఖీ చేయించి వారు ఎత్తు బరువు పెరిగేలా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ టీం, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు,తల్లులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

**-వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన**

**-ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్**

*చిన్నగూడూరు,ఏప్రిల్17,ప్రభాతవార్త:*



రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. గురువారం మండలంలోని విస్సంపల్లి, చిన్నగూడూరు గ్రామాల్లో సహకార సొసైటిల ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దనే ఉద్దేశ్యంతో త్వరితగతిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామన్నారు. సన్నరకం ధాన్యంకు క్వింటాల్‌కు రూ.500బోనస్ కూడా అదనంగా అందిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని, సామాజిక మాద్యమాల ద్వారా ప్రతి కార్యకర్త ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి, తహాశీల్దారు మహబూబ్‌అలీ, మండల అభివృద్ధి అధికారి రామారావు, సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, మాజీ జెడ్పిటిసి సునీతమురళీధర్‌రెడ్డి అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ మత విద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయం చేస్తున్నారు

**కాంగ్రెస్ పార్టీ మండల యువజన కాంగ్రెస్**

**ఉపాధ్యక్షులు ఓరుగంటి శ్రీకాంత్**

*నర్సింహుల పేట ప్రభాతవార్త*

బిజెపి ప్రభుత్వం కేవలం రాజకీయ లబ్ధి కోసం మత విద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నర్సింహులపేట మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఓరుగంటి శ్రీకాంత్ రజక అన్నారు గురువారం విలేకరుల సమావేశం డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి సూచనల మేరకు నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియాగాంధీ రాహుల్ గాంధీ పై కేంద్ర కక్ష సాధింపు చర్యలకు నిరసనగా హైదరాబాదులోని ఈడీ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన ధర్నాలు పాల్గొని అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ దేశంలో ఎన్నికలు వచ్చిన ప్రతిసారి మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తున్నారని రాహుల్ గాంధీ గత పది సంవత్సరాల నుండి అధికారం




ఉన్నా లేకపోయినా దేశాన్ని ఐక్యం చేయాలని కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి కృషి చేసిన మహానాయకుడు అని రాజకీయ కక్ష చర్యలో భాగంగా రాహుల్ గాంధీ సోనియా గాంధీ పై కేసు నమోదు చేయడం సరికాదని బిజెపి ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా కాంగ్రెస్ పార్టీ భయపడేది లేదని ఆయన అన్నారు.

# మండల సమాఖ్య పాలకవర్గ ఎన్నిక అధ్యక్షురాలిగా భీమగాని మయూరి

**గూడూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

గూడూరు ఉదయశ్రీ మండల సమాఖ్య పాలకవర్గ ఎన్నిక గురువారం జరిగింది. ఈమేరకు పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో ఉన్న ఐకెపి కార్యాలయ ప్రాంగణంలో జిల్లా ఎస్ఆర్పి రజిత ఆధ్వర్యంలో ఈ ఎన్నిక ప్రక్రియ కొనసాగింది. మండలంలో మొత్తం 68 గ్రామైక్యసంఘాలు ఉండగా ఈ ఎన్నికల ప్రక్రియకు 56 గ్రామైక్య సంఘాల అధ్యక్షులు హాజరు కాగా నూతన బైలా ప్రకారం పాలకవర్గ ఎన్నిక నిర్వహించారు. బైలాలో నిర్ధేశించిన ప్రకారం మండల సమాఖ్య పరిధిలో పని చేస్తున్న ఎనిమిది మంది సిసిల పరిధిలో కొనసాగుతున్న 68 గ్రామైక్య సంఘాలను 12 సెక్టార్లుగా విభజించి వాటి నుండి 12 మందిని ఇసి మెంబర్లుగా ఎంపిక చేసారు. వీరిలో అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారిని చీటీల పద్దతిలో ఎంపిక చేసారు. ప్రతి సంవత్సరం నలుగురు సభ్యుల ప్రాతిపదికన మూడేళ్ల పాటు పాలకవర్గ పదవీకాలం ఉండే విధంగా ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షురాలిగా మండలంలోని అయోధ్యాపురం గ్రామానికి చెందిన భీమగాని మయూరి (మాజీ ఎంపిటీసి సభ్యురాలు) రెండేళ్ల పదవీకాలనాకి గాను, కార్యదర్శిగా గోవిందాపురం గ్రామానికి చెందిన మూడు విజయ, కోషాధికారిగా గూడూరు ఎస్సీ కాలనీకి చెందిన పొలెపాక ప్రియాంకలు మూడేళ్ల పదవీకాలానికి ఎంపికైనట్లు అధికారులు ప్రకటించారు. అదేవిధంగా మిగతా పాలకవర్గ సభ్యులుగా మచ్చర్లకు చెందిన చెరుకు స్వరూప, గుగులోతు మమత, నాయకపల్లికి చెందిన అంగోతు స్వాతి, గుండెంగకు చెందిన చీకటి విజయ, బొద్దుగొండకు చెందిన ఎస్కె హసీనా, భూపతిపేటకు చెందిన మొగలగాని దేవేంద్ర, బొడ్డు ఉమ, అయోధ్యాపురం గ్రామానికి చెందిన ధరంసోతు సునీత, గూడూరుకు చెందిన మోకాళ్ల ఎర్రమ్మలు ఎన్నికయ్యారు. గతంలో గ్రామైక్య సంఘాలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు మండల సమాఖ్య పాలకవర్గాన్ని ఐదేళ్ల పదవీకాలం కొరకు ఎన్నుకునేవారు. కాగా ఈసారి కొత్త పద్దతిలో ఎన్నిక విధానం అమలు చేయడంతో ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్న విఓల అధ్యక్షులు తొలుత కొంత అయోమయానికి గురయ్యారు. ఎస్ఆర్పితో పాటు సమాఖ్య అధికారులు కొత్త బైలా విధానాన్ని వివరించి చెప్పడంతో ఎట్టకేలకు వారు ఎన్నికల ప్రక్రియకు సహకరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం రవీందర్ పాల్గొన్నారు. ఎన్నిక ప్రక్రియ అనంతరం నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు.



# గూడూరులో కార్క్‌బాల్ క్రికెట్ టోర్నీ

**గూడూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

గూడూరులో ఈనెల 23 నుండి ధనరాజ్ స్మారక జిల్లా స్థాయి కార్క్‌బాల్ క్రికెట్ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మేనేజ్‌మెంట్ కమిటీ కన్వీనర్, మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ తెలిపారు. ఈమేరకు



గురువారం ఈ క్రీడోత్సవాలు వాల్‌పోస్టర్లను గూడూరులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్‌నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్, వరంగల్, ములుగు జిల్లాల స్థాయిలో ఈ కార్క్‌బాల్ క్రికెట్ క్రీడోత్సవాలు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు పోటీల్లో పాల్గొనేందుకు తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. విజేతలకు ప్రథమ బహుమతిగా ట్రోఫీతో పాటు రూ.30116లు, ద్వితీయ బహుమతిగా ట్రోఫితో పాటు రూ.20116లు, తృతీయ బహుమతిగా ట్రోఫితో పాటు రూ.10116లు అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రతి మ్యాచ్‌కు 'మ్యాన్‌ఆఫ్‌దిమ్యాచ్' బహుమతి అందజేయడం జరుగుతుందన్నారు. క్రీడాకారుల పేర్ల నమోదుకు ఈనెల 21న చివరి తేదీగా నిర్ణయించడం జరిగిందని అదే రోజున మ్యాచ్‌ల డ్రా కూడా తీయడం జరుగుతుందని తెలిపారు. పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు రంజిత్, రాకేష్, నరేష్, మధు, నందు, కరుణాకర్ పాల్గొన్నారు.

# పోలీసు అధికారులకు అవార్డులు

**గూడూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**


మహబూబాబాద్‌రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన ఒక హత్య కేసును త్వరితగతిన ఛేధించడంలో విజయం సాధించిన పోలీస్‌అధికారుల బృందాన్ని ఎస్పీ రాంనాథ్‌కేకన్ అభినందిస్తూ వారికి గురువారం అవార్డులు ప్రధానం చేసారు. నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన పోలీసు అధికారుల బృందంలో ఉన్న గూడూరు సిఐ సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డిలు కూడా ఎస్పీ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.



# మృతుడి కుటుంబానికి పరామర్శ

**కేసముద్రం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

కేసముద్రం పట్టణానికి చెందిన సామల వీరభధ్రం ఇటీవల మృతి



చెందగా ఆయన కుటుంబ సభ్యులను సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి సామల నరసయ్యతో పాటు వనపర్తి లలిత, రాజానాయక్, వెంకటమ్మ, సౌజన్య, సంగీత, సదానందం, మదన్, ధనమ్మ, ప్రవీణ్, మహేష్, మల్లేష్, పుష్ప, ప్రతిభ, నితిన్, కృష్ణ, రాము పాల్గొన్నారు.

# మహిళా కళాశాలలో పూర్వవిద్యార్థుల సంబరాలు

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**

వరంగల్ బిడ్డగా ఒక మహిళా లోక్ సభ సభ్యురాలుగా గర్వపడుతున్నానని, మహిళా కళాశాల అభివృద్ధికి కృషిచేస్తానని డా.కడియం కావ్య వరంగల్ లోక్ సభ సభ్యురాలు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాలలో విజయం సాధిస్తున్నరని కాకతీయ విశావిద్యాలయం పాలక మండలి సభ్యురాలు డా.కే.అనితరెడ్డి తెలిపారు. మహిళా కళాశాలలో 9కోర్సులు కొనసాగుతున్నయి. కళాశాలలో ఇప్పటి వరకు 3,115 మంది విద్యార్థులు చదువు పూర్తి చేసి, వివిధ రంగాలలో స్టిర పడ్డారని కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.మధుశ్రీ పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కే. రాజేందర్ విశ్రాంత ఆచార్యులు ఆచార్య కే.రాజిరెడ్డి, ఆచార్య డి సక్రియ, ఆచార్య ఎం. సత్యవతి, కళాశాల అధ్యాపకులు డా.కే.భాగ్య లక్ష్మి, డా.కే.లలిత కుమారి, డా.కే.కవిత, డా.ఏ.రవిందర్, డా.కుమారస్వామి, డా.కే. రామ్మోహన్, డా.కే.కవిత, కే.సంధ్యరాణి, డా.వి.నాగ రాజు డా. టీ. అన్నపూర్ణ, డా.డి.సుజాత, డా.పి.రాజేందర్, డా.రాజేంద్ర ప్రసాద్, డా.రజని కుమార్, సురేష్ అధ్యాపకేతర సిబ్బది పెద్ద సంఖ్యలో విద్యార్థినిలు పాల్గొన్నారు.






# పాఠ్యాంశాల్లో అంబేద్కర్ జీవిత చరిత్రను చేర్చాలి

**ప్రభాత వార్త ఏల్కతుర్తి**

మండల కేంద్రంలో దళిత బహుజన నాయకులు అంబేద్కర్ మేధావులు ఈ సందర్భంగా మాట్లాడారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన హనుమకొండ జిల్లా అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు సాతూరి రాజమోళి



మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత అని ఆయన ఒక తత్వవేత్త ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి పాఠ్యపుస్తకాలలో జీవిత చరిత్రను చేర్చాలని దానితో పాటు కరెన్సీ పై ఆయన ప్రతిమను ముంద్రిన్చాలని ప్రభుత్వనికి మీడియా ద్వారా కోరారు. బహుజన నాయకులు అంబేద్కర్ ఆశాయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆయన రాసిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ చదివి సన్మార్గాన్ని ఎంచుకొని నడవాలని ఆయన రాజ్యాంగంలో రాసిన ఆకాంక్షను ప్రతి ఒక్క బహుజనులు తెలుసుకోవాలని పాటుపడాలని ఈ సంధర్భంగా అన్నారు

# రజితోత్సవ సభను విజయవంతం చేయండి

**భీమదేవరపల్లి ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**

టిఆర్ఎస్ రజితోత్సవ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ పిలుపునిచ్చారు. బుధవారం రోజున ప్రభాతవార్తతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ



పార్టీగా ఏర్పడి ఉద్యమ పోరాట పటిమతో తెలంగాణ రాష్ట్ర సాధన చేసి సాధించి రాజకీయ పార్టీగా ఎదిగి పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి సాధించి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని రెండో స్థానంలో నిలబెట్టిన కెసిఆర్ పాలన కుప్రపంచ దేశాలు నివ్వర పోయాయని గుర్తు చేశారు. ప్రపంచంలోనే ఎక్కడ ప్రవేశపెట్టని అమలు చేయని పథకాలైన రైతు భరోసా, రైతు బీమా ప్రవేశపెట్టి, వృద్ధాప్య పెన్షన్ల పెంచి వృద్ధులకు తెలంగాణ రాష్ట్రంలోనే కేసీఆర్ పెద్ద కొడుకుగా దీవెనలు అందుకున్నారు. ఎలుకతుర్తి లో జరిగే రజితోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు

# రోహిణి హాస్పిటల్ లో అగ్నిమాపక రక్షణ అవగాహన సదస్సు

**ఏప్రిల్ 17, ప్రభాతవార్త సుబేదారి :**

అగ్నిమాపక వారోవ్సాలలో భాగంగా మూడోవ రోజు 17042025 గురువారం అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో రోహిణి హాస్పిటల్ నందు అగ్నిమాపక రక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా అగ్నిప్రమాదం జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన మెలకువలు గురించి అగ్నిమాపక అధికారి ఎల్. దయాకర్ రోహిణి హాస్పిటల్ సిబ్బందికి వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజ్మెంట్ మధుసూదన్ రెడ్డి, అగ్నిమాపక అధికారి ఎల్. దయాకర్, హాస్పిటల్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**- అర్హులైన ఇళ్ల లబ్ధిదారులను గుర్తించాలి**

**- ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రభుత్వ పథకాల అమలు చేయడంలో వివిధ శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. గురువారం జిల్లాలోని ఆర్డీఓ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువవికాసం పథకం, తాగునీటి సరఫరా, ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ, పింఛన్లు, కుక్క కాటు నివారణ, తదితర అంశాలపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓలు, మండల ప్రత్యేక అధికారులు, మునిసిపల్ కమిషనర్ లు, ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని, గత జనవరి 26న ఎంపిక చేసిన మోడల్ గ్రామాల్లో ఈ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లా లోని అన్ని మండలాలలో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందని, అలాగే ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వం కేటాయించిన 3500 ఇళ్ల కోసం అర్హత కలిగిన వారినే ఎంపిక చేయాలని, జిల్లాలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, పారదర్శకంగా వ్యవహరించాలని తేల్చి చెప్పారు. మండల స్థాయిలో, పురపాలికల్లో ఇందిరమ్మ కమిటీల/వార్డు కమిటీల ద్వారా ఈనెల18 నుంచి 21వరకు ఎంపీడీవోలకు చేరే దరఖాస్తుల జాబితా ప్రకారంగా లబ్ధిదారులను గుర్తించాలని, 22వ తేదీ నుంచి గుర్తించిన లబ్ధిదారుల ఇంటికి వెళ్లి, ప్రస్తుతం వారు ఉంటున్న ఇంటిని, పైకప్పును పరిశీలించిన తర్వాతే ప్రభుత్వ నిబంధనలను అనుసరిస్తూ క్షేత్రస్థాయిలో సర్వే చేసి, అర్హులను ఎంపిక చేయాలని సూచించారు. మే 2న గ్రామపంచాయతీ కార్యాలయాల్లో అర్హుల జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. మే 3 నుంచి 5 వరకు సర్వే చేసిన లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని, ఆతదుపరి అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ మేరకు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు.

**- రాజీవ్ యువవికాసం పథకంకింద మండల స్థాయిలో బ్యాంకర్‌లతో సమావేశాలు నిర్వహించాలి..:**

తెలంగాణ రాష్ట్రంలోని యువతకు స్వయంఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం రాజీవ్ యువవికాసం పథకాన్ని ప్రారంభించింది. దీని ద్వారా రాష్ట్రంలో ఎస్సీ/ఎస్టీ/బీసీ/మైనారిటీ వర్గాలకు చెందిన యువతీయువకులకు స్వయంఉపాధి అవకాశాలు కల్పన కింద ఒక్కొక్కరికి రూ.50,000 నుంచి రూ.3లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తోందని పేర్కొన్నారు. ఒక్కో యూనిట్‌కు గాను రాష్ట్ర ప్రభుత్వం 60నుంచి 100శాతం వరకు సబ్సిడీ ఇస్తుండగా, అభ్యర్థి భరించాల్సిన మిగిలిన మొత్తాన్ని కూడా బ్యాంకు నుంచి రుణంగా అందిస్తుండటం విశేషమన్నారు. యూనిట్‌ల ఏర్పాటుకు రూ.50,000ల వరకు 100శాతం సబ్సిడీ, రూ.50,001 నుంచి రూ.1లక్ష వరకు 90శాతం సబ్సిడీతో 10శాతం బ్యాంకు రుణం, రూ.1,00,001 నుంచి రూ.2,లక్షలవరకు 80శాతం సబ్సిడీతో 20శాతం బ్యాంకు రుణం, రూ.2,00,001 నుంచి రూ.4లక్షలవరకు 70శాతం సబ్సిడీతో 30శాతం బ్యాంకు రుణం, వల్నరబుల్ గ్రూప్స్‌కు రూ.లక్ష వరకు 90శాతం సబ్సిడీతో 10శాతం (ఈఎంఎఫ్) బ్యాంకు రుణం, మైనర్ ఇరిగేషన్ కు 100శాతం సబ్సిడీ అందించనుందని తెలిపారు. దరఖాస్తుదారులు తెలంగాణ రాష్ట్రానికి చెందిన, ఆయా గ్రామాల్లో ఉంటున్న శాశ్వత నివాసి అయి ఉండాలన్నారు. కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో ఏడాదికి రూ.1.5లక్షల లోపు, పట్టణ ప్రాంతాల్లో రూ.2లక్షల లోపు ఉన్నవారు మాత్రమే అర్హులన్నారు. ఒక కుటుంబం నుంచి ఒక్కరికి మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. గతంలో కార్పొరేషన్ రాయితీ రుణం తీసుకుని ఉంటే, ఐదేళ్ల కాలం వరకు మరోసారి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండదన్నారు. ఐదేళ్ల కాలపరిమితి దాటిన తర్వాత దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వ్యవసాయ రంగాలకు వయసు 21 నుంచి 60ఏళ్ల మధ్య ఉండాలని, అలాగే



వ్యవసాయేతర రంగాలకు సంబంధించిన వారు 21 నుంచి 55ఏళ్ల మధ్య ఉండాలని సూచించారు. మండల స్థాయిలో ఎంపిడిఓలు బ్యాంకర్ లతో సమావేశాలు నిర్వహించి, పథకం వివరాలను, ప్రభుత్వ నియమాలను క్షుణ్ణంగా వివరించాలని ఆదేశించారు. గ్రామాల వారీగా దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా విభజించుకోవాలన్నారు. దరఖాస్తుదారులు ఇది వరకు ఏమైనా రుణాలు పొంది ఉన్నారా? సిబిల్ స్కోర్ ఖచ్చితంగా ఉండాలని, ఆ స్కోర్ ఎంత ఉంది? వంటి వివరాలను నిశితంగా పరిశీలించాలన్నారు. ఈ పథకానికి 24వ తేదీ వరకు గడువు ఉందని, ఆసక్తి గలవారు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అలాగే ఎంపిడిఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సహాయ కేంద్రంలో/పురపాలికల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాల్లో సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించాలని స్పష్టం చేశారు.

**- తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి..:**

తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, జిల్లాలో తాగునీటి వనరులు మెండుగా ఉన్నాయని, ఎక్కడైనా తాగునీటి వనరులు లేని గ్రామాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. మండల, గ్రామ స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహించాలని, ఏడు రిజిస్టర్ లను ప్రతిరోజూ తనిఖీ చేయాలని, వేసవి కార్యాచరణ ప్రణాళికను సక్రమంగా అమలుపరచాలని, ఎక్కడా కూడా ఎటువంటి సమస్యలకు ఆస్కారం ఇవ్వకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**- 25శాతం రాయితీని సద్వినియోగించుకోవాలి..:**

జిల్లాలో లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) కింద వచ్చిన దరఖాస్తుదారుల భూముల పరిశీలనను వేగంగా చేపట్టాలని, అభ్యంతరాలు లేని వాటికి త్వరితగతిన ప్రొసీడింగ్స్ జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ రాయితీని వినియోగించుకునేలా దరఖాస్తుదారులకు చరవాణి ద్వారా మరోసారి అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు రాయితీ గడువును పెంచినందున దరఖాస్తుదారులు ఎల్ఆర్ఎస్ కింద రుసుములు చెల్లించి, భూముల క్రమబద్ధీకరణ చేసుకోవాలని కోరారు. ఈ మేరకు రుసుము చెల్లించిన వారికి ప్రభుత్వం 25 శాతం రాయితీని వర్తింపజేస్తోందని, ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులు వినియోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు.

**- వీధి కుక్కల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..:**

వీధికుక్కల పట్ల ప్రజలు ఎంతో జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా ఒంటరిగా చిన్నారులను బయటకు పంపకూడదని, దారి వెంట వెళ్లే వారు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. కుక్కకాటు నుంచి స్వీయ రక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు కుక్క కరిస్తే వెంటనే సమీపంలోని ఆసుపత్రికి వెళ్లి రేబిస్ వ్యాధి నిరోధక టీకా వేయించుకోవాలని విద్యార్థులకు, ప్రజలకు తెలపాలన్నారు. కుక్కల బారిన పడకుండా రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, చేయకూడని పనులపై విద్యా శాఖ రిసోర్స్ పర్సన్లకు, ఎంపీఓలకు, స్వయం సహాయక సంఘాలకు, పంచాయతీ కార్యదర్శులకు, మున్సిపాలిటీలలో టీఎంసీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. వీధి కుక్కల బెడదను దృష్టిలో ఉంచుకొని చికెన్, మటన్ షాపులు, ఫంక్షన్ హాల్ ల నుంచి వచ్చే వ్యర్థాలను బయట వేయకుండా ఏజెన్సీ నిర్వాహకులు, జంతు ప్రేమికులు తీసుకుపోయేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, మునిసిపల్ కమిషనర్ లు వెంకటేశ్వర్లు, రవీందర్, డీపీఓ స్వరూప, డిప్యూటీ సీఈఓ సరిత, ఎల్డీఎం శ్రీధర్, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ మాధవీ లత, గృహ నిర్మాణ శాఖ పీడీ మాతృ నాయక్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బైండోవర్ ఉల్లంఘించిన మహిళకు భారీ జరిమానా

నర్సంపేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటుసారా నియంత్రణకై ఎక్సైజ్ అధికారులు నిరంతరం దాడులు నిర్వహించడం జరుగుతుంది. ఈ దాడులలో భాగంగా నర్సంపేట మండలం మహేశ్వర గ్రామానికి చెందిన జరుపుల రమ నాటు సారా విక్రయిస్తూ అధికారులకు పట్టుబడగా నర్సంపేట తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేయడం జరిగింది. అయినప్పటికి ఆమె బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించి తిరిగి నాటు సారాను విక్రయిస్తూ అధికారులకు పట్టుబడగా ఆమెను ఎక్సైజ్ అధికారులు అరెస్టు చేసి నర్సంపేట తహసీల్దార్ రాజేష్ ఎదుట హాజరుపరచగా బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను జరుపుల రమకు 50వేల జరిమానా విధించగా ఆమె చలానా రూపంలో చెల్లించడం జరిగింది. బైండోవర్ ఉల్లంఘించిన నేరాలకు పాల్పడితే ఆరు నెలలు వరకు జైలు శిక్ష విధించడం జరుగుతుందని తహసీల్దార్ రాజేష్ హెచ్చరించారు. ఈ దాడులలో ఎక్సైజ్ సీఐ నరేష్‌రెడ్డి, ఎస్ఐ శార్వాణి, సిబ్బంది పాల్గొన్నారు.



## పోలీసులపై నమ్మకాన్ని పెంచేలా విధులు నిర్వహించాలి

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:

పోలీసులపై నమ్మకాన్ని పెంచేలా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ పోలీసులకు సూచించారు. గురువారం జిల్లా పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ఇతర రాష్ట్రాల నుండి నకిలీ సీడ్స్ జిల్లాలోకి రావడం గాని, జిల్లా నుండి రవాణా జరుగకుండా పూర్తిగా నియంత్రించాలని, అందుకు సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని అవసరమైతే పీడియాక్టు నమోదు చేయాలన్నారు. ఆరుగాలం కష్టించి పంట పండించే రైతన్న నకిలీ సీడ్స్‌తో నష్టపోకుండా చూడాలన్నారు. నకిలీ సీడ్స్‌పై ప్రజలను చైతన్యం చేయాలన్నారు. స్టేషన్‌కు వచ్చే పిర్యాదుపై చట్టప్రకారం చర్యలు చేపట్టాలని, ఆయా కేసుల్లో నిందితులకు పడే శిక్షలశాతం మరింత పెరిగేలా ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. ట్రయల్స్ సమయంలో టెక్నాలజి వినియోగం, పోలీస్ మానిటరింగ్ చయాలన్నారు. రైటర్స్, సిసిటిఎన్ఎస్, రిసెప్షన్, సడివోస్‌కు వర్టికల్ వారిగా నైపుణ్య శిక్షణ ఇవ్వాలన్నారు. ఆర్గనైజ్డ్ క్రైమ్స్, ప్రాపర్టీ




నేరాలు జరుగకుండా ముందస్తు సమాచారంతో నియంత్రించాలని, రాత్రి గస్తీని మరింత పెంచాలన్నారు. రోడ్డు ప్రమాధాలు జరిగే హాట్‌స్పాట్స్‌ను గుర్తించి ఆయా ప్రాంతాల్లో తగిన మార్పులు, చేర్పులు చేయాలన్నారు. రోజు ఎక్కువమొత్తంలో తనికీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయాలన్నారు. జాతీయ రహదారి జంక్షన్స్ వద్ద, గ్రామం, మున్సిపాలిటిలో సీసీకెమెరాలు ఉండేలా చూడాలన్నారు. అన్ని కెమెరాలు కమాండ్ కంట్రోల్‌రూంకు అనుసందానించి పర్యవేక్షించాలన్నారు. అధికారులు తమ పరిధిలో శాంతిభద్రతలు ఎప్పటికప్పుడు పరిరక్షించుకోవాలని హత్య కేసుల్లో రౌడీషీట్‌లు ఓపెన్ చేయాలన్నారు. మహిళలపై జరిగే నేరాలపై వెంటనే స్పందించాలన్నారు. బెట్టింగ్ వ్యసనం వైపు యువత వెళ్లవద్దని, బెట్టింగ్ ఆడినా, ఆడించినా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ప్రొత్సహకాలు అందించారు. ఈ సమావేశంలో డిఎస్పి తిరుపతిరావు, తొర్రూరు డిఎస్పి కృష్ణకిషోర్, డిసిఆర్‌బి డిఎస్పి గంద్రాతి మోహన్, సైబర్‌క్రైమ్ డిఎస్పి శ్రీనివాసరావు, ఎస్.బి డిసిఆర్‌బి ఐటి సెల్ ఇన్‌స్పెక్టర్లు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల సీఐలు, ఎస్సైలు, ట్రైనీ ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలి

నల్లబెల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

ఈ నెల 21న హైదరాబాద్ మహానగరంలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించే ఉద్యమకారుల ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ గుబరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ప్లీనరి సమావేశానికి సంబంధించిన గోడపత్రికను ఆ సంఘం మండల అధ్యక్షుడు తంగెళ్ల భాస్కర్ అధ్యక్షతన ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ గుబరాజు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమించిన ఉద్యమకారులకు గుర్తింపు కరువై పాలకులు చిన్నచూపు చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ ఏర్పాటు కోసం ఉద్యమించిన ఉద్యమకారులకు 250 గజాల స్థలం డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు, ప్రతినెల



20 వేల పెన్షన్ ఆరోగ్య బీమాతో పాటు అనేక సౌకర్యాలు కల్పిస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విస్మరించడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న సందర్భంలో ఉద్యమించిన సుమారు 1200మ ంది అమరులైన వారి కుటుంబాలకు ప్రభుత్వం నుండి ఒరిగిందేమి లేదని ఆయన దుయ్యబట్టారు. నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు ఆదరణ కరువైందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆర్థికపరంగా నష్టపోయిన ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ హక్కుల సాధన కోసం సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 21న హైదరాబాద్ నగరంలోని సీతాఫల్ మండి సికింద్రాబాద్ ప్రాంతంలో జరిగే ఉద్యమకారుల ప్లీనరి సమావేశా నికి, ఉద్యమకారులతో పాటు మేధావులు, యువత రాజకీయాలకు అతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, మండల కోశాధికారి ఒడెల రవి, స్థానిక నాయకులు గోనె నరహరి, కొత్తగట్టు ప్రభాకర్, పల్లికొండ రవి, తంగెళ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో భూ భారతి అవగాహన సదస్సు

కాటారం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి అవగాహన సదస్సును రేపు శనివారం నిర్వహించినట్లు కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి-న్యూ ఆర్ఓఆర్ 2025 చట్టం అవగాహన సదస్సును నిర్వహించడం జరుగుతుందని అ న్నారు, కావున ఇట్టి కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, రైతులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## దేవరాంపల్లిలో త్రాగునీటి కోసం తండ్లాట..!

-ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు

-మద్దతు తెలిపిన బిజెపి నాయకులు

కాటారం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



త్రాగునీటి కోసం ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో గురువారం చోటుచేసుకుంది. కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గల దేవరాంపల్లి తెనుగువాడకు సంబంధించిన మహిళలు త్రాగునీరందడం లేదని ఖాళీ బిందెలతో రోడ్డెక్కారు. దీంతో సమాచారం అందుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి, బిజెపి కాటారం మండల అధ్యక్షులు పాగే రంజిత్ కుమార్‌లు తమ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలతో కలిసి వారికి మద్దతుగా నిలిచి నిరసించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజా సమస్యలను పట్టించుకోకుండా స్వతం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా ఉన్న మంత్రి రాష్ట్రాన్ని ఏవిధంగా అభివృద్ధి చేస్తారని నారాయణ రెడ్డి ప్రశ్నించారు. ఇప్పటికైన ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటూ పేద ప్రజలకు త్రాగునీటి కష్టాలను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు బండం మల్లారెడ్డి, బొమ్మన భాస్కర్ రెడ్డి, దుర్గం తిరుపతి, శ్రీశైలం యాదవ్, స్వామి యాదవ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మ కమిటీ చైర్మన్‌గా నల్లు సుధాకర్‌రెడ్డి

కురవి,ఏప్రిల్17,ప్రభాతవార్త:




ఆత్మకమిటీ చైర్మన్‌గా సిపిఐ పార్టీకి చెందిన నల్లు సుధాకర్‌రెడ్డిని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ గురువారం నియమించారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను నూతన ఆవిష్కరణలను రైతులకు అందజేయడానికి ఆత్మ ద్వారా కృషిచేయాలన్నారు. సిపిఐ గత రెండు దఫాలుగా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సహకరించినందున గురువారం మండలంలోని అయ్యగారిపల్లిలో జరిగిన భూభారతి సమావేశంలో ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ నల్లు సుధాకర్‌రెడ్డిని ఆత్మ కమిటీ చైర్మన్‌గా నియమించి సన్మానించారు. ఈ సందర్భంగా నల్లు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా వారి గౌరవాన్ని పెంపొందింప విధంగా, నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వానికి వన్నె తెచ్చే విధంగా అనేక కార్యక్రమాలు నిర్వహించి రైతు సోదరులకు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వడ్డీ లేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

చెన్నారావుపేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అందించే వడ్డీ లేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఏపిఎం ముక్కెర ఈశ్వర్ అన్నారు. స్థానిక పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఆశాజ్యోతి మండల సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షురాలు హైమ అధ్యక్షతన గురువారం మహిళా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశారు. మహిళలకు ఆర్థిక చేయూత ఇవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన వడ్డీ లేని రుణాల పట్ల వారు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ రుణాలు ఎలా పొందడం, వాటిని ఎలా వినియోగించుకోవాలో ఏపిఎం వివరించారు. గ్రామ సంఘాల్లోనే వీటి కోసం సభ్యులంతా తీర్మానాలు చేయాలన్నారు. అలాగే రాజీవ్ యువ వికాసం ద్వారా ముందుకు వచ్చిన మహిళల కోసం విధి విధానాలను వివరించి వారికి అవగాహన కల్పించారు. సిసిలు మంజుల, శ్రీలత, చాణిక్యం, ఎంఎస్ఏ రజిత, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## దొంతికి మంత్రి పదవి రావాలని మేడారంలో మొక్కులు

నర్సంపేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు దక్కాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడారం సమ్మక్క, సారలమ్మలకు మొక్కులు చెల్లించుకుం టున్నారు. గురువారం నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి ఆధ్వర్యంలో మేడారం సమ్మక్క, సారలమ్మ అమ్మ వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి గౌరవ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంత్రి పదవి రావాలని పూజలు నిర్వహించారు. పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, దుగ్గొండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్‌రెడ్డి, నర్సంపేట కాంగ్రెస్ పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు పంబి వంశీ, నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

దుగ్గొండి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయిస్తే ఆరోగ్యవంతంగా ఉంటారని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం ఆశాలకు టీకాలపై గురువారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో చిన్నపిల్లలు తప్పిపోకుండా టీకాలు తప్పకుండా వేయించాలన్నారు. గర్భిణీస్త్రీలను గుర్తించి టీటీ ఇంజెక్షన్ వేయించాలన్నారు. వ్యాధినిరోధక టీకాలు పిల్లలకు వేయిస్తే దనుర్వాతం, కోరింతదగ్గు, క్షయవ్యాధి, అమ్మతల్లి లాంటి వ్యాధులు రావన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వేసవిలో ప్రజలకు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చేయాలన్నారు. 21 నుండి 28వ వరకు ప్రత్యేక టీకాల కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉపకేంద్రం, అంగన్‌వాడి కేంద్రం, గ్రామ పంచాయతీలో చిన్నపిల్లలకు టీకాలు వేయిస్తారన్నారు. ఉదయం 9గంటల నుండి 4గంటల వరకు ప్రత్యేక టీకాల కార్యక్రమం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో డా.రాకేష్, వనమాలు, భరత్‌కుమార్, సిహెచ్ఓ సలోమి, హెచ్ఈవో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, సూపర్‌వైజర్ సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, స్వప్న, ఏఎన్ఎంలు కత్తి సరస్వతి, రజిత, విజయలక్ష్మి, ప్రభావతి, ఆశాలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడిలో చక్కటి విద్య

తరిగొప్పుల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత అన్నారు. విద్యార్థులకు వార్షిక పరీక్షలు ముగిసినందున వచ్చే విద్యా సంవత్సరానికి గాను ముందస్తుగా బడిబాట కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలో నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు సర్కారు బడి పిలుస్తోంది అనే కార్యక్రమం పై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్య, ఉచిత పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం,మరియు ఉచిత యూనిఫామ్, రాగి జావ, క్రీడా పరికరాలు ప్రభుత్వం ఉచితంగా విద్యార్థులకు అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజుల, సునీత, సిఆర్పి మహాలక్ష్మి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు భానోత్ రవీందర్, జోసెఫ్ బేబీ, లక్ష్మీనారాయణ, అంగన్వాడి టీచర్ సంతోష పాల్గొన్నారు.

## సామాజికవేత్త మృతి బాదాకరం

**మెపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు దేవేందర్‌ముదిరాజ్**

*నల్లబెల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త*



సంఘ సంస్కర్త సామాజిక వేత్త కమ్యూనిస్టు ఉద్దండుగు గుండాల నర్సయ్య మృతి బాదాకరమని మెపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్‌ముదిరాజ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మెపా నాయకులు ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడంతో పాటు నర్సయ్య మృతికి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది మందికి ఆదర్శనీయుడైన ఏ వ్యక్తి అయినా సమాజంలో గుర్తించబడుతాడని ఆ వ్యక్తి చిరస్థాయిగా నిలిచిపోతాడని ఆ వ్యక్తుల్లో ఒకరైన మహానుభావుడు గుండాల నర్సయ్య అని వారు పేర్కొన్నారు. కమ్యూనిస్టు బావజాలంతో ఉద్యమాన్ని నడిపి అప్పటి మాజీ ఎమ్మెల్యే ఓంకార్ అణుచరునిగా అనేక ఉద్యమాలు చేసిన వ్యక్తిగా నర్సయ్యగ గుర్తించబడ్డాడన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు, సింగారపు రామకృష్ణ, దండు చిరంజీవి, బుల్లేటి వెంకన్న, గోనెల రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, ఉపాధ్యక్షులు పొలుదాసరి రాము, హన్మకొండ జిల్లా అధ్యక్షులు పులి సదానందం, జినుకల మణిదీప్,చొప్పరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

*నెక్కొండ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త*



ఈ నెల 27న ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుండి భారీగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని నెక్కొండ మండల అధ్యక్షులు సంగాని సూరయ్య అన్నారు. నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు నెక్కొండ మండలంలోని గొట్లకొండ, అజ్మీర మంగ్యాతండా, పిట్టకాలబోడ్, మహబూబ్‌నాయక్‌తండా, సాయిరెడ్డిపల్లి, పత్తిపాక గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, మాజీ ఎంపిపి జాటోతు రమేష్‌నాయక్, మాజీ జడ్పిటిసి సరోజహరికిషన్‌నాయక్, నాయకులు కొమ్ము రమేష్‌యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, మాజీ వైస్ ఎంపిపిలు దొనికెల సారంగపాణి, కర్పూరపు శ్రీనివాస్, మాజీ సొసైటి చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, బొల్లెబోయిన వీరస్వామి, ఈదునూరి యాకయ్య, ఈదునూరి వెంకన్న, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదానికి గురైన కారోబార్ మృతి

*రఘునాథపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలంలోని మేకలగట్టు గ్రామానికి చెందిన కారోబార్ వేల్పుల నాగరాజు మృతిచెందాడు. వివరాల ప్రకారం మేకలగట్టు గ్రామపంచాయితీలో మల్టీపర్పస్ వర్కర్ గా పనిచేస్తున్న నాగరాజు ఈ నెల 5వతేదీన గ్రామంలో వీధిలైట్లు అమర్చుతున్న క్రమంలో ప్రమాద వషాత్తు విద్యుత్ షాక్ తగిలి క్రిందపడగా హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందించారు. అతని ఆరోగ్య క్షీణించడంతో గురువారం మృతిచెందాడు. కాగా, మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్థులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రమాదవశాత్తు కంచె పామాయిల్ తోట దగ్ధం..

*నర్మెట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :*



నర్మెట మండలకేంద్రంలోని కంచె మచ్చుపాడు పామాయిల్ తోట ప్రమాదవశాత్తు నిప్పుఅంటుకుని దగ్ధమైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. మండలకేంద్రానికి చెందిన బండి నాగరాజు కంచె, మచ్చుపాడుకు గొల్లపల్లి కుమారస్వామి చెందిన ఫామ్ ఆయిల్ తోటను గుర్తు తెలియని వ్యక్తులు దుండగులు దగ్ధంచేయడంతో డ్రిప్ పైపులు సైతం అగ్గికి ఆహుతయ్యాయని దుండగులపై చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు. ఈసందర్భంగా అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకున్న జనగామ ఫైర్ సిబ్బంది కంచె మంటలు ఆర్పివేయడంతో ప్రమాదం తప్పింది. ఫైర్ సిబ్బంది కరుణాకర్ బాలకృష్ణ సంతోష్ కోటేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణే లక్ష్యం

**- ఎంపీడీవో అరవింద్ చౌదరి**

*నర్మెట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :*



పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాగితపు ప్లేట్లతో పాటు ప్లాస్టిక్ పదార్థాలను నిషేధించాలని ఎంపీడీవో అరవి చౌదరి అన్నారు కన్నబోయిన గూడెం గ్రామపంచాయతీ ఐకెపి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడారు గ్రామాలలో పట్టణాలలో నిర్వహించే ప్రతి చిన్న కార్యక్రమాలకు యూస్ అండ్ త్రో గ్లాసులు ప్లేట్స్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని కోరారు కాలుష్యం కాకముందే మనం మేల్కొనాలని అన్నారు ఈ స్టీల్ బ్యాంకు నుండి తక్కువ ధరలకే అద్దెకు స్టీల్ ప్లేట్లు గ్లాసులు గిన్నెలు లభిస్తున్నాయని వాటిని వినియోగించుకొని పర్యావరణ కాలుష్యాన్ని తగ్గాలి తగ్గించాలని అన్నారు స్వచ్ఛభారత్ హరిత గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు కార్యక్రమంలో కార్యదర్శులు గణేష్ అనిల్ రెడ్డి సిసి కుమార్ ఐకెపి సిబ్బంది కారోబార్ లు పిల్లి సిద్ధులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## భూ భారతి పై అవగాహన సదస్సు

*రఘునాథపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*

ఈనెల 19 శనివారం రోజున మండలకేంద్రంలోని రైతు వేదికలో భూ భారత్‌పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని తహసిల్దార్ ఎండీ.మోసిన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, ఆర్డిఓ హాజరవుతారని, మండలంలోని రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సూచించారు.



## మృతుడు మాజీవిలేకరి కుటుంబానికి ఆర్థికసహాయం

*గార్ల, ఏప్రిల్17 ప్రభాతవార్త:*



ఇటివల అనారోగ్యంతో మృతిచెందిన మాజీ విలేకరి యాకూబ్‌పాష కుటుంబానికి వడ్లమూడి దుర్గాప్రసాద్ యూత్ ఆద్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ జన్మదినం సందర్భంగా గురువారం యూత్ ఆద్వర్యంలో యాకూబ్ కుటుంబాన్ని సందర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా కుటుంబానికి కాంగ్రెస్‌పార్టి ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్ చేతుల మీదుగా 5000రూపాయలు ఆర్థిక సహాయం అందించి అధైర్యపడోద్దని, ధైర్యంగా ఉండాలని, తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపి మనోధైర్యం అందించారు. సభ్యులు షేక్ యాకూబ్‌పాష, బాబులాల్, ఉపేందర్‌రెడ్డి, అందనాల రాజీవ్, రామ్‌కుమార్, భాస్కర్, పారా శ్రీశైలం, నయీమ్, సర్వేశ్, పిల్లలమర్రి వీరస్వామి, శ్రీకాంత్, ఇల్లందు మార్కెట్ చైర్మన్ రాంబాబు, మాజీచైర్మన్ భూక్య నాగేశ్వరావు, మండారాము, రాంసింగ్, హథిరాంనాయక్, తదితరులున్నారు.

## డిగ్రీకళాశాలలో ఘనంగా ఫేర్‌వెల్‌డే వేడుకలు

*గార్ల, ఏప్రిల్17 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఫ్రెషర్స్‌డే, ఫేర్‌వెల్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక డిగ్రీ కళాశాలలో కొత్తగా డిగ్రీ కోర్స్‌లో ప్రవేశం పొందిన, డిగ్రీ తృతీయ సంవత్సరం పూర్తి చేసుకొని వెళ్ళిపోతున్న విద్యార్థులకు ఫ్రెషర్స్‌డే, ఫేర్‌వెల్‌డే నిర్వహించిన కార్యక్రమాలలో విద్యార్థులు తమ కళాశాలలో అనుభవాలను పంచుకొని, సాంస్కృతి కార్యక్రమాలతో అలరించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు మాట్లాడుతు క్రమశిక్షణను అలవర్చుకొని రెగ్యులర్‌గా కళాశాలకు హజరై అద్యాపకులు బోధించే విద్యను నేర్చుకొని కష్టపడి చదివి ఉన్నతచదువులు పూర్తిచేయాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో కళాశాల అద్యాపకులు టి. నాగూర్, డాక్టర్ ఎం. రామ మోహన్‌రావు, డాక్టర్ జి. సుందరయ్య, ఎ. రాజేష్, కే. శ్రీనివాస్, ఎం. వీరన్న, అద్యాపకేతర సిబ్బంది హరికృష్ణ, విద్యార్థులు, తదితరులున్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురై పాడిగేదే మృతి

*గార్ల, ఏప్రిల్17 ప్రభాతవార్త:*



ప్రమాదవ శాత్తు విద్యుద్ఘాతానికి గురై పాడిగేదే మృతి చెందిన సంఘటన మండలంలో గురువారం జరిగింది. స్థానికులు, బాధితయ జమాని తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి పూమ్యతండా గ్రామానికి చెందిన ఊరుకొండ వెంకన్న పాడిగేదేలను ఆధారంగా చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటు జీవనం సాగిస్తున్నాడని, రోజులాగే మేతకోసం వెళ్ళిగా కొండలమ్మ గుడి సమీపంలో మేతను మేస్తున్న క్రమంలో వ్యవసాయ భూమిలో ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందినట్లు తెలిపారు. మృతిచెందిన పాడిగేదే సుమారు 60వేల రూపాయలు విలువ చేస్తుందని, గేదేలను ఆధారంగా చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నానని, ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బాధితుడు వెంకన్న కోరారు.

## కే యూ మహిళా కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కడియం కావ్య

*ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం ఏప్రిల్ 17 :*

స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో కాకతీయ యూనివర్శిటీ మహిళా కళాశాల ( పీజీ ) పూర్వ విద్యార్థుల సమావేశ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్యకి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ





ఓరుగల్లుకు మణిహారంగా పేరుపొందిన కాకతీయ విశ్వవిద్యాలయం ఖ్యాతిని మరింత పెంచాలని విద్యార్థులు చదువుల్లో రాణించాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను, ఉపాధ్యాయుల ఆంక్షాంక్షలను నెరవేర్చాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తుందని ఎంపీ తెలిపారు. విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సదుపాయాలను వినియోగించుకుని ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని తమ ఉజ్వల భవిష్యత్తును చేరుకోవాలని ఆకాంక్షించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ఆశించిన పే బ్యాక్ టు సొసైటీ ఆశయ సాధనలో ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. యూనివర్సిటీ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాధవి, ఇతర అధ్యాపకులు, పూర్వ మరియు ప్రస్తుత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సదాశయ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అవయవ దాన సదస్సు

### ఎన్. వేణుమాధవ్ వరంగల్ జిల్లా కన్వీనర్

*ఏప్రిల్ 17, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

నేడు సదాశయ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సుబేదారి, హనుమకొండలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేసినట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ ఎన్. వేణుమాధవ్ బాలసముద్రంలోని సదాశయ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. సదాశయ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ అక్టోబర్ 2, 2008 సంవత్సరంలో గాంధీ జయంతి రోజున కోల్డ్ బెల్ట్ లో ఏర్పడి రెండు తెలుగు రాష్ట్రాల్లో నేత్ర, అవయవ, శరీర, చర్మదానాలపై కృషి చేస్తుందని అన్నారు. శరీర దాన స్ఫూర్తి ప్రదాత కాళోజి మహానుభావుని స్ఫూర్తితో ఏర్పడ్డ ఈ సంస్థ ఇప్పటివరకు 1400 నేత్ర, 85 అవయవ, 140 మంది శరీర దానాలను చేసి మానవ మనుగడకు తోడ్పడిందని అన్నారు. ఈ సేవలు గ్రామ గ్రామానికి విస్తరింప చేయడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధుల సదస్సు ఏర్పాటు



చేయడం జరిగిందని అన్నారు. కావున సదాశయ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు సకాలంలో హాజరై సదస్సును విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షులు టి శ్రావణ్ కుమార్ హాజరవుతున్నట్లు తెలియజేశారు. సమావేశంలో హనుమకొండ జిల్లా కన్వీనర్లు కే శంకర్రావు. సిహెచ్ దళపతి పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో.. ఎలాంటి వ్యత్యాసాలు ఉండకూడదు..

**రైతులకు భరోసాగా నిలవాలి..**

**ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి**

**జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..**

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

రైతులు ఆరుగాలం కష్టించి, పండించిన వరిధాన్యాన్ని ప్రభుత్వం నేరుగా రైతులు నష్టపోకుండా వ్యవసాయ సహకార సంఘాల పరపతి ద్వారా, ఐకెపి కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించడం ఆలస్యమైనప్పటికి రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర దక్కేవిధంగా ఏరోజుకు ఆరోజు కొనుగోళ్లు సాఫీగా కొనసాగించాలని, తూకాలలో వ్యత్యాసాలు ఉండరాదని, కొనుగోలు కేంద్రాలు రైతులకు భరోసాగా నిలవాలని హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా జమ్మికుంటలోని ప్రధాన వ్యవసాయ మార్కెట్ ఆవరణలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు పొనగంటి సంపత్, ఆయన పాలకవర్గం, అధికారులు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు కొనుగోలు కేంద్రాలు అండగా నిలవాలన్నారు. రైతులు ఆర్థిక అవసరాల కోసం పంట పొలాల వద్ద, కల్లాల వద్ద దళారులను ఆశ్రయించి, తక్కువ ధరలకు అమ్ముకుని మోసపోకుడదని, ముక్కు మొఖం తెలియని దళారులకు వరిదాన్యం అమ్మరాదని కౌశిక్ రెడ్డి రైతులకు విజ్ఞప్తి చేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి వరి దాన్యం మద్దతు ధరలకు కొనుగోలు చేయాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో అప్పటి ప్రభుత్వం రైతులకు రైతు బంధు, రైతు భీమా, కనీస మద్దతు ధరలకు అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి గుర్తు చేసారు. జిల్లా అధికార యంత్రాంగం హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, కమలాపూర్ మండలాల పరిధిలో అన్ని వర్గాల రైతులకు కొనుగోలు కేంద్రాలు ఉండే విదంగా మరిన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. సింగిల్ విండో అధ్యక్షులు పొనగంటి సంపత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు లోబడి వరిధాన్యాన్ని రైతుల నుండి నేరుగా కొనుగోలు చేస్తామని, ఎలాంటి అవకతవకలు జరగకుండా, ఏరోజుకు ఆరోజు చర్యలు తీసుకుంటామని చైర్మన్ సంపత్ రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, తాజా మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, సొసైటి వైస్ చైర్మన్ మామిడి తిరుపతిరెడ్డి, తహసిల్దార్ రమేష్, మార్కెట్ సెక్రటరి ఆర్ మల్లేషం, వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్, మార్కెట్ డైరెక్టర్లు, సొసైటి డైరెక్టర్లు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కదలిరండి.. నాటి స్వర్ణయుగ పాలనను పునః రుద్దరించండి..

**కేసిఆర్ సభను విజయవంతం చేయండి.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పిలుపు..**

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

పరాయిపాలనలో అన్ని విధాల నష్టపోయిన తెలంగాణను కాపాడుకునేందుకు నాడు ప్రజలతో కలిసి, వీరోచిత పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాదించిన తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాటి 10 సంవత్సరాల స్వర్ణయుగ పాలనను తిరిగి పునఃరుద్దరించవల్సిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రజలపై, మనందరిపై ఉందని, ఈ నెల 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో తలపెట్టిన భారీ బహిరంగ సభకు హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు ఒక కథనాయకులై కదలిరావాలని, హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం హుజురాబాద్ కేసి క్యాంపులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐదు మండలాల బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల నాయకులు, ముఖ్య కార్యకర్తలు అశేశంగా తరలివచ్చిన వందలాది మందిని ఉద్దేశించి కౌశిక్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కష్టకాలంలో నాటి నుండి నేటి వరకు హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు కేసిఆర్‌కు అండగా నిలిచారని, మీ ఋణం తీర్చుకుంటామని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అన్నారు. ఈ బహిరంగ సభకు హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలోని గ్రామాల నుండి లక్ష మందికి పై చిలుకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలిరావాలని ఎమ్మెల్యే చేతులెత్తి పార్టీ శ్రేణులకు అభివాదం చేసారు. ఎల్కతుర్తి బహిరంగ సభ గులాబి శ్రేణులతో జనసంద్రంగా మారాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ పుట్టినప్పటి నుండి నేటి వరకు హుజురాబాద్ నియోజకవర్గం కంచుకోటగా నిలిచిందని ఎమ్మెల్యే అన్నారు. రేపు జరగబోయే సమావేశానికి అధిక సంఖ్యలో హాజరై హుజురాబాద్ సత్తా చాటాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు తన పోరాటం ఆగదని కౌశిక్‌రెడ్డి ఉద్వేగంతో అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వాన్ని నిలదీస్తే తనపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని, ఎన్ని కేసులు పెట్టిన తన ప్రాణం పోయిన ప్రజలకు ఇచ్చిన హామీలన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేరవేర్చే వరకు తన పోరాటం కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 15నెలల్లోనే ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకతను ముట్టకట్టుకున్నదన్నారు. రైతాంగం ప్రభుత్వ సహకారం లేక రాష్ట్రంలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని కౌశిక్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై విరక్తి చెందిన ఉన్నారని, రేపు రాబోయే రోజుల్లో తిరిగి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండాల్ రెడ్డి, రాష్ట్ర బిఆర్ఎస్ నాయకురాలు ఆకినపల్లి శిరిషలతో పాటు పలు మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, గ్రామశాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, బిఆర్ఎస్ నేతలు అధిక సంఖ్యలో హాజరైయ్యారు.



## ధర్మారం అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పఖ్వాడ ప్రారంభం..

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం శిశు సంక్షేమ శాఖ (ఐసిడిఎస్) ఆధ్వర్యంలో జరుగుతున్న పోషణ పక్షోత్సవాలు సూపర్ వైజర్ యం రమాదేవి చేతుల మీదుగా ప్రారంభించారు. కేంద్రంలోని కిషోరా బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఎనిమియా ద్వారా రక్తహీనత ఉన్న చిన్నారులను గుర్తించడం జరిగింది. మరికొంత మంది చిన్నారులకు అన్నప్రాసనం కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం చేపట్టిన ఐవైసిఎఫ్ పథకం గురించి, చిన్నారుల తల్లిదండ్రులకు, గ్రామ పెద్దలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ రమాదేవి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల వద్ద గర్భిణీ స్త్రీలకు మొదటి నెల నుండి డెలివరీ సమయం వరకు ప్రభుత్వ అందజేస్తున్న పౌష్టికాహారాలను వారికి అందజేయడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో హాజరైన తల్లిదండ్రులకు శుభ్రత, పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ స్వప్న, ఏఎన్ఎం బిసి నాగరాజు, రోహిణిలతో పలువురు తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



## లక్ష్యంపై నిలకడగా ప్రయత్నం చేయడమే విజయానికి సోపానం

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :*

కష్టించేతత్వం, లక్ష్యం పై నిలకడగా ప్రయత్నం చేయటం" విజయానికి సోఫానం అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ ఆడిటోరియం గురువారం క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.మనోహర్ అధ్యక్షతన నిర్వహించిన అన్యువల్ కల్చరల్ అండ్ స్పోర్ట్స్ గాల-2025లో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కష్టించే తత్తం, పట్టుదల, అకాడమిక్స్ పై పట్టు, పెద్ద లక్ష్యం, జీవన నైపుణ్యాలు విజయమార్గాన్ని సుగమం చేస్తాయన్నారు. గౌరవ అతిథిగా విచేసిన ప్రముఖ సిని గేయ రచయత, గాయకుడూ మిట్టపల్లి సురేందర్ తన పాటలతో ఆడిటోరియంలో ఉర్రూతలూగించి మాట్లాడుతూ సమాజ మార్పు విద్యార్థుల తోనే సాధ్యం అన్నారు, రైతులు, తల్లి తండ్రులు, గురువులు పట్ల కృతజ్ఞత బావంకలిగి ఉండాలి అన్నారు. మరొక అతిథి ఇండియన్ కబడ్డీ టీం పూర్వపు హెడ్ కోచ్ లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చదువుకు టాలెంట్‌కి సంబంధం లేదన్నారు. విద్య నేర్పిన టీచర్‌లను మరువవద్దు అన్నారు. యూనివర్సిటీ విద్య టర్నింగ్ పాయింట్ అని మరువవద్దు అన్నారు, క్రీడలు చాల గొప్పవి అన్నారు, ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్‌లాల్, డాక్టర్ ఎన్. సుదర్శన్, డాక్టర్ బి. రమ, డాక్టర్ బి. సుకుమారి, డాక్టర్ ఎం.నవీన్, డాక్టర్ చిర్రా రాజు, కే. అనితారెడ్డి, పుల్లూరి సుధాకర్ తో పాటు వివిధ విభాగ అధిపతులు పాల్గొన్నారు, కాంపస్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. మమత వందన సమర్పణ గావించారు, కాలేజీ డే సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీల, సాంస్కృతిక పోటిల విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు, సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఉత్సహంగా పాల్గొన్నారు.




## కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు గోస పడుతున్నారు

**బి.ఆర్.యస్. సభను విజయవంతం చేయాలి**

**ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి**

*వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలుగోసపడుతున్నారని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం. గ్రేటర్ వరంగల్ మహా నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ రిజ్వానా మసూద్ కార్పొరేటర్లు మరుపల్ల రవి, సిద్దం రాజు లతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ 24 వసంతాలు పూర్తిచేసుకొని 25 వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభసందర్భంగా ఈ నెల 27 న వరంగల్ లో నిర్వహించే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఆయన టిఆర్ఎస్ శ్రేణులను కోరారు. కార్పొరేటర్లు కీలకంగా పని చేయాలని, బి.ఆర్.యస్.పార్టీమన అందరిదని, మనమంతా ఒక కుటుంబమని, కుటుంబ సభ్యుల చేతుల మీదగా సభను విజయవంతం చేయాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ 24 వసంతాలు పూర్తిచేసుకొని 25 వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభసందర్భంగా ఈ నెల 27 న వరంగల్ లో నిర్వహించే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్టంకు కేసీఆర్, కేటీఆర్ మాత్రమే శ్రీరామరక్షని, వారి పరిపాలనలో మాత్రమే అభివృద్ధి జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంను దోచుకుంటుందని, దాచి దాచి తెలంగాణ రాష్ట్రం దయ్యాలు పాలైందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు నుండి తెలంగాణ రాష్ట్రం అంధకారంలో వెళ్లిందని, మళ్ళీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ గారు వస్తారని, ప్రజల్లో ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ మీద అనతికాలంలోనే వ్యతిరేకత మూటగట్టుకుందని అన్నారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు బాగున్నారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు గోస పడుతున్నారని, ఏ వర్గాన్ని రేవంత్ రెడ్డి అదుకోలేదని అన్నారు. మంత్రులు తమ ఆస్తి పెంచుకుంటున్నారు కానీ తెలంగాణా సంపదను కాపాడటం లేదని అన్నారు.



## అధికారం ఎక్కడుంటే అక్కడే..

**పైరవీలే లక్ష్యంగా లీడర్ల పార్టీల మార్పు..**

**రాజకీయ నాయకుల వ్యవహార తీరుపై పెదవివిరుస్తున్న ప్రజలు..**

**వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయాలు ఎందుకు చేయాలని మండిపాటు..!**

*(పరకాల ప్రభాత వార్త)*

రాజకీయమంటే తమ వ్యక్తిగత స్వార్థం కోసమో.. వ్యాపారం కోసమో కాదు ప్రజల కోసం నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకై పని చేసి ప్రజల మన్ననలను పొందడం నాడు మహానుభావులు కోరుకునేది ఇదే ప్రజాస్వామ్యంలో భారత రాజ్యాంగం కల్పించిన హక్కులతో నిత్యం ప్రజలకు సేవ చేయడం నాడు రాజకీయ నాయకులు అదృష్టంగా భావించేవారు. కానీ నేడు ఆ రాజకీయం ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ రంగు పులుముకుంటుంది. గత పదేళ్ల నుండి ఒక్కసారి గమనిస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కొంతమంది చిన్నపాటి రాజకీయ నాయకులు గులాబీ కండువా కప్పుకొని పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకున్నారు. తమ స్వార్థం కోసం తాము చేసే వ్యాపారాల కోసం రాజకీయ నాయకుల అండదండలు ఉండాలని గులాబీ కండువాలు కప్పుకొని పట్టణ కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో తమదైన శైలిలో భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకొని ఆ ఫ్లెక్సీల ద్వారా ప్రచారం చేసుకొని వ్యాపారాలు చేసిన రాజకీయ నాయకులు కొందరైతే, ఒక్కసారిగా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంకోల్పోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెనువెంటనే కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలు ఎక్కడున్నారో కానీ గులాబీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన రాజకీయ నాయకులు మాత్రం ముందువరుసలో ఉన్నారని చర్చ జోరుగా కొనసాగుతుంది. తమ వ్యాపారాల కోసమే అధికార పార్టీనేతల ఫోటోలు ఫ్లెక్సీలో వేయించుకోవడం సోషల్ మీడియాలో విరివిగా ప్రచారం చేసుకోవడంపై వీరి ప్రవర్తనను చూసిన నియోజకవర్గ ప్రజలు వీళ్లా ప్రజల కోసం పనిచేసే రాజకీయ నాయకులు అంటూ మండిపడుతున్నారు. ఏ పార్టీ అధికారంలోకి ఉంటే ఆ పార్టీలోకి వలసలు వెళ్లి వ్యాపారాలు చేసుకోవడం ప్రతిపక్ష పార్టీలను విమర్శించడం వీరికి వెన్నతో పెట్టిన విద్య అనే చర్చ కూడా కొనసాగుతుంది. ఏ పార్టీకైనా కరుడుగట్టిన కార్యకర్తలు ఉంటారు. పార్టీ కోసం అధికారంలో ఉన్న లేకపోయినా అదే పార్టీలో పని చేస్తూ ఉంటారు. కానీ పార్టీలు మారి కండు వాలు మార్చి గులాబీ కండువాల నుండి రంగురంగుల కాంగ్రెస్ కండు వాలను మెడలో వేసుకొని హంగామా సృష్టించే వారిపై మాత్రం పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అప్పటికప్పుడు పార్టీ మారి ఫ్లెక్సీలతో ప్రచారం చేసుకున్న వారు ముందు వరుసలో ఉంటే గత పదేళ్ల నుండి పార్టీ కోసం కష్టపడి పని చేసి అధికారంలోకి వచ్చాక ఇదేమిటనే ప్రశ్నలు వినిపి స్తున్నాయి. ఇక ప్రజలు మాత్రం పార్టీలు మారే వీరి తీరుపై దుమ్మెత్తి పోస్తున్నారు. బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లోకి, బీజేపీ నుండి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కండువాలు మార్చే నేతలు అలాంటివి మానుకోవాలని అంటున్నారు ప్రజలు.

## నేడు వరంగల్ I డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

*ఏప్రిల్ 17, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

టి.జి.ఎస్.ఆర్.టి.సి వరంగల్1 డిపో లో ప్రయాణికుల సౌకర్యార్థం నేడు 18.04.2025 శుక్రవారం రోజున డయల్ యువర్ డి.ఎం కార్యక్రమము నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ పి అర్పిత ఒక ప్రకటనలో తెలియజేశారు.18.04.2025 న శుక్రవారం మధ్యాహ్నం 12:00 గంటల నుండి 01:00 గంట వరకు 9959226047 ఫోన్ నంబరుకు సంప్రదించాలని కోరారు.హైదరాబాద్, నిజమాబాద్, సిద్దిపేట, పాలకుర్తి, తరిగొప్పుల రూట్లలో ప్రయాణించే ప్రయాణికులు ఈ కార్యక్రమము లో పాల్గొని తమ సలహాలు, సూచనలు తెలియజేయవలసిందిగా డిపో మేనేజర్ కోరారు . ఇట్టి రూట్లలో ఏమైనా సమస్యలు ఉంటె రేపు 18.04.2025 న శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల నుండి 01.00 గంట వరకు నేరుగా 9959226047 ఫోనులో సంప్రదించాలని కోరారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

*నడికూడ, ఏప్రిల్ 17,ప్రభాతవార్త:*

నడికూడ మండలం రాయపర్తి, ముస్త్యాలపల్లి, రామకృష్టాపూర్ గ్రామాలలో ఐ కే పి ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంబమయ్యాయి. ముఖ్య అతిధులుగా పరకాల వ్యవసాయ మార్కెట్



కమిటీ చైర్మన్ రాజిరెడ్డి హాజరై ఓపెనింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ పి ఎం రమాదేవి,సెంటర్ సెంటర్ ఇంచార్జ్ లు కావ్య, లక్షి ్మ, రమాదేవి, విమల, అరుణ, నిర్మల, భారతి,రజిత, పద్మ, సునీత, సుక్కపాల కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## గుట్టుగా గుట్కా విక్రయాలు

*(పరకాల ప్రభాత వార్త)*

రాష్ట్ర ప్రభుత్వం గుట్కా విక్రయాలపై నిషేధం విధించింది. అయినప్పటికీ కొందరు అక్రమ సంపాదనకు అలవాటు పడిన వారు గుట్టుగా గుట్కా రవాణా చేస్తూ జోరుగా విక్రయాలు సాగిస్తూ నిబంధనలు గాలికి వదిలేస్తున్నారు. కొందరు అధికారులు అక్రమ వ్యాపారానికి అండగా నిలుస్తున్నట్లు సమాచారం.గుట్కాలో ఆరోగ్యానికి హాని కలిగించే నికోటిన్ అనే మత్తు పదార్థం ఉంటుందని దీనిని అధికంగా పీల్చుకోవడం వల్ల ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం లేకపోలేదు. గుట్కా తయారుచేసిన నిల్వఉంచిన విక్రయాలు జరిపిన కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించిన పట్టించుకోవడం లేదు. గ్రామాలలో ఇదే అదునుగా భావించిన కొందరు అధిక ధరలకు గుట్కా ప్యాకెట్లు గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. యువత వీటిబారిన పడి ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నారు. గ్రామాల్లో విక్రయాలు విచ్చలవిడిగా సాగుతున్న అధికారులు పట్టించుకోకపోవడంతో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ విలువైన జీవితాలు నాశనం చేసుకుంటుండడంతో తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు గుట్కా విక్రయాలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ప్రభుత్వం గుట్కా నిషేధించిన విక్రయాలు జరుగుతుండడం వల్ల గ్రామాలలో ప్రజలు గుట్కాపై నిషేధము ఉన్నట్టా? లేనట్టా? అని పలువురు పేర్కొంటున్నారు. సన్మార్గంలో మార్గంలో నడవవలసిన యువత గ్రామాల్లో రోజు రోజుకి గుట్కాకి, గంజాయికి, మద్యానికి బానిస అవుతూ ఆరోగ్యాన్ని, భవిష్యత్తును తమ చేతులారా చిదిమేసుకుంటున్నారని చెప్పవచ్చు. యదేచ్ఛగా విచ్చలవిడిగా గుట్కా, గంజాయి వంటి మత్తు పదార్థాలు లభ్యమవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుట్కా విక్రయాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బీఆర్ఎస్ ఆవిర్బావ సభ కోసం వాల్ రైటింగ్

*( పరకాల ప్రభాత వార్త)*

బీఆర్ఎస్ ఆవిర్భావ సభను ఏప్రిల్ 27న వరంగల్ లో నిర్వహించనున్న నేపథ్యంలో ఇందుకు సంబందించిన ప్రచార కార్యక్రమానికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శ్రీకారం చుట్టారు. పరకాల మున్సిపల్ పరిధిలో ఆయన స్వయంగా వాల్ రైటింగ్ కు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే సభలో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పాల్గొంటారని పరకాల నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి మండలం నుండి బస్ ల ద్వారా నాయకులు కార్యకర్తలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలకిచ్చిన హామిలను నెరవేర్చటంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఇచ్చిన ఏ ఒక్క హామి అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనను చూసిన ప్రజలు సంవత్సరం కాంగ్రెస్ పాలన చూసి ఇప్పటికేవిసుగు చెందారని రాబోయే రోజులలో ప్రజలు మరింత చైతన్యం కావటం ఖాయం అని అన్నారు. ప్రజలు తిరిగి బీఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు బీఆర్ఎస్ ను ఆశీర్వదించటం ఖాయం అని అన్నారు.

